మంగళవారం
13.11.2025
సంపుటి : 22
సంచిక : 50
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Srikakulam


## విశాఖ సిఐఐ సదస్సుపై కేబినేట్‌లో చర్చ

### 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం

### 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా

**అమరావతి, (నినాదం):**విశాఖలో ఈనెల 14, 15 తేదీలలో జరిగే 30వ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. పార్టనర్ షిప్ సమ్మిట్‌పై సోమవారంఏపీ కేబినెట్ సమావేశంలో చర్చించారు. ఈనెల 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం కానుంది. తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు, ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ భారత్ 65 శాతం వృద్ధి రేటును సాధించిన అంశంపై ఓపెనింగ్ ప్లీనరీలో చర్చ జరుగనుంది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో కేంద్రం ప్రభుత్వం నుంచి మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్,

## రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల

# ప్రతిపాదనలు

- క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం
- కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు కేంద్రంగా రాష్ట్రం
- విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం
- పలు పారిశ్రామిక సంస్థలకు భూ కేటాయింపులు
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



*రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాం టం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమైంది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో.. సుమారు అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. అనంతరం క్యాబి నెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. క్వాంటం కంప్యూ టింగ్ సంస్థలు, నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారు తోందన్నారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు.*



**అమరావతి, (నినాదం):** 5 వేల మంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖ జిల్లా కాపులుప్పాడలో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. తిరుపతి, ఓర్వకల్లులో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ఓర్వకల్లులో 50 ఎకరాల కేటాయింపు చేశారు. నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంటు కోసం బిర్లా గ్రూప్‌నకు భూమి కేటాయింపునకు కేబినేట్ ఆమోదించింది. ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్‌కు 100 ఎకరాల కేటాయింపు చేశారు. అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా లిమిటెడ్‌కు 150 ఎకరాల కేటాయింపునకు అనుమతి ఇచ్చింది. కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్కు ఏర్పాటు కానుంది. అనంతపురంలో టీఎంటీ బార్ ప్లాంట్‌కు 300 ఎకరాలకుపైగా కేటాయింపునకు ఆమోదం దక్కింది. రాష్ట్రంలో డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. ప్రతి మండలంలో 20-30 వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేవారికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించనుంది. విశాఖలో ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. విశాఖలో రియాల్టీ లిమిటెడ్ ఐటీ పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

## రాష్ట్రంలోని పేదలందరికీ

# గృహ సదుపాయం

- అర్హుల జాబితాను రూపొందించాలి
- డిప్యూటి సిఎం పవన్ చర్యలకు సిఎం అభినందన



**అమరావతి, (నినాదం):**రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం కల్పించే విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. నివాస స్థలం లేని వారందరి అర్హుల జాబితా రూపొందించి అందరికీ హౌస్ సైట్స్ దక్కేలా చూడాలన్నారు. సంవత్సరంలోగా నివాస స్థలం లేని వారికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వ చర్యలు ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకునేలా ఇన్చార్జ్ మంత్రులు చొరవ చూపాలని సీఎం దిశానిర్దేశర చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం విషయంలో జాప్యం తగదని అన్నారు.

➤ 2 లో..

## దక్షిణాఫ్రికాలు జి20

# సదస్సు బహిష్కరణ

### అమెరికా ప్రకటనపై మండిపడ్డ సౌతాఫ్రికా ప్రభుత్వం




**వాషింగ్టన్:**దక్షిణాఫ్రికాలో నిర్వహించనున్న జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సంచలనంగా మారింది. అమెరికా తరఫున ఒక్క అధికారి కూడా జీ20 సదస్సుకు హాజరు కాబోరని ట్రంప్ ప్రకటించడంపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం మండిపడింది. ట్రంప్, అమెరికా విదేశాంగ కార్యదర్శి

➤ మిగతా 2వలో..

# షట్‌డౌన్

### 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు

### షట్‌డౌన్ నుంచి బయటపడే దశలో అమెరికా




మిగతా 2వ పేజిలో..

## ఎపికి పెట్టుబడులు రాకుండా

# వైసిపి కుట్రలు

### సిఐఐ సదస్సు జరిగే సమయంలో ర్యాలీలా

### జగన్ తీరుపై మండిపడ్డ ఎంపి శ్రీభరత్



**విశాఖపట్నం, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు రావడం వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన అనుచరులకు నచ్చడం లేదని తెలుగుదేశం విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ ఆరోపణలు చేశారు. ఏపీ అభివృద్ధి చెందడం వైసీపీకి ఇష్టం లేదని ధ్వజమెత్తారు. అభివృద్ధి అంటే వైసీపీ నేతలకు తెలియదని ఆక్షేపించారు. ఏపీ విధ్వంసం, నాశనం చేయడంలో వైసీపీ నేతలు పీహెచ్‌డీ చేశారని సంచలన వ్యాఖ్యలు

➤ మిగతా 2వలో..

## దేవుడిని అడ్డంపెట్టుకుని

# నీచ రాజకీయాలు

### తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో అసత్యాలు

### చంద్రబాబు, లోకేశ్ తీరు దారుణమన్న అంబటి



**అమరావతి, (నినాదం):** వైఎస్సార్‌సీపీ నేతలను వేధించడమే ఏకైక అజెండాతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందని వైకాపా నేత, అంబటి రాంబాబు మండిపడ్డారు. ఏడాదిన్నర కాలంలో అనేక నిదర్శనాలు న్నాయి.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నీచరాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాలను , దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును

➤ మిగతా 2వలో..

## ఢిల్లీలో భారీ

# పేలుడు

### జాతీయ రాజధానిలో హైఅలెర్ట్..!



**న్యూఢిల్లీ, (నినాదం):**ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో భారీ పేలుడు సంభవించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. మెట్రో స్టేషన్ సమీపంలోని కారు లో పేలుడు జరిగింది. ఇప్పటి వరకు ఎనిమిది దుర్మరణం పాలవగా.. మరికొందరు గాయపడగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి

➤ మిగతా 2వలో..

## ఢిల్లీ సమీపంలో భారీగా

# ఆయుధాల స్వాధీనం

- 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాల స్వాధీనం
- హర్యానాతో కలసి కాశ్మీర్ పోలీసుల ఆపరేషన్
- పలువురు ఉగ్రవాదుల అరెస్ట్.. వారిలో నలుగురు డాక్టర్లు




**న్యూఢిల్లీ, (నినాదం) :**దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో ఉగ్రవాదులకు సంబంధించిన ఆయుధాలు భారీఎత్తున లభ్యమయ్యాయి. హరియాణాలోని ఫరిదాబాద్‌లో 350 కిలోల అమ్మోనియం నైట్రేట్ సంబంధిత పేలుడు పదార్థాలు, ఒక రైఫిల్ సహా 20 టైమర్లను స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక పోలీస్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. ఉగ్రనిరోధక చర్యల్లో జమ్మూ కశ్మీర్ పోలీసులు భారీ విజయం సాధించారు. హరియాణా పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ

➤ మిగతా 2వలో..

# మాయమైన మనిషి అందెశ్రీ

- తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక
- అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత
- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం
- తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ..జయహే తెలంగాణ
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం



**హైదరాబాద్, (నినాదం):**మనిషిన్నవాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ

➤ మిగతా 2వలో..

## బీహార్ నాడి ఎవరికి

# అనుకూలం

- తేజస్వీ పాచిక పారేనా
- ప్రశాంత్ కిశోర్ ప్రభావం చూపేనా
- నేటి పోలింతో తీర్పు ఇవ్వనున్న బీహార్ జనతా



**పాట్నా:** మూడున్నర దశాబ్దాల క్రితం మండల్ ఉద్యమంతో ప్రభవించిన నాయకద్వయం లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్‌ల హవా దగ్గర పడుతోంది. బీహార్‌లోనూ రాజకీయాలు మారుతున్నాయి. లాలూ తనయుడు తేజ్వీ యాదవ్ సైతం రాజకీయాలను ప్రభావితం చేసే దశకు చేరుకున్నారు. ఒకప్పుడు లాలే, నితీశ్‌లు 'బ్రదర్స్ బిహారీ'గా సుప్రసిద్ధమయ్యారు. అయితే పరస్పరం పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్తంవ, భిన్నమైన రాజకీయ ఆలోచనలు వారిలో ఉండేవి. తొలి జనప్రియ నాయకుడుగా అధికార అందలాలు ఎక్కిన లాలూప్రసాద్ యాదవ్ అన్నిరకాల గడ్డి కరిచారు. దీంతో భార్య రబ్రీదేవీని గద్దెపై కూచోబెట్టారు. అద్వానీని అరెస్ట్ చేసి ప్రచారంలోకి వచ్చారు. అయితే గడ్డిదాణా కేసుతో పాటు, అనేక కేసుల్లో జైలుజవీవితం గడిపి ప్రస్తుతం వయసుమిాద

2 లో..

## అత్యాధునికంగా

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్



- శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ
- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు
- స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం
- ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
13.11.2025
ninadam.in

## బీహార్ నాడి ఎవరికి అనుకూలం

పదవంతో ఇంటికే పరిమితం అయ్యారు. దీంతో ఇప్పుడు శారీరకంగా బలహీనపడుయ్యారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేక పోయారు. పార్టీ బాధ్యతలను పూర్తిగా కుమారుడు తేజస్వి యాదవ్‌కు అప్పగించారు. తేజస్వి నవతరం నాయకుడుగా యువతో మంచి ఫాలోయింగ్ దక్కించు కున్నారు. అయితే తండ్రిలో ఉన్న జన సమ్మోహన శక్తి ఈ యువనేతలో కానరాదు. అనేక ఉచిత పథకాలకు తోడు కాంగ్రెస్ కూటమిలో ఉంటూ అధికార పగ్గాలు అందుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు. 1970 దశకంలో జయప్రకాష్ నారాయణ్ నాయకత్వంలో జరిగిన విద్యార్థి యువజన ఉద్యమం నుంచి పుట్టుకు వచ్చిన నాయకుడు నితీశ్‌కుమార్. ఆయనా ఇప్పుడు వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ ఇద్దరూ ఒకప్పుడు కలసి రాజకీయాలు చేశారు. తదనంతర విడివడి ఎవరి దారి వారు చూసుకున్నారు. ఇకపోతే బీహార్ ప్రజలను ఆకట్టుకోగల సమర్ధ నాయకత్వం బీహార్‌లో బీజేపీకి లేదు. దీంతో ఇక్కడ బిజెపి ఒంటరిగా అధికారం దక్కించుకునే పరిస్థితి లేదు. దీంతో నితీశ్ నీడ ఎదుగుతూ వస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ బీహార్‌లో పూర్తిగా ఉనికి పెట్టుకుపోయిందని చెప్పాలి. ఇప్పుడు ఈ పార్టీ దాదాపు అచేతన స్థితిలో ఉన్నది. ఇక యువ నాయకుడు ప్రశాంత్ కిశోర్ బీహారీలను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. జన్ సురాజ్ పార్టీతో ఈ వ్యూహకర్త ఎలాంటి అలజడి సృష్టిస్తారా అన్నది చూడాలి. అయితే కులమే నిర్ణయాత్మక అంశంగా ఉన్న బిహార్ రాజకీయాలలో ఈ యువనేత జయపతాక ఎగురవేయగలరా? సంప్రదాయ అధికార నిర్మాణాలు, సామాజిక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఈ కొత్త నేత బిహార్ సమాజంలో మౌలిక మార్పులు తీసుకువస్తానని వాగ్దానం చేస్తున్నారు. ప్రజా జీవితంలో నైతిక విలువలకు నిబద్ధమైన నేతగా పేరుపొందిన నితీశ్‌కుమార్ ఇప్పుడు తన రాజకీయ మనుగడను కాపాడుకోవడంపైనే దృష్టి పెట్టారు. సైద్ధాంతిక విశ్వాసాల స్థానంలో అవకాశవాద రాజకీయాలు ప్రబలిపోయాయి. బిహార్‌లో సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా ఉన్న నితీశ్ జోలికి ఏ విధంగానూ పోయేందుకు బీజేపీ సాహసించడం లేదు. బహిరంగంగాను, అంతర్గతంగాను సీనియర్ నాయకుడుగా ఆయన్ని గౌరవిస్తోంది. బిహార్‌లోని బీజేపీ శ్రేణుల్లో పాతకాలం నాటి అగ్రకులాల ఆధిపత్యం ఇప్పటికీ బలీయంగా ఉన్నది. 2015లో బీజేపీ బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో సొంతంగా అన్ని స్థానాలకూ పోటీ చేసింది. మోదీ హవా ఉధృతంగా ఉన్న ఆ కాలంలో కూడా బీజేపీ చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించలేకపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికలలో సొంతంగా మెజారిటీ సాధించలేకపోవడంతో నితీశ్‌కుమార్‌ను బీజేపీ ఏమీ చేయలేకపోతోంది. సంకీర్ణ రాజకీయ ధర్మాన్ని అనుసరిస్తోంది. తనకు మద్దతు నిచ్చిన ప్రతి పార్టీ పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించడాన్ని బీజేపీ అలవరచుకున్నది. 2029 సార్వత్రిక ఎన్నికలకు ఇంకా వ్యవధి ఉన్నప్పటికీ ప్రస్తుత దశలో నితీశ్‌ను తొలగించడం శ్రేయస్కరం కాదని బీజేపీ భావిస్తోంది. మొత్తంగా ఇప్పుడు త్రిముఖ పోటీ జరుగుతోంది. మంగళవారం తుదిదశ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారో..ఎవరిని తిరస్కరిస్తారో 14న తేలనుంది.

## మాయమైన మనిషి అందెశ్రీ

సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు.అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకొరిగిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

## ఢిల్లీలో భారీ పేలుడు

మృతదేహాల్ని ఛిద్రమయ్యాయి. పేలుడు ధాటికి పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. ఢిల్లీ పోలీసులు ప్రత్యేక విభాగం నుంచి బృందం కూడా సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించింది. ఈ విషయంలో పోలీసులు ఎలాంటి ప్రకటన చేయలేదు. పేలుడు తర్వాత ఢిల్లీ నగరంలో హైఅలెర్ట్ జారీ చేసింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ -1 సమీపంలో జరిగిన పేలుడు జరిగిందని పలువురు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఓ ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ తాను గురుద్వారాలో ఉన్న సమయంలో భారీ శబ్దం వినిపించిందని.. అదేంటో అర్థం కాలేదని.. ఆ తర్వాత సమీపంలో పార్క్ చేసిన వాహనాల్ని పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. స్థానికుడు రాజ్‌ధర్ పాండే మాట్లాడుతూ తన ఇంటి నుంచి చూస్తే పెద్ద ఎత్తున మంటలు కనిపించాయని చెప్పారు. పేలుడు చాలా శక్తివంతంగా ఉండడంతో చుట్టుపక్కల ఉన్న వీధి దీపాలు ఆరిపోయాయని ప్రత్యక్ష సాక్షులు కొందరు పేర్కొన్నారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో క్లూస్‌టీమ్, ఎన్ఐఏ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఎర్రకోట ప్రాంతం ఢిల్లీలో అత్యంత రద్దీగా ఉండే, అత్యంత జనసాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఒకటి. పేలుడు నేపథ్యంలో కేంద్ర హోంమంత్రిత్వశాఖ రాష్ట్రాలను అప్రమత్తం చేసింది.

# రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం

త్వరితగతిన సమస్యల పరిష్కారానికి సరైన విధానం రూపొందించాలని సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం మంత్రివర్గ సమావేశంలో పలు అంశాలపై మంత్రులతో సుధీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రులకు దిశానిర్దేశర చేశారు. వైజాగ్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ద్వారా యువతకు మనం ఏం చేస్తున్నామో తెలియజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. పాఠశాలల్లో వాళ్లకు ఎవరికైన ఆసక్తి ఉంటే వాళ్ళు ఈ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ చూసే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకోసం మంత్రులు పనిచేయాలన్నారు. పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ఉప రాష్ట్రపతి వస్తున్నారని.. పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా చేయాలని సూచించారు. ఈ సమ్మిట్‌కు ప్రెసిడెంట్, ప్రధాని, వైస్ ప్రెసిడెంట్, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, చాలామంది వస్తున్నారని చెప్పారు. కూటమి ఎమ్మెల్యేలు ఎవరైనా తప్పు చేస్తుంటే.. ఇన్‌చార్జి మంత్రులు జోక్యం చేసుకుని సరిచేయాలని దిశానిర్దేశర చేశారు. విషయాన్ని కూటమి ఎమ్మెల్యేలకు మంత్రులే వివరంగా చెప్పాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు ఎజెండాగా పెట్టుకుని ఇంచార్జి మంత్రులు పరిష్కారం చేయాలని ఆదేశించారు. అనంతపురంలో రెవెన్యూ సమస్యలను రెవెన్యూ అధికారులందరూ కూర్చోబెట్టి పరిష్కారం చేశారని గుర్తు చేశారు. అనేక వివాదాలకు సంబంధించి రెండు పార్టీలు రాజీ పడినప్పటికీ కొంతమంది ప్రజాప్రతినిధులు ఒప్పుకోవడం లేదన్నారు. మంత్రులు ఈ విషయమై ఎమ్మెల్యేలందరికీ గట్టిగా చెప్పాలని అన్నారు. ఎర్ర చందనం విషయంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన ఆక్రమణలను తాను హెలికాప్టర్ నుంచి వీడియో తీశానని చెప్పారు. త్వరలోనే ఈ వీడియో రిలీజ్ చేస్తానని తెలిపారు. దీంతో పవన్ చొరవను సిఎం చంద్రబాబు అభినందించారు.

# ఢిల్లీ సమీపంలో భారీగా ఆయుధాల స్వాధీనం

ఉగ్ర మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. నిషేధిత జైషే మహమ్మద్, అన్సార్ ఘజ్‌వత్-ఉల్-హింద్ ఉగ్రసంస్థలతో సంబంధం ఉన్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఇందులో ముగ్గురు వైద్యులూ ఉన్నారు. ఈ క్రమంలోనే పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి వెల్లడించిన వివరాల ప్రకారం..అక్టోబరు 19న శ్రీనగర్‌లోని బన్‌పొరా నౌగామ్ ప్రాంతంలో పోలీసులు, భద్రతాబలగాలను లక్ష్యంగా చేసుకుని.. జైషే మహమ్మద్ పోస్టర్లు వెలిశాయి. ఈ వ్యవహారంపై ఉపా చట్టంతోపాటు ఆయా చట్టాల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా.. ఉగ్రవాద భావజాలం కలిగిన విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌తో కూడిన ఓ ఉగ్రవ్యవస్థ వెలుగుచూసింది. ఈ బృందానికి పాకిస్థాన్, ఇతర దేశాల నుంచి పనిచేస్తున్న హ్యాండ్లర్లతో సంబంధాలున్నాయి. సామాజిక, ధార్మిక కార్యక్రమాల ముసుగులో అవసరమైన నిధులు సేకరించారు. వ్యక్తుల్లో తీవ్రవాద భావజాలాన్ని ప్రేరేపించి ఉగ్రసంస్థల్లో చేర్పించడం, లాజిస్టిక్స్ ఏర్పాటు, ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు ఐఈడీల తయారీకి అవసరమైన పదార్థాల సేకరణలో పాల్గొన్నట్లు గుర్తించాం. ఈ కార్యకలాపాల సమన్వయం కోసం నిందితులు ఎన్‌క్రిప్టెడ్ ఛానెళ్లను ఉపయోగించారని పోలీసు ప్రతినిధి వెల్లడించారు. ఉగ్ర పోస్టర్లు అంటించిన డాక్టర్‌ను విచారిస్తే భారీ ఆయుధ డంప్ వెలుగులోకి.. వచ్చింది. అరెస్టైన వైద్యుల్లో జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంకు చెందిన డా.ఆదిల్, పుల్వామాకు చెందిన డా.ముజమ్మిల్ అహ్మద్, లఖ్‌నవూకు చెందిన డా.షాహీన్ ఉన్నారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో డా.ముజమ్మిల్ అహ్మద్ అద్దె నివాసంలో పోలీసులు భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇతడు అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో బోధకుడిగా పనిచేస్తున్నాడు. శ్రీనగర్‌లో జైషే మమహ్మద్ పోస్టర్లు వేసిన కేసులోనూ వాంటెడ్‌గా ఉన్నాడు. ఇతడిని అరెస్టు చేసినట్లు అంతకుముందు ఫరీదాబాద్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. మరోవైపు.. షాహీన్ కారులో ఓ ఏకే-47 రైఫిల్ లభ్యమైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జమ్మూకశ్మీర్ లోని ఆయా ప్రాంతాలతోపాటు హరియాణాలోని ఫరీదాబాద్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని సహారన్‌పుర్‌లో స్థానిక పోలీసులతో కలిసి సోదాలు నిర్వహించాం. ఈ క్రమంలోనే మరికొంతమంది నిందితుల పాత్ర బయటపడింది. వారినీ అరెస్టు చేస్తాం. ఇప్పటివరకు ఓ చైనీస్ స్టార్, బెరెట్టా పిస్టల్స్, ఏకే 56, ఏకే క్రింకోవ్ రైఫిళ్లు, 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలు స్వాధీనం చేసుకున్నాం. నిధులకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి తెలిపారు. వీటితో పాటు మూడు మ్యాగజైన్లు, పిస్టల్, వాకీటాకీ సెట్‌ను స్వాధీనపరచుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. శ్రీనగర్‌లో అక్టోబర్ 27న జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు మద్దతుగా పలు పోస్టర్లు వెలిశాయి. వీటిని కశ్మీర్‌కు చెందిన వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ వేసినట్టు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు పసిగట్టారు. సదరు వ్యక్తి ఉత్తర్ ప్రదేశ్ సహరాన్‌పుర్‌లోని ఓ ఆస్పత్రిలో వైద్యుడిగా సేవలందిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అతణ్ని గతవారం అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. నిందితుడు గతేడాది అక్టోబర్ ముందువరకూ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విధులు నిర్వర్తించాడని, అక్కడ అతని లాకర్‌ను తనిఖీ చేయగా ఒక రైఫిల్ దొరికిందని తెలిపారు. అతను ఇచ్చిన సమాచారం ప్రకారమే ఫరిదాబాద్‌లో ఈ రికవరీ జరిగినట్టు వెల్లడించారు. నిందితుడు రాథర్ చెప్పిన ప్రకారం.. ముజామ్మిల్ షకీల్ అనే మరో డాక్టర్ వద్ద కూడా పేలుడు పదార్థాలు, ఆయుధ సామాగ్రి నిల్వ ఉన్నట్టు తేలింది. దీంతో పుల్వామాకు చెందిన షీకల్‌నూ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతడు ఫరిదాబాద్‌లోని ఆల్-ఫలాహ్ ఆస్పత్రిలో పనిచేస్తున్నాడు. ఈ ఘటనకు సంబంధించి ఓ మహిళా వైద్యురాలి కారులో ఒక రైఫిల్, పిస్టల్ బయటపడ్డాయి. ఆమె మందుగుండు సామాగ్రిని నిల్వచేసేందుకు వినియోగించిన కారును స్వాధీనం చేసుకున్న దర్యాప్తు అధికారులు.. ఆమెపై విచారణ చేపట్టారు.

# దేవుడిని అడ్డంపెట్టుకుని నీచ రాజకీయాలు

ఆ దేవుడు కూడా క్షమించడని అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లా డారు. వైఎస్సార్‌సీపీపై నిందలు వేయడానికి తన ఎల్లో మీడియాను వాడుకుంటారు. వైఎస్సార్‌సీపీ నేతలపై కక్ష తీర్చుకునేందుకు ముందుగా కొన్ని కథనాలను రాయిస్తారు. ఏదో జరిగిపోతుందనే భావన ప్రజలకు కలిగేలా చేస్తారు. ఆ తర్వాత ఏదో పెద్ద నేరం చేసేశారని నమ్మించడానికి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేస్తారు.చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే ఐపీఎస్ అధికారులతో సిట్ వేసి విచారణ చేయిస్తారు. ఎవరో ఒకరిని తీసుకొచ్చి బలవంతంగా వారితో వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు. బెదిరించి వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు.లేదంటే భౌతికంగా దాడి చేసి చెప్పిస్తారు. బలవంతంగా పేర్లు చెప్పించడం .. వైఎస్సార్‌సీపీ నేతలపై కేసులు పెట్టడమే చంద్రబాబు ప్రభుత్వం పని. దేవుడిని సైతం తన స్వార్ధ రాజకీయాలకు వాడుకునే నీచమైన స్థితికి చంద్రబాబు దిగజారిపోయారు. చంద్రబాబు రాజకీయ కక్షలకు తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని అడ్డుపెట్టుకుంటున్నారు. టిటిడిని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌పై బురదజల్లుతున్నారు. పరమ పవిత్రమైన తిరుపతి లడ్డూని కల్తీ అయ్యిందని చంద్రబాబు దుర్మార్గంగా ప్రచారం చేశారు. జగన్‌పై బురద చల్లడానికే చంద్రబాబు ఇలాంటి తప్పుడు ప్రచారం చేశారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అసత్య ప్రచారం చేశారు.సీబీఐ విచారణ జరిపించాలని మాజీ టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.కోర్టు సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ద్వారా విచారణ చేయించాలని చెప్పింది. దేవుడిని సైతం రాజకీయాలకు వాడుకోవద్దని చంద్రబాబుకు చురకలు అంటించింది. కోర్టుకు వెళ్లినందుకు వైవీ సుబ్బారెడ్డిపై కక్ష తీర్చుకునేందుకు వరుస కథనాలు రాయించారు. చిన్న అప్పన్న అనే వ్యక్తిని జూన్ 6వ తేదీన సిట్ విచారించింది. వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పాలని చిన్న అప్పన్నపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు. ఏపీలో ఏదైనా పెద్ద ఇష్యూ జరగగానే లడ్డూ వ్యవహారాన్ని తెరపైకి తెస్తారు.నెయ్యిలో కల్తీ ఉందని ఇంత వరకూ నిరూపించలేకపోయారు. లడ్డూ ప్రసాదాన్ని ఇప్పటి వరకూ ఎక్కడికీ టెస్టుకు పంపించనే లేదు. కానీ లడ్డూ కల్తీ అయిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చిన్న అప్పన్న 2018 వరకూ వైవి.సుబ్బారెడ్డి వద్ద పీఏగా పనిచేశారు. అంతకంటే ముందు వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వద్ద కూడా పనిచేశారు. చంద్రబాబు టా÷-గ్గ÷ట్ వైవీ సుబ్బారెడ్డి కాబట్టి వేరే నేతల పేర్లు బయటికి రావు. ఇప్పటి మంత్రి పార్ధసారథి గతంలో టీటీడీ పర్చేజింగ్ కమిటీలో ఉన్నారు. వైవీ సుబ్బారెడ్డి వైఎస్సార్‌సీపీ నేత కాబట్టి ఆయన్ని టా÷-గ్గ÷ట్ చేశారు. 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో నెయ్యి ఖరీదు 276 రూపాయలు మాత్రమే. ఏదో ఒక విధంగా దైవాన్ని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, జగన్‌పై బురదజల్లడమే చంద్రబాబు పని. మా పార్టీ నుంచి ప్రజలను దూరం చేయాలన్నదే చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు,లోకేష్ చేస్తున్నది చాలా నీచమైన రాజకీయం అని విమర్శలు గుప్పించారు. దేవాలయాలను, దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును దేవుడు కూడా క్షమించడు. ఎవరిపై కక్ష తీర్చుకుందాం..ఎవరిని లోపల వేద్దామనేదే చంద్రబాబు ఆలోచన .చంద్రబాబు,లోకేష్ వైఎస్సార్‌సీపీపై కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు.

## ఔషధ తయారీలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు

**న్యూఢిల్లీ:** జనవరి ఒకటి నాటికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని ఔషధ తయారీ సంస్థలను కేంద్రం ఆదేశించింది.ఔషధ తయారీసంస్థలు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు నిర్ధరించుకోవాలి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల ఆయా రాష్ట్రాల్లో పలువురు చిన్నారులు మృతి చెందిన ఘటన కలకలం సృష్టించిన నేపథ్యంలో సోమవారం ఔషధ తయారీదారులకు కేంద్ర ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చింది. లేకపోతే కంపెనీలు మూసుకోవాల్సిందేనని హెచ్చరించింది.ఈ మేరకు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆదేశాలు జారీచే సింది. జనవరి ఒకటి నాటికి ఔషధ తయారీసంస్థలు గ్లోబల్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ కు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ తేదీలో ఎలాంటి పొడిగింపులు ఉండవని తేల్చిచెప్పింది. భారత్‌లో తయారైన కొన్ని దగ్గుమందుల వల్ల స్వదేశంతో పాటు విదేశాల్లో పిల్లల మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. భారత్ నుంచి ఎగుమతి అయిన ఈ మందుల వల్ల గాంబియా, ఉజ్బెకిస్థాన్, కామెరూన్ వంటి దేశాల్లో అమలులో నిర్లక్ష్యం, పాత తయారీవిధానాలు అనుసరి స్తోందంటూ భారత్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తోంది.

# అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

**హైదరాబాద్, (నినాదం):** శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌక ర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెం బర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాటా ్లడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్ట్‌లు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎ÷-లాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

## విశాఖ సిఐఐ సదస్సుపై కేబినేట్‌లో చర్చ

అన్నపూర్ణాదేవి, జితేంద్ర సింగ్‌లు హాజరుకానున్నారు. అలాగే ఈ సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన 8 మంది స్పీకర్‌లు ఈ సదస్సులో పాల్గొంటారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఒక ప్లీనరీ సెషన్, సీఐఐ ద్వారా జరిగే టెక్నికల్ సెషన్లు 27, రాష్ట్ర స్థాయిలో సీఐఐతో కలిసి సంయుక్తంగా 11 సెషన్‌లు జరుగనున్నాయి. దేశీయ అంశాలతో 5 సెషన్‌లు, ఒక వీడ్కోలు సెషన్‌లతో సదస్సుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సదస్సు ద్వారా 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా వేయగా.. దాదాపు 7 లక్షల 48వేల 427 మందికి ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, 82 ప్రాజెక్టులకు శంఖుస్థాపనకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# షట్‌డౌన్

**వాషింగ్టన్:**అమెరికాలో నెలకొన్న ప్రభుత్వ షట్‌డౌన్ మేఘాలు వీడిపోనున్నాయి. దీనికి అనుకూలంగా ఆ దేశ సెనెట్ ఓటింగ్ జరిగింది. కొందరు డెమోక్రాట్లు కూడా అనుకూలంగా ఓటు వేయడంతో 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. అమెరికా ప్రభుత్వానికి నిధుల విడుదలకు సంబంధించిన బిల్లులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కాంగ్రెస్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మొదలైన షట్‌డౌన్ ఆదివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం కలగడంతో ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి సెనెటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షట్‌డౌన్ ముగించే దిశగా తొలిఅడుగు పడింది. ట్రంప్, రిపబ్లికన్లు ప్రతిపాదించిన ఓ డీల్‌కు కొందరు డెమోక్రాట్లు సానుకూలంగా స్పందించారు. చివరి నిమిషంలో టెక్సాస్ సెనెటర్ జాన్ కార్నిన్ ఓటుతో తీర్మానానికి అనుకూలంగా 60 ఓట్లు వచ్చాయి. సెనెట్‌లో రిపబ్లికన్ సభ్యుల సంఖ్య 53 కాగా.. డెమోక్రాట్ల సంఖ్య 45, ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు. అక్కడ బిల్లు ఆమోదం పొందాలంటే 60 ఓట్లు రావాలి. ఇప్పుడు కనీసం ఎనిమిది మంది డెమోక్రాట్లు మద్దతు ఇచ్చారు. అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981 నుంచి అక్కడి ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు మూతపడగా.. అప్పటికి అదే సుదీర్ఘ షట్‌డౌన్. ట్రంప్ హయాంలో ప్రభుత్వ సేవలు నిలిచిపోవడం ఇది మూడోసారి. ఇప్పుడు తాజా షట్‌డౌన్‌కు తెరపడే దిశగా అడుగులు పడ్డాయి.

## ఎపికి పెట్టుబడులు రాకుండా వైసిపి కుట్రలు

చేశారు ఎంపీ శ్రీభరత్. ప్రపంచస్థాయి పెట్టుబడుల సదస్సు జరుగుతున్న సమయంలో వైసీపీ ర్యాలీలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఏపీకి మంచి చేయాలని చూస్తే తమ ప్రభుత్వాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. పిల్లల భవిష్యత్తు ముఖ్యమా.. స్వార్ధ ప్రయోజనాలు ముఖ్యమా.. అన్నది ప్రజలు ఆలోచించాలని సూచించారు. చట్టం అందరికీ ఒకేలా వర్తిస్తుందని హెచ్చరించారు. వైసీపీ నేతలు ర్యాలీలు చేయాలనుకుంటే మరో సమయంలో చేసుకోవాలని సూచించారు. ర్యాలీల పేరుతో డైవర్ట్ చేద్దామని.. విశాఖకు చెడ్డ పేరు తెద్దామని చూస్తే ప్రభుత్వం తరఫున ముందుకెళ్తామని హెచ్చరించారు.పేదలను పూర్తి పేదరికంలోనే ఉంచాలనేది వైసీపీ సిద్ధాంతమని విమర్శించారు. జగన్ హయాంలో పేదలకు మేలు చేసే పథకాలు తీసేశారని మండిపడ్డారు. పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన సంస్థలను తిరిగి పంపించేశారని ఆక్షేపించారు. వైసీపీ చేసే పనులకు, మాట్లాడే మాటలకు నిబద్ధత లేదని.. అది ప్రజలకు కూడా తెలుసునని చెప్పుకొచ్చారు. సోమవారం విశాఖపట్నంలో ఎంపీ శ్రీభరత్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విశాఖపట్నంలో యూనిటీ మార్చ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 12వ తేదీన వైజాగ్ బీచ్‌రోడ్డులో, 17వ తేదీన గాజువాకలో యూనిటీ మార్చ్ జరుగుతోందని తెలిపారు. అందరినీ భాగస్వామ్యం చేసి పటేల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తామని చెప్పుకొచ్చారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో భాగస్వామ్య సదస్సు జరుగనుందని తెలిపారు. ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినా వైసీపీ నేతల్లో మార్పు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. రుషికొండ ప్యాలస్ కోసం ఖర్చు చేసిన డబ్బులు.. ఉత్తరాంధ్రలో మెడికల్ కాలేజీలకు పెట్టి ఉంటే పూర్తి అయ్యేవని వివరించారు. వైసీపీలో వ్యక్తిగతంగా తప్పులు చేసిన వాళ్లు సమాజంలో చాలా మంది ఉంటారని విమర్శించారు ఎంపీ శ్రీభరత్.ల్గ÷సీపీ నేతలు ఎవరూ తప్పు చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీలో అసభ్యంగా విమర్శించిన నేతలకి నామినేటెడ్ పదవి.. హత్య చేసిన వారికి మంత్రి పదవి ఇచ్చారని సెటైర్లు గుప్పించారు. గంజాయి కేసులో ఉన్నవారిని జైలుకెళ్లి పరామర్శించిన ఘనత జగన్‌కే దక్కుతోందని ఎద్దేవా చేశారు. ప్రపంచస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌ను తీసుకేళ్లే ప్రయత్నం తాము చేస్తున్నామని వివరించారు ఎంపీ శ్రీభరత్. ÷ుశాఖలో జరిగే సమ్మిట్‌లో 410కి పైగా ఎంఓయూలు, రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు జరుగబోతున్నాయని ఉద్ఘాటించారు. విశాఖ సమ్మిట్ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. పెట్టుబడులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని నొక్కిచెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే మంత్రివర్గం రూ. 9 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. వైజాగ్‌కు రానున్న పరిశ్రమలకు త్వరలోనే శంకుస్థాపనలు ఉంటాయని వివరించారు.

## దక్షిణాఫ్రికాలు జి20 సదస్సు బహిష్కరణ

మార్కో రూబియో చేసిన విమర్శలపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం, పాలక పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'అమెరికా నాయకులు చేసిన ప్రకటనలు పూర్తిగా అవాస్తవాలు. వారిది సామ్రాజ్యవాద జోక్యం. దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష లేదు. వర్ణవివక్ష సృష్టించిన అసమతుల్యతలను పరిష్కరించడానికే దక్షిణాఫ్రికా చట్టాలు పని చేస్తాయి. సామ్రాజ్యవాద సరసాలను మేము సరదాగా తీసుకోము. అమెరికా పాల్గొనకపోయినా సమ్మిట్ కొనసాగుతుంది. ట్రంప్ వాదనలు, కట్టుకథలను మేము తిరస్కరిస్తున్నాము. మా సార్వభౌమాధికారం పట్ల ట్రంప్ యంత్రాంగానికి ఎలాంటి గౌరవమూ లేదు. వారు మమ్మల్ని అమెరికా ఉపదేశం అని భావిస్తున్నారు' అంటూ ఏఎన్‌సీ సెక్రటరీ జనరల్ ఫికిలే ముబాలులా విమర్శించారు. క్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేత జాతి రైతులతో క్రూరంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ట్రంప్ జీ20 శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు (÷ునీబీబిత ం÷బిసతిఇఙీ ÷ుసబీపూ బబిజీబి।ప।నిబి). నవంబర్ 22-23 తేదీల్లో దక్షిణాఫ్రికా వేదికగా ఈ సదస్సు జరగబోతోంది. ఆఫ్రికానెర్ కమ్యూనిటీ (దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి రైతులు)పై హింస, దాడులు, భూములు, పొలాల స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ట్రంప్ ఆరోపించారు. అలాంటి దేశంలో జీ20 సదస్సు జరగడం అవమానకరమని, ఆ సదస్సుకు అమెరికా తరఫు నుంచి ఎవరూ హాజరుకాబోరని ట్రంప్ స్పష్టం చేశారు.

## తిరుమల పరకామణి చోరీ కేసు

### దర్యాప్తు ముమ్మరం చేసిన సిఐడి

**తిరుమల:** తిరుమల పరకామణి చోరీ కేసులో అక్రమాలపై సీఐడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. హైకోర్టు ఆదేశాలతో సిఐడి దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికే సిసి టివి ఫుటేజీని పరిశీలించింది. తాజాగా తిరుపతి పద్మావతి అతిథి గృహంలో అధికారుల విచారణ కొనసాగుతోంది. గతంలో తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో పని చేసిన పోలీసులు ఎస్సై లక్ష్మీరెడ్డి, సీఐ జగన్‌మోహన్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తితిదే వీజీవోగా పనిచేసిన గిరిధర్ కూడా విచారణకు వచ్చారు. తిరుమల పరకామణిలో రవికుమార్ అనే వ్యక్తి ఓ మఠం తరఫున పనిచేసేవాడు. ఏళ్లతరబడి గుమస్తాగా ఉంటూ.. విదేశీ కరెన్సీని లెక్కించేవాడు. చాలాకాలంగా విదేశీ కరెన్సీని పక్కదోవ పట్టించారనే ఆరోపణలు అతనిపై ఉన్నాయి. వైకాపా హయాంలో 2023 ఏప్రిల్ 29న విదేశీ కరెన్సీని లెక్కిస్తూ.. అందులో కొన్ని నోట్లను పంచెలో ప్రత్యేకంగా కుట్టించుకున్న అరల్లో దాచుకున్నాడు. అతని కదలికలపై అనుమానం వచ్చి సిబ్బంది తనిఖీ చేయగా పట్టుబడ్డాడు. దీనిపై అప్పటి ఏవీఎస్వో సతీష్‌కుమార్ ఫిర్యాదు చేయడంతో రవికుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

**NCC బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్**
CIN:L05005TG1992PLC014678
రిజిస్టర్డ్ ఆఫీస్: NCC హౌస్, మాదాపూర్, హైదరాబాద్-500081
ఫోన్ నెం. 040-2326 8868, ఇ-మెయిల్: investors@nccbpl.com/www.nccbpl.com

**భౌతిక వాటాల బదిలీ అభ్యర్థన తిరిగి దాఖలు చేయుట కొరకు స్పెషల్ విండో**

SEBI సర్క్యులర్ నెం. SEBI/HO/MIRSD/MIRSD-PoD/P/CIR/2025/97 తేదీ: జూలై 02, 2025 తేదీని అనుసరిస్తూ వాటాల బదిలీ కొరకు తిరిగి దాఖలు చేసే అభ్యర్థనను చేయుటకు భౌతిక వాటాదారులు కొరకు కంపెనీ వన్‌టైమ్ స్పెషల్ విండో అందిస్తుంది. 07 జూలై, 2025 నుండి 06 జనవరి, 2026 వరకు స్పెషల్ విండో తెరవబడి ఉంటుంది. ఏప్రిల్ 01, 2019 కంటే ముందు దాఖలు చేసిన, ఒరిజినల్ వాటా బదిలీ అభ్యర్థనలు మరియు డాక్యుమెంట్లలో లోపాల కారణంగా తిరిగి ఇవ్వబడిన / రిజెక్ట్ / తిరిగి తీసుకోబడిన వాటాలు కోసం ఈ విండో కాల వ్యవధి నందు తిరిగి సమర్పించవచ్చు. ఈ విండో కాల వ్యవధి సందర్భంగా తిరిగి దాఖలు చేసే వాటాలు డీమెటీరియలైజ్డ్ మాత్రమే ప్రాసెస్ చేయబడుతాయి. అర్హత గల వాటాదారులందరూ వారి బదిలీ అభ్యర్థనలను అవసరమైన డాక్యుమెంట్లతో పాటు KFin Technologies Limited, యూనిట్ NCC బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, సెలీనియం టవర్-బి, ప్లాట్ నెం. 31-32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500032, టోల్ ఫ్రీ నెం. 1800 309 4001, E-mail: einward.ris@kfintech.com, Website: https://ris.kfintech.com వద్ద కంపెనీ ఆర్‌టిఏను సంప్రదించవలసిందిగా కోరడమైనది. భౌతిక వాటాలు కలిగిన వాటాదారులు తమ షేర్లను డీమ్యాట్ చేయవలసిందిగా మరియు వారి భౌతిక వాటా సర్టిఫికేట్లను మార్చుకోవలసిందిగా కూడా సూచించబడుచున్నారు.

తేది: 10.11.2025
ప్రదేశము: హైదరాబాద్
NCC బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తరపున
సం/- ఎం. వేణు గోపాల్
కంపెనీ సెక్రెటరీ

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT SECUNDERABAD
S. O. P. No. 31 of 2025

Between:
M.Ravinder & anr ... Petitioners
AND
State Bank of India & Ors ... Respondents

To,
All Concerned

Please take notice that the Petitioners herein filed S.O.P No. 31/2025 to issue Succession Certificate in favour of Petitioners in the estate of Late Smt. Andulapati Saroujini to access the locker bearing no. SNG-1/13 (SDV: 702027024) at the 1st Respondent's Nallakunta Branch, Secunderabad.on the file of the Hon'ble III Senior Civil Judge, City Civil Courts at Secunderabad and has posted the matter on 24.11.2025 for your appearance Kindly appear before this Hon'ble Court on 24.11.2025, at 10:30 AM, either in person or through an advocate, failing which the matter shall proceed ex-parte against you.

//BY ORDER//
Rashhmi.G.Kamath
Advocate
B-512, Shantibagh Apartments,
Opp: Country Club,
Begumpet
Hyderabad-500016
Cell No.: 9989019530

## నవంబర్ 12 లోపు ఇ.డబ్ల్యు ఎ.ఎస్.టి.ఇ.వేలం వేయుటకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 10 (నినాదం): నవంబర్ 12 లోపు ఇ.డబ్ల్యు.ఎ.ఎస్.టి.ఇ.వేలం వేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో బాగు చేయడానికి వీలులేని ఇ.డబ్ల్యు. ఎ. ఎస్.టి.ఇ కంప్యూటర్స్ 405మానిటర్,285 సి.పి.యూ 218 కీబోర్డ్,105 మౌసులు,96 యూ.పి.ఎస్,06 ప్రింటర్లు వేలం వేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి కలవారు తమ యొక్క దరఖాస్తు జిల్లా విద్యాశాఖ ,కారి, కార్యాలయము, పెద్దపల్లి నందు నవంబర్ 12 లోగా సమర్పించాలని, పూర్తి వివరాలకు 9939262737 నంబర్ నందు సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి ఒక ప్రకటనలో తెలిపారు.

**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) సిండికేట్ Syndicate

**స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్**
సికింద్రాబాద్, టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్-500003.
ఇమెయిల్: cb7619@canarabank.com

**అమ్మకపు ప్రకటన**

Ref: 7619/LAZULINE/SALE NOTICE/04/2025-26/3 Date: 10.11.2025

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్స్ 8(6) & 6(2)లోని నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టగా వాటిని కెనరా బ్యాంక్, ఎస్ఎంఇ కూకట్‌పల్లి బ్రాంచ్, అధీకృత అధికారి వారిచే స్వాధీనము చేసుకొని అనంతరం ఫాలోఅప్ కోసం కెనరా బ్యాంక్, ఎస్ఏఎం బ్రాంచ్, సికింద్రాబాద్ వారికి బదిలీ చేయబడి, రుణగ్రహీతలైన : మెస్సర్స్ లాజులైన్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధిగా దాని డైరెక్టర్స్ / హామీదారులు ఎ) శ్రీ కుమార్ వెంకట నాగ ప్రసాద్ కందిమళ్ల, తండ్రి శ్రీ లక్ష్మీనారాయణ కందిమళ్ల, బి) శ్రీ రామిరెడ్డి కోదండ తుమ్మూరు, తండ్రి పిచ్చిరెడ్డి తుమ్మూరు, సి) శ్రీ శ్రీరామ్ ప్రసాద్ పాపాని, తండ్రి పిచ్చయ్య పాపాని, డి) మెస్సర్స్ ఎంసిసి కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఇ) శ్రీమతి జకందిమళ్ల సత్య లత, భర్త కుమార్ వెంకట నాగ ప్రసాద్ కందిమళ్ల, ఎఫ్) శ్రీమతి నవులూరి అనిత రాణి, భర్త నవులూరి శివ నాగేంద్ర, జి) శ్రీ నవులూరి శివ నాగేంద్ర, హెచ్) శ్రీ వి రామి రెడ్డి గుంటక, తండ్రి గుంటక చిన్న పున్నా రెడ్డి, వారి నుండి కెనరా బ్యాంక్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్ మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఏఎం బ్రాంచ్, హైదరాబాద్ (కన్సార్టియం మెంబర్)ల ద్వారా కన్సార్టియం బకాయిలు అనగా రూ. 80,82,56,451.27 (రూపాయలు ఎనభై కోట్ల ఎనభై రెండు లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల యాభై ఒకటి మరియు పైసలు ఇరవై ఏడు మాత్రమే) (తేది: 31.03.2025 నాటికి ఒప్పంద బకాయిలు ప్లస్ తేది: 01.04.2025 నుండి లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు)తో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో, ఏదైతే ఎలా ఉందో, అది అలానే ప్రాతిపదికన తేది: 29.11.2025న విక్రయించబడును.

**వేలము తేది & సమయం: 29.11.2025న ఉ.11.30 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు**
**(అమ్మకం ముగిసేంతవరకు ప్రతి సారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)**
**బయానా యొక్క డిపాజిట్‌కు తేది: 28.11.2025 న సా.5.00 గం.లకు లేదా ఆలోగా**

ఆస్తి వివరములు మరియు పూర్తి వివరణ : లాట్ నెం. 1 : సిద్దిపేట జిల్లా, మర్కూక్ మండలం, కరకపట్ల గ్రామం మరియు గ్రామపంచాయతీ, ఫేజ్-3, టిఎస్ఐఐసి బయోటెక్ పార్క్ లోని సర్వే నెం. 321 లోని ప్లాట్ నెం. 8/బి వద్ద గల స్టాకుల తనఖా అనగా (కాలం చెల్లిన మరియు చెల్లనివి రెండు), ముడిసరుకులు, ఉత్పత్తులు మరియు ఉత్పత్తిలో గల వినియోగం కొరకు బయో సిమిలర్ ఉత్పత్తులు మొ॥గు వంటివి మెస్సర్స్ లాజులైన్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలిగి ఉన్నది.

**రిజర్వు ధర : రూ. 24,00,000/-** **బయానా : రూ. 2,40,000/-**

లాట్ నెం. 2 : సిద్దిపేట జిల్లా, మర్కూక్ మండలం, కరకపట్ల గ్రామం మరియు గ్రామపంచాయతీ, ఫేజ్-3, టిఎస్ఐఐసి బయోటెక్ పార్క్ లోని సర్వే నెం. 321 లోని ప్లాట్ నెం. 8/బి వద్ద బయో టెక్నాలజీ కార్యకలాపాలకు సంబంధించిన ప్లాంట్ & మెషనరీ తనఖా మెస్సర్స్ లాజులైన్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలిగి ఉన్నది. (భారీ ప్లాంట్ & మెషనరీ యొక్క వివరణ కొరకు బ్యాంక్ నెట్ ఆక్షన్ పోర్టల్‌లోని అనుబంధం-2ను రెఫర్ చేయగలరు)

**రిజర్వు ధర : రూ. 42,12,00,000/-** **బయానా : రూ. 4,21,20,000/-**

లాట్ నెం. 3 : సిద్దిపేట జిల్లా, మర్కూక్ మండలం, కరకపట్ల గ్రామం మరియు గ్రామపంచాయతీ, ఫేజ్-3, టిఎస్ఐఐసి బయోటెక్ పార్క్ లోని సర్వే నెం. 321 లోని ప్లాట్ నెం. 8/బి లో ఎ. 2.19 గుం.లు లేదా 8871.00 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి మరియు భవనం యావదాస్తి మెస్సర్స్ లాజులైన్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలిగి ఉన్నది. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం. 8/సి, దక్షిణం: ప్లాట్ నెం. 8/ఎ, తూర్పు : ప్లాట్ నెం. 7, పడమర : 33 మీ.ల వెడల్పు రోడ్డు.

**రిజర్వు ధర : రూ. 11,32,00,000/-** **బయానా : రూ. 1,13,20,000/-**

**ఒకే లాట్ క్రింద మొత్తం**
**రిజర్వు ధర : రూ. 53,68,00,000/- , బయానా : రూ. 5,36,80,000/-, బిడ్ గుణకాలు : రూ. 1,50,000/-**

* బ్యాంక్‌కు తెలిసినంతవరకు తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికీ బిడ్ దాఖలుకు పూర్వమే ఆస్తి పై వర్తించు క్లెయిములు /హక్కులు/బకాయిలు మరియు వేలమునకు ఉంచిన ఆస్తుల యొక్క తాకట్టు రుణభారములు, టైటిల్‌కి సంబంధించి వారి సొంత స్వతంత్ర విచారణ జరుపుకోవల్సిందిగా కాగోరు బిడ్డర్లు సూచించబడుతున్నారు.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు: కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ : (www.canarabank.com) లేదా అధీకృత అధికారి ఎస్ఏఎం బ్రాంచ్, కెనరా బ్యాంక్, సికింద్రాబాద్. ఫోన్ నెం. 9885660606/ 9963737045 వారిని ఏ పని రోజులోనైనా కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

ఇతర నియమ నిబంధనలు: ఎ) వెబ్‌సైట్: https://baanknet.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే వేలము/ బిడ్డింగ్ నిర్వహించబడును. ఇ-వేలము అమ్మకము ప్రొసీడింగ్స్ నందు పాల్గొనుటలో భాగముగా ముందు వివరములతో కూడిన నిబంధనల కొరకు వెబ్‌సైట్ వద్ద దర్శించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది. బి) బిడ్డు దాఖలుకు ముందు ఆస్తి మరియు స్పెసిఫికేషన్లను తనిఖీ చేసుకుని సంతృప్తి చెందవలసిన బాధ్యత బిడ్డర్లదే అవుతుంది. అధీకృత అధికారి ముందస్తు అనుమతితో తేది: 27.11.2025న ఉ॥ 11.00గం॥ నుండి సా॥ 4.00గం॥ల మధ్య ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చు. సి) రిజర్వు ధర కంటే ఎక్కువ ధరకు ఆస్తి విక్రయించబడును మరియు పాల్గొనే బిడ్డర్లు వేలము ప్రక్రియ సమయమున వారి ఆఫర్‌ను తదుపరిగా పెంచవచ్చును. డి) రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్‌లో నేరుగా ఇ-వ్యాలెట్‌లో లేదా సదరు చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో RTGS/NEFT ద్వారా బయానా డిపాజిట్ చేయుటకు అందులో చలాన్ జనరేట్ చేయడం ద్వారా తేది. 28.11.2025న సా॥ 5.00 గం॥లకు లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను. తదుపరి వివరాలు/ రిజిస్ట్రేషన్ కొరకు కాగోరు బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలియెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) వెబ్‌సైట్ : https://baanknet.com లో సంప్రదించవలెను. సంప్రదించవలసిన నెంబర్లు. 8291220220 మరియు E-mail: support.baanknet@psballiance.com, ఇ) విజేతకానీ బిడ్డర్లకు ధరావత్తు తిరిగి చెల్లించబడును. అట్టి ధరావత్తుపై ఎటువంటి వడ్డీ చెల్లించరు. ఎఫ్) లాట్ 1, 2 & 3 లను ఒకే సింగిల్ లాట్‌గా కలిపి అమ్మబడను. జి) సదరు వేలము సింగిల్ లాట్‌గా రూ. 53,68,00,000/- గా రిజర్వు ధర నుండి ప్రారంభించబడును. బిడ్డర్లు వారి ఆఫర్లను అన్ని లాట్ల కొరకు గుణాంకములుగా రూ. 1,50,000/- లతో మెరుగుపరచుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ముగింపుపై అత్యధిక బిడ్డు (రిజర్వుధరపై) దాఖలు చేసిన బిడ్డరు, వేలంలో విజయవంతమైన బిడ్డరుగా ప్రకటించబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి విజయవంతమైన బిడ్డరు పేర అమ్మకము ఖరారు చేయబడును. హెచ్) విజయవంతమైన బిడ్డరుగా అతడు/ ఆమెను ప్రకటించిన వెంటనే అమ్మకము ధరలో (ఇప్పటికే చెల్లించిన ధరావత్తుతో కలుపుకొని) 25%ను విజయవంతమైన బిడ్డరు దాఖలు చేయవలెను మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అమ్మకము ఖరారైన తేదీ నుండి 15 రోజులలోపుగా మిగిలిన మొత్తము చెల్లించవలెను. ఒకవేళ అమ్మకపు ధర చెల్లించుటలో విజయవంతమైన బిడ్డరు విఫలమైనచో అతనిచే డిపాజిట్ చేయబడిన మొత్తమును ఎటువంటి నోటీసు లేకుండా అధీకృత అధికారి ద్వారా జప్తు చేసుకొనబడును మరియు సదరు ఆస్తి మరల అమ్మకమునకు పెట్టబడును మరియు అతను/ఆమె ఆస్తిపై లేదా తదుపరి విక్రయించబడే ఆస్తి మొత్తంపై అన్ని క్లెయిములను కోల్పోతారు. ఐ) రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు మాత్రమే) కంటే పైబడిన అమ్మకం రాబడుల కొరకు గెలుపొందిన బిడ్డరు అమ్మకం రాబడులపై 1% రేటు వంతున టిడిఎస్ తగ్గించవలెను మరియు బ్యాంక్‌కు టిడిఎస్ సర్టిఫికెట్ అసలు రశీదును దాఖలు చేయవలెను. జె) కన్వెయన్స్ కొరకు స్టాంప్ డ్యూటీ/జిఎస్‌టి, రిజిస్ట్రేషన్ చార్జీలు మొదలగునవి అన్ని వర్తించు చార్జీలు విజయవంతమైన బిడ్డరే భరించవలెను. గెలుపొందిన బిడ్డరు చట్టబద్ధ/చట్టయేతర బకాయిలు, పన్నులు, రేట్లు, నిర్వహణ చార్జీలు వగైరా ఏవైనా ఉంటే వాటిని కూడా భరించవలెను. కె) ఎటువంటి ముందస్తు కారణములు తెలుపకనే ఇ-వేలము యొక్క నిబంధనలు మరియు షరతులు వాయిదా వేయుటకు/ రద్దుచేయుటకు లేదా మార్చుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు.

ప్రత్యేక సూచన/హెచ్చరిక: బిడ్డర్లు వారి సొంత శ్రేయస్సు దృష్ట్యా ఆఖరి నిమిషములు/సెకండ్లలో బిడ్డింగ్ నివారించవలెను. అటువంటి సందర్భములలో బిడ్డరు పాత్రపైన లేదా విక్రయదారు పాత్రపైన ఏవేని పొరపాట్లు/వైఫల్యముల కొరకు (ఇంటర్నెట్ వైఫల్యత, విద్యుత్ అంతరాయములు వగైరా) కొరకు కెనరా బ్యాంక్ కాని లేదా సర్వీసు ప్రొవైడర్ కాని ఎటువంటి బాధ్యత వహించదు. అటువంటి అత్యవసర పరిస్థితి నివారించుటకు వీలుగా బ్యాక్‌అప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు వంటి అవసరమైన సదుపాయములు/ప్రత్యామ్నాయములు చేసుకొనవలసిందని మరియు తద్వారా సదరు విపత్కరపరిస్థితిని దాటుటకు వీలుగా మరియు వేలము నందు వారు విజయవంతముగా పాల్గొనుటకు వీలుగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకొనవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది.

తేది: 10.11.2025, ప్రదేశము: సికింద్రాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అందెశ్రీ

**డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి**



హైదరాబాద్, నవంబర్10 (నినాదం) : తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయ హే తెలంగాణ' సృష్టికర్త, ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) మరణవార్త తీవ్ర విచారాన్ని కలిగించింది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసంలో గుండెపోటుతో కన్నుమూశారు. ఈ వార్తపై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీపీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి గార్లు సానుభూతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించిన 'జయ జయ హే తెలంగాణ' గీతం ద్వారా అందెశ్రీ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు పేర్కొన్నారు. ఆయన 2001 సంవత్సరం నుండి తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ గారితో పాటు మోతే శోభన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ తార్నాక ప్రాంతంలో తెలంగాణ సాధన కోసం పనిచేసి ఉద్యమంలో పాల్గొన్నారు. అందెశ్రీ సాహిత్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచారని వారు గుర్తుచేశారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** Protium
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం : నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తనఖాదారు(ల) కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టగా వాటిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా ప్రాయముగా స్వాధీనము చేసుకున్నారు. ఇక మీదట ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా రెఫర్ చేయబడును. సదరు సెక్యూర్డ్ ఆస్తులు "ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
మేము వెబ్‌సైట్: http://bankauctions.in/ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుచున్నామని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| 1. ఖాతా నెంబర్ 2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు 3. తనఖాదారులు | 4. డిమాండ్ నోటీసు తేది 5. సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం 6. భౌతిక స్వాధీనతా తేది 7. తేదీ నాటికి మొత్తం | 9. రిజర్వు ధర 10. బయానా 11. బిడ్డు పెంపుదల మొత్తం (రూ.లలో) | 12. ఇ-వేలం తేది మరియు సమయం 13. బయానా దాఖలుకు ఆఖరి తేది 14. తనిఖీ తేది |
|---|---|---|---|
| 1.GS005LAP2172797 2(ఎ) 1. మొబైల్ 21 దాని ప్రొప్రైటర్ మహమ్మద్ షాహెద్ (బి) మహమ్మద్ షాహెద్ (సి) తస్నీమ్ జహాన్, అందరి నివాసం : 13-2-41/1 6, మొదటి అంతస్తు, చైతన్య కాంప్లెక్స్, చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060, తెలంగాణ మరియు 18-11-39/ఎ/1, జమాల్ బండా, వాజుద్‌నగర్, బార్కస్ బండ్లగూడ, హైదరాబాద్ - 500060, తెలంగాణ | 4. తేది: 10-డిసెంబర్ -2024 5. 04-డిసెంబర్-2024 నాటికి రూ.5,32,60,521.3 (రూపాయలు ఐదు కోట్ల ముప్పై రెండు లక్షల అరవై వేల ఐదు వందల ఇరవై ఒక్కటి మరియు పైసలు మూడు మాత్రమే) తేది : 04-డిసెంబర్ -2024 నుండి చెల్లింపు తేది వరకు పూర్తి మొత్తంపై 18% వంతున తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా మా నోటీసులో డిమాండ్ చేసిన విధముగా ఈ నోటీసు తేది నుండి 60 రోజుల చట్టబద్ధమైన కాల వ్యవధిలోగా చెల్లించవలెను. 6. 27-మే- 2025 7. 07-నవంబర్-2025 నాటికి రూ.6,19,27,680.03 (రూపాయలు ఆరు కోట్ల పంతొమ్మిది లక్షల ఇరవై ఏడు వేల ఆరు వందల ఎనభై మరియు పైసలు మూడు మాత్రమే). | 9. రూ. 6,20,00,000/- (రూపాయలు ఆరు కోట్ల ఇరవై లక్షలు మాత్రమే) 10. రూ.62,00,000/- (రూపాయలు అరవై రెండు లక్షలు మాత్రమే) 11. (బిడ్డు పెంపుదల విలువ: రూ. 5,000/-) | 12. 28-నవంబర్-25న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00గం॥ల వరకు (ప్రతిసారి 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) 13. 27-నవంబర్-25న సా॥ 5.00గం॥ల వరకు 14. 19-నవంబర్-25న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల మధ్య |

ఐటం నెం.1: ఎస్ఆర్‌వో భువనగిరి వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.32/2021, తేది : 02.01.2021 ప్రకారం ఆస్తి షెడ్యూల్. యాదాద్రి-భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, హన్మపూర్ గ్రామం, జగదేవ్‌పూర్ మెయిన్ రోడ్‌కు భువనగిరి వైపు వద్ద 444 చ.గ.ల విస్తీర్ణం సర్వే నెం.55/ఎఎలో ఖాళీ ప్లాట్ నెం.4 (నివాస జోన్) యావత్తు (L.P. NO.HMDAL011592/LRS/GTK/PLG/HMDA/2015-16), DT. 04-05-2018 సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నెం.5, పడమర : 20' వెడల్పు రోడ్, ఉత్తరం: జగదేవ్‌పూర్ నుండి భువనగిరి రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.8. ఐటం నెం.2 : ఎస్ఆర్‌వో భువనగిరి వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.359/2021, తేది : 07.01.2021 ప్రకారం ఆస్తి షెడ్యూల్. యాదాద్రి-భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, హన్మపూర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద గల 227 చ.గ.ల విస్తీర్ణం సర్వే నెం.55/ఎఎలో ఖాళీ ప్లాట్ నెం.5 యావత్తు. సరిహద్దులు : తూర్పు : పొరుగువారి భూమి, పడమర : ప్లాట్ నెం.4, ఉత్తరం: జగదేవ్‌పూర్ నుండి భువనగిరి రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.8. ఐటం నెం.3 : ఎస్ఆర్‌వో భువనగిరి వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.4120/2021, తేది : 03.04.2021 ప్రకారం ఆస్తి షెడ్యూల్. యాదాద్రి-భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, హన్మపూర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద గల 3084 చ.గ.ల విస్తీర్ణం, సర్వే నెం.55/ఎఎలో 6868.75 చ.అ.ల టిన్ షెడ్ రూఫ్ ఏరియాతో 6868.75 చ.అ.ల జిఎఫ్ ఆర్‌సిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్ ఒక గది, ఒక స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, కిచెన్, టాయిలెట్లు మరియు మొదటి అంతస్తు స్టేజ్, పెళ్లి కుమారుడి గది, పెళ్లి కుమార్తె గది, ఫంక్షన్ హాల్ కలిగిన ఇం.నెం.6-4 (అసెస్‌మెంట్ నెం.563 ప్రకారం) (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కూడినది) యావత్తు. సరిహద్దులు : తూర్పు : స్టాండ్‌ఫోర్డ్ కాలేజ్, పడమర : 20' వెడల్పు రోడ్డు, పొరుగువారు, ఉత్తరం: భువనగిరి నుండి జగదేవ్‌పూర్ 100' వెడల్పు రోడ్ మరియు పొరుగువారు, దక్షిణం: స్టాండ్‌ఫోర్డ్ కాలేజీకు చెందిన భూమి.

1. ఆసక్తి గల పాల్గొనువారు/ బిడ్డర్లు వెబ్‌సైట్: https://bankauctions.in & https://protium.co.in/ దర్శించవలసిందిగా కోరబడుచున్నారు. ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ మరియు విధానం, సహాయం/ వివరాల కొరకు కాగోరు బిడ్డర్లు సంప్ర॥ శ్రీ నితేష్ డి., పవార్, సంప్రదించు నెం.8142000725/ 8142000066/. ఇ-మెయిల్ : nitesh@bankauctions.in/ info@bankauctions.in
* నియమ నిబంధనలపై తదుపరి వివరాలకు దర్శించండి https://bankauctions.in & https://protium.co.in/ ఇ-వేలంలో పాల్గొనుటకు దర్శించండి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ఇది చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన కూడా అవుతుంది.

తేది: 11.11.2025, ప్రదేశము: హైదరాబాద్, తమిళనాడు అధీకృత అధికారి- ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**


ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ అల్లం సురేష్ (రుణగ్రహీత), 2. శ్రీమతి అల్లం సుమలత (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-172, రాయిండ్లగూడెం, రాయిండ్లగూడెం, అర్బన్, జన్నారం, తెలంగాణ, ఇండియా - 504205. రుణ ఖాతా నెంలు. AP/KRM/PDPL/A000000181. | 13/08/2025 రూ. 9,76,853/- | 07-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా లక్సెట్టిపేట్, రెండ్లగూడ జిపి పరిధి మరియు టి.ఎస్, మంచిర్యాల జిల్లా, జన్నారం మం॥, రెండ్లగూడ రెవెన్యూ గ్రా॥ వద్ద మొత్తం ఏరియా విస్తీర్ణము: 544.5 చ॥గ॥లు, ఆర్‌సిసి రూఫ్ ఇంటి ప్లింత్ ఏరియా 585 చ॥అ॥లతో ఖాళీ స్థలం ఇంటి నెం. 2-172 యావదాస్తి. దీనితో జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరిన్ని ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డాయి. సరిహద్దులు క్రింది విధముగా ఉన్నాయి. సరిహద్దులు: తూర్పు: గ్రామపంచాయతీ రోడ్డు, పడమర: వేయిగండ్ల రాధ ఇల్లు, ఉత్తరం: అల్లం మల్లయ్య ఇల్లు, దక్షిణం: కొత్తపెల్లి అశోక్ భూమి. | | |
| 2 | 1. శ్రీ కొండమీది రమేష్ (రుణగ్రహీత), 2. శ్రీమతి కొండమిది వాణి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 8-8-85, నెహ్రూనగర్, సిరిసిల్ల, నెహ్రూనగర్, అర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505301. రుణ ఖాతా నెంలు. AP/KRM/VMLD/A000000159. | 13/08/2025 రూ. 14,78,610/- | 06-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల గ్రా॥ & మం॥, నెహ్రూనగర్ వద్ద 105.00 చ॥గ॥ల విస్తీర్ణములో టైల్డ్ రూఫ్ ఇంటినెం. 5-8-36 (పాతది) మరియు 8-8-85 (కొత్తది) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బైరి హనుమంతు ఇంటి నెం. 8-8-86, పడమర: కొండమీది శంకర్‌కు కేటాయించిన ఇంటి నెం. 8-8-85లో కొంత భాగం, ఉత్తరం: అంబాల శంకరయ్య ఇంటి నెం. 8-8-91, దక్షిణం: రోడ్డు. | | |
| 3 | 1. శ్రీ ఉప్పులూరి రాము (రుణగ్రహీత), 2. శ్రీ సుదర్శన్ ఉప్పులూరి (సహ-రుణగ్రహీత), 3. శ్రీమతి బెజ్జంకి రవళి (సహ-రుణగ్రహీత), అందరి నివాసం: ఇంటి నెం. 1-5-470 లక్ష్మీనగర్, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505001. రుణ ఖాతా నెంలు. AP/WGL/KRNR/A000000558. | 13/08/2025 రూ. 15,49,814/- | 08-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కరీంనగర్ టౌన్, లక్ష్మి నగర్ లొకాలిటీ వద్ద సర్వే నెం. 475/ఎ, సి లలో మొత్తం 96 చ॥గ॥లు లేదా 80.25 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 800 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 800 చ॥అ॥లు గల ఇంటి డోర్ నెం. 1-5-470 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఉకర్ రావ్ ఇల్లు, పడమర: 15 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: కుటుంబ రావ్ ఇల్లు, దక్షిణం: ఉప్పులూరి ఓంకార్ ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ అర్కటి నాగార్జున (రుణగ్రహీత), 2. శ్రీమతి అర్కటి వర్షిత (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 4-35/1, కొదురుపాక, సిరిసిల్ల, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505402 మరియు ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 322, ప్లాట్ నెం. 740, ఇంటి నెం. 8-40, కొదురుపాక, ఆర్ & ఆర్ కాలనీ, సిరిసిల్ల, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505402. రుణ ఖాతా నెంలు. AP/WGL/KRNR/A000000610. | 13/08/2025 రూ. 9,96,506/- | 06-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వేములవాడ, ఆర్ & ఆర్ కాలనీ, కొదురుపాక జిపి పరిధి మరియు టి.ఎస్., రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయిన్‌పల్లి మం॥, కొదురుపాక రెవెన్యూ గ్రా॥, ఆర్ & ఆర్ కాలనీ, కొదురుపాక వద్ద సర్వే నెం. 322, మొత్తం ఏరియా విస్తీర్ణము: 242 చ॥గ॥లు దానికి సమానమైన 202.34 చ॥మీ॥లు కలిగిన ప్లాట్ నెం. 740లోని ప్లింత్ ఏరియా: 789.00 చ॥అ॥లతో ఖాళీ స్థలంతో పాటు ఆర్.సి.సి. రూఫ్ ఇంటి నెం. 8-40 యావదాస్తి. దీనితో జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరిన్ని ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డాయి. సరిహద్దులు క్రింది విధముగా ఉన్నాయి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 765, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 739, దక్షిణం: రోడ్డు. | | |
| 5 | 1. శ్రీ కూన సాయిరామ్ (రుణగ్రహీత), 2. శ్రీమతి కూన లక్ష్మి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 4-43/ఎ, మల్యాపూర్, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505451 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 4-33/ఎ, మల్యాపూర్, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505451. రుణ ఖాతా నెంలు. AP/WGL/KRNR/A000000642. | 13/08/2025 రూ. 6,10,366/- | 10-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా గంగాధర, మల్యాపూర్ జిపి పరిధి మరియు టి.ఎస్., కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మం॥, మల్యాపూర్ రెవెన్యూ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద మొత్తం ఏరియా విస్తీర్ణము: 92.00 చ॥గ॥లు దానికి సమానమైన 76.92 చ॥మీ॥లతో ఖాళీ స్థలంతో పాటు ఆర్.సి.సి. రూఫ్ ఇంటి నెం. 4-33/ఎ యావదాస్తి. దీనితో జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరిన్ని ప్రత్యేకంగా ప్రస్తావించబడ్డాయి. సరిహద్దులు క్రింది విధముగా ఉన్నాయి. సరిహద్దులు: తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: గొల్లపెల్లి వెంకటేశం భూమి, ఉత్తరం: కూన లక్ష్మి ఇల్లు, దక్షిణం: 12 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 6 | 1. శ్రీ తునికి మహేష్ (రుణగ్రహీత), 2. శ్రీ తునికి లక్ష్మి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-66, రుద్రారం, కరీంనగర్, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505402 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 1-96 సర్వే నెం. 183, ప్లాట్ నెం. 113, నాంపెల్లి రెవెన్యూ గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505402. రుణ ఖాతా నెంలు. AP/WGL/KRNR/A000000646. | 13/08/2025 రూ. 13,60,198/- | 06-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్: రాజన్న సిరిసిల్ల జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా వేములవాడ, ఆర్ & ఆర్ కాలనీ, రుద్రవరం జిపి పరిధి మరియు వేములవాడ మం॥, నాంపెల్లి రెవెన్యూ గ్రా॥, ఆర్ & ఆర్ కాలనీ (లొకాలిటీ), రుద్రవరం వద్ద సర్వే నెం. 183 లో 242 చ॥గ॥లు దానికి సమానమైన 203.28 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 113లో ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా: 998 చ॥అ॥లతో ఖాళీ స్థలంతో పాటు ఆర్‌సిసి రూఫ్ గృహము ఇంటి నెం. 1-96 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 133లోని బోనగిరి నాగరాజు ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 114లోని తునికి బాలరాజు ఇల్లు, దక్షిణం: ప్లాట్ నెం. 112లోని బొమ్మ భూదేవి ఇల్లు. | | |
| 7 | 1. శ్రీ కచ్చు తిరుపతి (రుణగ్రహీత), 2. శ్రీమతి కచ్చు సమత (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-16, చమ్మపల్లె, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505186 మరియు ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 311, ప్లాట్ నెం. 3, ఇంటి నెం. 1-100014, ఆరెపెల్లి, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505001. రుణ ఖాతా నెంలు. AP/WGL/KRNR/A000000706. | 13/08/2025 రూ. 9,65,469/- | 08-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్: సబ్ జిల్లా మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ అధికార పరిధి క్రింద మరియు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరీంనగర్ రూరల్ మరియు టౌన్, ఆరెపల్లి లొకాలిటీ వద్ద సర్వే నెం. 311 లో 112.84 చ॥గ॥లు దానికి సమానమైన 94.35 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 3 (భాగము)లో ఖాళీ స్థలంతో కూడిన ఆర్‌సిసి రూఫ్ గృహము ఇంటి నెం. 1-100014 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల భూమి, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఖాళీ ప్లాట్ నెం. 2, దక్షిణం: గుంటి భాగ్య యొక్క ఖాళీ ప్లాట్ నెం. 2 భాగము. | | |
| 8 | 1. శ్రీ కర్రె సంజీవ రెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీమతి కర్రె హేమలత (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-205/14/ఎ/1, సీతారాంపూర్, సీతారాంపూర్, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505001 మరియు ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 2381, ఇంటి నెం. 20-20-235, 20-20-236, హుజూరాబాద్, కరీంనగర్, సెమిఅర్బన్, హుజూరాబాద్, తెలంగాణ, ఇండియా - 505468. రుణ ఖాతా నెంలు. AP/WGL/KRNR/A000000837. | 13/08/2025 రూ. 29,53,709/- | 07-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ హుజూరాబాద్ మరియు హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధి, హుజూరాబాద్ మం॥, హుజూరాబాద్ టౌన్, సైదాపూర్ రోడ్, విద్యానగర్, బ్లాక్ నెం. 20, వార్డు నెం. 20 వద్ద సర్వే నెం. 2381 లో 190.00 చ॥గ॥లు లేదా 158.84 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఆర్‌సిసి స్లాబ్ ప్లింత్ ఏరియా 949.87 చ॥అ॥లతో ఆర్‌సిసి భవనము ఇంటి నెం. 20-20-235 (పాత నెం. 20-235) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: లక్ష్మా రెడ్డి ఇంటి నెం. 20-234, పడమర: 18 అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: దాత ఇల్లు (లక్ష్మారెడ్డి కమల) మరియు ఎల్. తిరుపతి రెడ్డి, దక్షిణం: 18 అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్డు. | | |
| 9 | 1. శ్రీమతి తొగరు వసంత (రుణగ్రహీత), 2. శ్రీ తొగరు ప్రదీప్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: 3-72, పద్దన్‌పల్లి, కర్మమామిడి, రూరల్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా - 504207. రుణ ఖాతా నెంలు. AP/WGL/MHIL/A000000008. | 13/08/2025 రూ. 9,53,763/- | 07-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్: సబ్ రిజిస్ట్రేషన్ మంచిర్యాల, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా, హాజీపూర్ మం॥, పద్దానపల్లి గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద 266.66 చ॥గ॥లు లేదా 222.95 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ప్లింత్ ఏరియా 729 చ॥అ॥లతో ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 3-72 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: చట్టా పోచయ్య భూమి, పడమర: దొడ్ల కమలాకర్ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: దొడ్ల జయమ్మ ఇల్లు. | | |
| 10 | 1. శ్రీ పుట్టపాక సాయి కుమార్ (రుణగ్రహీత), 2. శ్రీమతి పుట్టపాక సత్తవ్వ (సహ రుణగ్రహీత), ఇరువురి నివాసం: 15-24, శివాజీనగర్, లక్సెటిపేట్, సెమిఅర్బన్, లక్సెట్టిపేట్, తెలంగాణ, ఇండియా - 504215 మరియు ఇంకా ఇక్కడ కూడా: 15-88, లక్సెట్టిపేట్, సెమిఅర్బన్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా - 504215. రుణ ఖాతా నెంలు. AP/WGL/MHIL/A000000089. | 13/08/2025 రూ. 7,95,077/- | 07-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము ఆదిలాబాద్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము లక్సెట్టిపేట్ మరియు లక్సెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధి, మంచిర్యాల జిల్లా, లక్సెట్టిపేట్ మం॥, లక్సెట్టిపేట్ మున్సిపాలిటీ, లక్సెట్టిపేట్ రెవెన్యూ గ్రా॥, శివాజీ నగర్ లొకాలిటీ వద్ద 83.00 చ॥గ॥ల భూమి విస్తీర్ణము మరియు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 563.6 చ॥అ॥లుతో నివాస గృహము ఆస్తి ఇంటి నెం. 15-88, ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నెం. 1222202108 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మదిపెల్లి హేమలత ఇల్లు, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: మున్సిపాలిటీ రోడ్డు, దక్షిణం: ఇతరుల భూమి. | | |
| 11 | 1. శ్రీ బట్టు హరీష్ (రుణగ్రహీత), 2. శ్రీ బట్టు రోజా (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-63/3, అనంతగిరి, ఎల్లంతకుంట, సిరిసిల్ల, 505402, అనంతగిరి, బస్టాండ్ దగ్గర, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505402 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 2-106, అనంతగిరి, ఎల్లంతకుంట మండలం, సిరిసిల్ల, 505402, అనంతగిరి, బస్టాండ్ దగ్గర, అర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505402. రుణ ఖాతా నెంలు. AP/WGL/SDPH/A000000034. | 13/08/2025 రూ. 9,86,290/- | 08-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్: జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రాజన్న సిరిసిల్ల అధికార పరిధి క్రింద, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లంతకుంట మం॥, గ్రామపంచాయతీ అనంతగిరి గ్రా॥, ఎల్లంతకుంట మం॥, అనంతగిరి వి/ఓ. వద్ద సర్వే నెం. 496/2 లో మొత్తం 250.00 చ॥గ॥లు లేదా 210.00 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 443లోని గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 774.90 చ॥అ॥లతో భూమి మరియు ఆర్‌సిసి గృహము ఇంటి నెం. 2-106 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బట్టు స్వామి ఖాళీ భూమి, పడమర: 30' రోడ్డు, ఉత్తరం: బట్టు సురేష్ ఇల్లు, దక్షిణం: బట్టు లింగవ్వ ఇల్లు. | | |
| 12 | 1. శ్రీ గజ్జెల బాల లింగం (రుణగ్రహీత), 2. శ్రీమతి గజ్జెల సంతోష (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: 3-23, దాచారం, ఎల్లంతకుంట, ఎల్లంతకుంట, రూరల్, ఎల్లంతకుంట, తెలంగాణ, ఇండియా - 505405 మరియు ఇంకా ఇక్కడ కూడా: 6-245/బి/1, జిల్లెల్ల దాచారం, సెమిఅర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505405. రుణ ఖాతా నెంలు. AP/WGL/SDPH/A000000360. | 13/08/2025 రూ. 11,89,699/- | 10-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్: రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపెల్లి మం॥, జిల్లెల్ల వి/ఓ. వద్ద సర్వే నెం. 618/బిలో 160.08 చ॥గ॥లు లేదా 134.44 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో (ప్లాంత్ ఏరియా: 978 చ॥అ॥లు) ఆర్.సి.సి. గృహము ఇంటి నెం. 6-245/బి/1 యావదాస్తి. టెక్నికల్ రిపోర్ట్ ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: ఎర్ర రాజయ్య ఖాళీ స్థలం, దక్షిణం: 12'-00" దారి, తూర్పు: అమ్మకందారు యొక్క ఖాళీ స్థలం, పడమర: రాఘవాపూర్ నరేష్ ఖాళీ స్థలం. | | |

ప్రదేశం: తెలంగాణ, తేదీ: 11.11.2025 సం/- (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో
# పనిచేయని సర్వర్

**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న క్రయవిక్రయదారులు**



కుత్బుల్లాపూర్, నవంబర్ 10 (నినాదం) : కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వర్ పనిచేయకపోవడంతో డాక్యుమెంట్ రైటర్లను లోపలికి అనుమతించకపోవడం వల్ల క్రయవిక్రయదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాక్యుమెంట్లు ఎక్కడ సమర్పించాలో, ఏ కౌంటర్‌లో పనులు జరుగుతాయి అన్న స్పష్టత లేక ప్రజలు అయోమయానికి గురయ్యారు. సాంకేతిక సమస్యల కారణంగా స్లాట్ బుకింగ్ చేసినవారి సమయం ముగిసి, స్లాట్లు రద్దయ్యాయి. దూర ప్రాంతాల నుండి లక్షల రూపాయలు వెచ్చించి, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకుని వచ్చిన వారు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. "ప్రతి సారి ఇలా వస్తూ పోతూ మాకు ఆర్థిక భారం, సమయ నష్టం జరుగుతోంది" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి" అని క్రయవిక్రయదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కార్యాలయంలో సిబ్బంది తక్కువగా ఉండటంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని వారు అసహనం వ్యక్తం చేశారు. సిబ్బంది సంఖ్యను పెంచకుండా ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లకు తిరిగి పని అనుమతులు (లైసెన్స్) ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే క్రయవిక్రయదారులు తీసుకువచ్చే వాహనాలను నిలుపుకునేందుకు కావలసిన పార్కింగ్ సదుపాయం లేక కార్యాలయం బయట వాహనాలు నిలిపితే ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. రూ. 100 పని కోసం వస్తే రూ. 1,000 చలానా పడుతోంది. ఇది ప్రజలపై అదనపు భారమని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. కార్యాలయంలో సిబ్బంది పెంచాలి, డాక్యుమెంట్ రైటర్లకు లైసెన్స్ ఇస్తే పని సమర్థంగా సాగుతుంది. పార్కింగ్ సదుపాయం అందుబాటులోకి తేవాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

**రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్లో అన్నదానం**

**అన్నదాత సామాజిక కార్యకర్త కొమ్మరాజుల వెంకటేష్**



జవహర్‌నగర్, నవంబర్10 (నినాదం): రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తద్వారా ప్రజలందరూ సుఖ సంతోషాలతో పచ్చని పైరుతో సమృద్ధి పంటలతో వర్ధిల్లుతారని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని అన్నారు.తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం సామాజిక కార్యకర్త కొమ్మరాజుల వెంకటేష్ ఆర్థిక సహకారంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రెండో విడత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అనేకమంది తమ సమస్యలను పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయానికి వస్తు పోతుంటారని అన్నారు. అటువంటి వారి కోసం తమ సంస్థ నుండి ఎంతో కొంత సహకారం అందించాలని "ప్రతి సోమవారం- అన్నదానం " కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రెండో విడత నిర్వహించామని మొదటి విడత కంటే రెండో విడతలో ఎక్కువమందికి అన్నదానం చేసామని మేం నిర్వహించే ప్రతి సోమవారం రైతు అన్నదానం కార్యక్రమానికి వివిధ వర్గాల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. . ఇటువంటి పుణ్య కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహాయం అందిస్తే మరింత ఎక్కువ మందికి తమ సంస్థ నుండి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ముఖ్యంగా ఈరోజు సంస్థ తరఫున నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కొమ్మరాజుల వెంకటేష్ ఆర్థిక సాయం అందించారని వారికి మా సంస్థ తరఫున ధన్యవాదాలు తెలిపారు . అనంతరం సంస్థ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్గనైజేషన్ స్థాపించిన నాటి నుండి ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తూనే ఉంటున్నామని గతంలో కూడా అనేకమార్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వద్ద నిర్వహించే ప్రతి సోమవారం రైతు- అన్నదానం కార్యక్రమానికి విరాళాలు ఇచ్చే దాతలు 9032088236 లో సంప్రదించాలన్నారు. తదనంతరం తెలంగాణ రైతు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. నరేష్ అంబాల మల్లేష్ అంబాల విష్ణు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 10 (నినాదం): అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తు లకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి.వనాజా తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఎం.డి.షజానా భేగం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధర్మారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కె.మల్లయ్య సర్వే నెంబర్ 723 లోని ఎకరం 39 గుంటల భూమి భూ భారతి ఆన్ లైన్ నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు . పెద్దపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన మదన వెంకట రమణమ్మ తన భర్త మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, తనకు ఇప్పటివరకు వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని,వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డి.ఆర్.డి.ఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన శంకరయ్య తన కుమారులు తనను పోషించడం లేదని , తనను ఆదుకోవాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో ధర్మారం కు రాస్తూ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరగాలి**

**గ్రీవెన్స్ పరిష్కారం, ధాన్య సేకరణ, వసతి గృహాల సందర్శన,**

**ఎఫ్రీ చైల్డ్ రీడ్స్, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులపై అధికారులతో కలెక్టర్ అనుదీప్ సమీక్ష**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికా రులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దినపత్రి కలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పిం చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కి సంబం ధించి వివిధ శాఖలకు సంబం ధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారం లోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు మంత్రుల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబం ధించి వివిధ శాఖల నుండి 152 దరఖాస్తులకు గాను, 21 దరఖాస్తు లకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ అన్నారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే నివేదించా లని, పరిష్కారం కాని వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించా లని అన్నారు. సీఎం ప్రజావాణి కి సంబం ధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించా లన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది హాజరు వారం వారం సమీక్ష చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్ లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతంను సమీక్షించాల న్నారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు ను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నది పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానిచో వెంటనే దృష్టికి తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ సందర్శ నలో ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంత మేర రవాణా చేసింది, ఎంత మేర మిల్లర్లు దిగుబడి చేసుకుంది, ఎంతమేర ట్యాబ్ ఎంట్రీ ఎంత మేర జరిగింది పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల తనిఖీకి సంబంధించి చెక్ లిస్ట్ రూపొందించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేయాలని భోజన నాణ్యత ను పరిశీలించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేయాలని, సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఎక్కువగా వున్న మండలాలకు అదనంగా డిప్యూటేషన్ పంపి, వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. 1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించ చదవడానికి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు, యాప్ లో ప్రతి బుధవారం పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మిగిలిన రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించి చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు సంబంధించి జరిగిన నష్టం నివేదికలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డీఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలు
## కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నాం



**మధిర, నవంబర్ 10 (నినాదం):** ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిరమార్కెట్ యార్డు పరిధిలో మూడు మండలాల్లో 40 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుటకు కావలసిన సామాగ్రి ప్యాడీ క్లీనర్, పట్టాలు, కాటాలు, మాయిచర్ (తేమశాతం) మిషన్లు పిఎసిఎస్ సిఈఓ లకు, డ్వాక్రా సంఘాలకు చైర్మన్ బండారు నరసింహారావు, మరియు సెక్రటరీ చంద్రశేఖర్ అందజేశారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధన లక్ష్యంగా
# అధ్యాపకులు పని చేయాలి
**-జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం) :** జూనియర్ కళాశాలలో ఈసారి వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా అధ్యాపకులు పని చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. సోమవారం కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోటగిరి మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వర్ని మోడల్ జూనియర్ కళాశాల, రుద్రూర్ కె. జి. బి. వి. జూనియర్ కళాశాలలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, బోధన, బోధనేతర సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం డిఐఈవో రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ తీర్చి దిద్దే బాధ్యత అధ్యాపకులదేనన్నారు. ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాలలో తరగతుల నిర్వహణ అధ్యాపకుల, సిబ్బంది పనితీరును పర్యవేక్షణ చేశారు. తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. అధ్యాపకులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా విని ప్రయోజకులుగా మారాలని విద్యార్థులకు ఉద్బోధించారు. కళాశాలలో ప్రిన్సిపాల్ లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. అటెండెన్స్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారానే నిర్వహణ చేయాలని అన్నారు. విద్యార్థులకు నవంబర్ నెలలోనే సిలబస్ పూర్తి చేసి ప్రయోగ తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు గమనిస్తూ కళాశాలకు హాజరుకాని విద్యార్థులను రప్పించేందుకు ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు కృషి చేయాలని ఆదేశించారు. రానున్న వార్షిక పరీక్షలకు మంచి ఫలితాలను సాధించేందుకుగాను ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ చదువులో వెనుకబడిన విద్యార్థులు గుర్తించి అందరూ ఉత్తీర్ణులయ్యే విధంగా బోధన కొనసాగించాలని అన్నారు.

## విజయ స్టాక్ పాయింట్ని తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, నవంబర్ 10 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయ పామాయిల్ స్టాక్ పాయిం టును రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనిఖీ చేశారు. సోమవారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని విజయ ఆయిల్ అవుట్‌లెట్ మరియు స్టాక్పా యింట్ ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. పరిశీలన సందర్భంగా ఆయిల్ ఉత్పత్తుల నాణ్యత, ధరలు మరియు వినియోగదారులకు అందిస్తున్న సేవలపై మంత్రి సమీక్షించారు.

## సింగరేణి మెగా జాబ్ మేళను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మణుగూరు నవంబర్ 10 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కాలరీ సంస్థ మేఘ జాబ్ మేళాను పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ నిరుద్యోగ యువతి, యువకులకు గొప్ప జాబ్ మేళాను ప్రవేశపెట్టిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రభావిత గ్రామాల అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతీ యువకులకు ఒక్క గొప్ప సదవకాశాన్ని కల్పించిందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 19 తారీకుఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు భద్రాద్రి స్టేడియం పివి కాలనీ మణుగూరు నందు, హైదరాబాదు, బెంగళూరు వంటి నగరాలకు చెందిన 100కు పైగా కంపెనీల ప్రతినిధులు ఈ జాబు మేళాకు హాజరవుతారని అని పేర్కొన్నారు. ఒక్క మణుగూరు ప్రాంతానికే 4000 మంది పైచిలుకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు తద్వారా కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగ యువతకు 60 వేల మంది నిరుద్యోగి యువకులకు ప్రభుత్వము లేదా ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగం కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ తరపున సింగరేణి సంస్థ చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ జాబు మేళను ఇందిరమ్మ ప్రభుత్వ జాబ్ మేళాగా నామకరణం చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. స్థానికులకే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వము తన మాటను నిలబెట్టుకుంటుందని ఆయన అన్నారు. మరి ముఖ్యంగా పినపాక నియోజకవర్గం లో ఉన్న, రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పించిందని ఆయన పేర్కొన్నారు. ఈ జాబు మేలా ఇంటర్వ్యూలో పాల్గొనే నిరుద్యోగులు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ పోస్ట్ గ్రాడ్వెజ్ విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం) :** వివిధ కారణాలతో అనారో గ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పంపిణీ చేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సీఎం సహాయ నిధి ద్వారా 100 మందికి 26,49,000 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే, వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నాట్లు తెలిపారు. ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికి సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లయ్ చేసుకున్న ప్రతి లబ్దిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా నియోజకవర్గ ప్రజల కోసం కృషి చేస్తానని తెలిపారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగల్లో లక్ష్మి నారాయణ, మాజి కార్పొరేటర్లు న్యాలం రాజు , పంచ రెడ్డి శ్రీధర్, మాస్టర్ శంకర్, కృష్ణ, బట్టు రాఘవేంద్ర పాల్గొన్నారు.

## మోటార్ వెహికిల్ అమెండ్ మెంట్ యాక్టు 2019 అమలు
### ట్రాఫిక్ సిఐ ప్రసాద్ వెల్లడి

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మోటార్ వెహికిల్ అమెండ్ మెంట్ యాక్టు 2019 అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తెలిపారు. ఇది వరకు 1988 మోటార్ వెహికల్ యాక్టు 185 సెక్షన్ ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే మొదటిసారి రూ.2 వేల జరిమానా లేదా ఆరు నెలల వరకు జైలు శిక్ష ఉండేదని ఒక్కోసారి రెండు కూడా అమలు చేసినట్లు తెలిపారు. మొదటిసారి పట్టుబడిన తర్వాత మూడేళ్ళలో మళ్ళీ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే రూ.3 వేల జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించారని కానీ కొత్తగా 2019 మోటార్ వెహికల్ అమెండ్ మెంట్ యాక్టు ప్రకారం కొత్త శిక్షలు అమలవుతాయని తెలిపారు. ఈ యాక్టు ప్రకారం మొదటిసారి పట్టుబడిన రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధిస్తారని, ఒక్కోసారి రెండు కూడా విధించే అవకాశం ఉందన్నారు. కొత్త యాక్టు ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మొదటిసారి తర్వాత మూడేళ్ళలో మరోసారి పట్టుబడితే రూ.15 వేల జరిమానాతో పాటు ఆరు నెలల జైలుశిక్ష విధిస్తారని తెలిపారు. ఒక్కోసారి జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని తెలిపారు.

## డా. అందెశ్రీ మరణం పట్ల సంతాపం తెలిపిన మాజీ మంత్రి వర్యులు: పువ్వాడ




**ఖమ్మం, నవంబర్10(నినాదం):** డాక్టర్ అందె శ్రీ మరణం పట్ల మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలిపారు. ప్రముఖ కవి రచయిత డా. అందెశ్రీ అకాల మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణం పట్ల విచారం తెలుపుతూ అజయ్ కుమార్ తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు వారి మరణం తెలంగాణ సాహితీ లోకానికి, రాష్ట్రానికి తీరని లోటని ఆయన అన్నారు. అందెశ్రీ మరణం వల్ల శోకసముద్రంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. డా. అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.

## భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి



**ఖమ్మం, నవంబర్ 10(నినాదం):** కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ సునీత గారి అత్తగారు మరియు మండల కాంగ్రెస్ నాయకులుబొడ్డుపల్లి లక్ష్మీనారాయణ తల్లి గారైన బొడ్డు సక్కుబాయి గారు (74) ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలిసిన కామేపల్లి మాజీ జెడ్పిటిసి జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి గోవింద్రాల కు చేరుకొని మృతురాలి భౌతికకాయంపై పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇన్నాళ్లు పెద్ద దిక్కుగా ఉన్న ఆ కుటుంబానికి ఆమె లేని లోటు తీర్చలేనిదని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాలోత్ బాబు సింగ్, మాలోత్ సరిరాం నాయక్, మేకపోతుల మహేష్, సోమనబోయిన మల్లికార్జున్, తాజా మాజీ ఎంపీటీసీ గబ్రు నాయక్, బాదావత్ నాగరాజు ,చల్ల మల్లయ్య, రాయబరపు కవి రాజు,ఆలోత్ లక్పతి, వంగూరి శ్రీను,ఇమామ్, మోహన్ వినోద్ రాజేష్, శంకర్ నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు

## క్రీడా సామాగ్రి పంపిణీ



**మధిర, నవంబర్ 10 (నినాదం):** నవంబర్ 12, 13 వ తేదీలలో మధిర టీవీఎం పాఠశాలలో జరగనున్న ఖమ్మం జిల్లా స్థాయి పాఠశాలల వాలీబాల్ క్రీడా పోటీలకు సంబంధించిన వాలీబాల్ పోల్స్, వాలీ బాల్స్ తో పాటు వాలీ బాల్స్ తో పాటు విజేతలకు మెమొంటోలను స్థానిక హై కేర్ హాస్పిటల్స్ కు చెందిన డాక్టర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డిలు సోమవారం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీల్లో ఖమ్మం జిల్లాలోని 21 మండలాల నుండి అండర్- 14, అండర్-17 బాల, బాలికల విభాగాల్లో సుమారు 800 మంది విద్యార్థులు, కొంతమంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని తెలిపారు. హై కేర్ హాస్పిటల్స్ క్రీడాభివృద్ధికి చేసిన సహకారానికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరుహై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సి. హెచ్. శ్రీహరి, మధిర మండల వ్యాయామ ఉపాధ్యాయులు వై. చిన్ని, జి. నరసింహారావు, బి. చైతన్య, వై. కోటారెడ్డి పాల్గొన్నారు.

# క్వింటా మొక్కజొన్న ప్రభుత్వ మద్దతు ధర రూ. 2400

**దళారి వ్యవస్థకు ఎమ్మెల్యే కోరం హెచ్చరిక**



**ఇల్లందు నవంబర్ 10( నినాదం) :** ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ప్రత్యేక మద్దతు ధరను నిర్ణయించిందని ఈ మద్దతు ధరకే అన్నీ రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అనుమతి ఉన్న కొనుగోలు కేంద్ర యజమానులకు సూచించారు. సోమవారం ఇల్లందు మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, మొక్కజొన్న క్వింటా ప్రభుత్వం మద్దతు ధర రూ 2400 నిర్ణయించడం జరిగిందని ఈధరకు రైతులు వారి మొక్కజొన్న ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం క్వింటాకు రూ. 2400 నిర్ణయించినప్పటికీ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన కొందరు సొంతగా రూ 1950 రేటును నిర్ణయించడం సరైన పద్ధతి కాదన్నారు. ఆ కమ్యూనిస్టు పార్టీ సమాజానికి ఏమీ సమాధానం చెబుతారో తెలుపాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర కాదని దళారీ వ్యవస్థను నమ్మి రైతులను మోసం చేసే కొనుగోలు కేంద్ర యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. పార్టీల మనుగడ కోసం కమిషన్ దండుకొని పార్టీ నాయకులు ఎవరైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని రైతులకు మేలు చేసే నాయకత్వం రైతాంగానికి అవసరం కానీ మద్దతు ధరను కాదని వ్యక్తిగతంగా వీరు నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయాలని ఎవరైనా ఒత్తిడి చేస్తేమా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వర్షాలు పూర్తిగా తగ్గాక కొన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి సతీష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బండారి శ్రీను, పిఎసిఎస్ డైరెక్టర్ కిన్నెర నర్సయ్య, మాజీ ఎంపిటీసీ పూనెం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ప్రజావాణిలో
# 14 ఫిర్యాదుల స్వీకరణ
**-పోలీస్ కమీషనర్ సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం) :** పోలీసు ప్రజావాణిలో 16 ఫిర్యాదులు స్వీకరించినట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం సీపీ సాయి చైతన్య ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.

## కళాకారుల వన సమారాధన

**మధిర, నవంబర్ 10 (నినాదం):** ఖమ్మం జిల్లా మధిర మండలం మాటూరుపేట శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో నవంబర్ 23న మధిర మండలం ఆత్కూర్ గ్రామంలోని అబ్బూరి రామకృష్ణ మామిడి తోటలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల స్థాయిలో వన సమారాధన ఏర్పాటు చేసినట్లు శ్రీ సీతారామాంజనేయ కళా పరిషత్ గౌరవాధ్యక్షులు పుతుం బాక శ్రీకృష్ణ ప్రసాద్, అధ్యక్షులు గడ్డం సుబ్బారావు తెలిపారు. సోమవారం బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014న శ్రీ సీతారామాంజనేయ కళా పరిషత్ ను ఏర్పాటు చేసి, అప్పటినుండి నేటి వరకు ప్రతి సంవత్సరం కళాకారులకు మన సమారాధన, నాటక పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. మన సమారాధనకు రెండు జిల్లాల్లో ఉన్న కళాకారులందరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

## అందెశ్రీ మరణం బాధాకరం

**కోదాడ(నినాదం):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవి అందెశ్రీ పాత్ర మరువలేనిదని ఉమ్మడి నల్గొండ జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాయపూడి వెంకట్ నారాయణ పేర్కొన్నారు. కోదాడలోని తన నివాసంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల పక్షాన నిస్వార్థంగా గొంతుక వినిపించిన తెలంగాణ మట్టి మనిషి అందెశ్రీ అని అన్నారు. ఆయన రచించిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం ప్రతి తెలంగాణవాసి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో చైతన్యం రగిలించిన గొప్ప యోధుడని వెంకట్ నారాయణ స్మరించారు. అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటుగా పేర్కొన్నారు.

# బాధితుల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**బాధితుల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 10. (నినాదం)** సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూ ర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదు దారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను పోలీసులు దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## గాయపడ్డ పోలీసు సిబ్బందిని పరామర్శించిన సీపీ



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం) :** బైక్ ప్రమాదంలో గాయపడ్డ పోలీసు సిబ్బందిని పోలీసు కమిషనర్ సాయిచైతన్య సోమవారం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. నగరంలోని సాయినగర్ -2లో ఆదివారం రాత్రి బైక్ పై హోంగార్డ్ అల్లం భూమయ్య ఆయన కూతురు మహిళ కానిస్టేబుల్ అల్లం మాధురిను డ్యూటీ కి తీసుకువెళ్లే సమయంలో ఎదురుగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. దీంతో అల్లం భూమయ్య, ఆయన కూతురి తలకు గాయాలయ్యాయి. వారిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో పరామర్శించారు.

# రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు

**క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం**

**కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు కేంద్రంగా రాష్ట్రం**

**విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం**

**పలు పారిశ్రామిక సంస్థలకు భూ కేటాయింపులు**

**-కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి**



**అమరావతి,నవంబర్10(నినాదం):** రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి విరీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమైంది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో.. సుమారు అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి విరీడియాకు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారుతోందన్నారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు. 5 వేల మంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.విశాఖ జిల్లా కాపులుప్పాడలో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. తిరుపతి, ఓర్వకల్లులో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ఓర్వకల్లులో 50 ఎకరాల కేటాయింపు చేశారు. నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంటు కోసం బిర్లా గ్రూప్‌నకు భూమి కేటాయింపునకు కేబినెట్ ఆమోదించింది.ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్‌కు 100 ఎకరాల కేటాయింపు చేశారు.అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా లిమిటెడ్‌కు 150 ఎకరాల కేటాయింపునకు అనుమతి ఇచ్చింది. కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్కు ఏర్పాటు కానుంది. అనంతపురంలో టీఎంటీ బార్ ప్లాంట్‌కు 300 ఎకరాలకుపైగా కేటాయింపునకు ఆమోదం దక్కింది. రాష్ట్రంలో డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. ప్రతి మండలంలో 20%-%30 వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేవారికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించనుంది. విశాఖలో ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. విశాఖలో రియాల్టీ లిమిటెడ్ ఐటీ పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

# ఎపికి పెట్టుబడులు రాకుండా వైసిపి కుట్రలు

**సిఐఐ సదస్సు జరిగే సమయంలో ర్యాలీలా**

**జగన్ తీరుపై మండిపడ్డ ఎంపి భరత్**



**విశాఖపట్నం,నవంబర్10(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు రావడం వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన అనుచరులకు నచ్చడం లేదని తెలుగుదేశం విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ ఆరోపణలు చేశారు. ఏపీ అభివృద్ధి చెందడం వైసీపీకి ఇష్టం లేదని ధ్వజమెత్తారు. అభివృద్ధి అంటే వైసీపీ నేతలకు తెలియదని ఆక్షేపించారు. ఏపీ విధ్వంసం, నాశనం చేయడంలో వైసీపీ నేతలు పీహెచ్‌డీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు ఎంపీ శ్రీభరత్. ప్రపంచస్థాయి పెట్టుబడుల సదస్సు జరుగుతున్న సమయంలో వైసీపీ ర్యాలీలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఏపీకి మంచి చేయాలని చూస్తే తమ ప్రభుత్వాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. పిల్లల భవిష్యత్తు ముఖ్యమా.. స్వార్థ ప్రయోజనాలు ముఖ్యమా.. అన్నది ప్రజలు ఆలోచించాలని సూచించారు. చట్టం అందరికీ ఒకేలా వర్తిస్తుందని హెచ్చరించారు. వైసీపీ నేతలు ర్యాలీలు చేయాలనుకుంటే మరో సమయంలో చేసుకోవాలని సూచించారు. ర్యాలీల పేరుతో డైవర్ట్ చేద్దామని.. విశాఖకు చెడ్డ పేరు తెద్దామని చూస్తే ప్రభుత్వం తరఫున ముందుకెళ్తామని హెచ్చరించారు. పేదలను పూర్తి పేదరికంలోనే ఉంచాలనేది వైసీపీ సిద్ధాంతమని విమర్శించారు. జగన్ హయాంలో పేదలకు మేలు చేసే పథకాలు తీసేశారని మండిపడ్డారు. పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన సంస్థలను తిరిగి పంపించేశారని ఆక్షేపించారు. వైసీపీ చేసే పనులకు, మాట్లాడే మాటలకు నిబద్ధత లేదని.. అది ప్రజలకు కూడా తెలుసునని చెప్పుకొచ్చారు. సోమవారం విశాఖపట్నంలో ఎంపీ శ్రీభరత్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విశాఖపట్నంలో యూనిటీ మార్చ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 12వ తేదీన వైజాగ్ బీచ్‌రోడ్డులో, 17వ తేదీన గాజువాకలో యూనిటీ మార్చ్ జరుగుతోందని తెలిపారు. అందరినీ భాగస్వామ్యం చేసి పటేల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తామని చెప్పుకొచ్చారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో భాగస్వామ్య సదస్సు జరుగనుందని తెలిపారు. ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినా వైసీపీ నేతల్లో మార్పు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. రుషికొండ ప్యాలస్ కోసం ఖర్చు చేసిన డబ్బులు.. ఉత్తరాంధ్రలో మెడికల్ కాలేజీలకు పెట్టి ఉంటే పూర్తి అయ్యేవని వివరించారు. వైసీపీలో వ్యక్తిగతంగా తప్పులు చేసిన వాళ్లు సమాజంలో చాలా మంది ఉంటారని విమర్శించారు ఎంపీ శ్రీభరత్.ల÷సీపీ నేతలు ఎవరూ తప్పు చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీలో అసభ్యంగా విమర్శించిన నేతలకే నామినేటెడ్ పదవి.. హత్య చేసిన వారికి మంత్రి పదవి ఇచ్చారని సెటైర్లు గుప్పించారు. గంజాయి కేసులో ఉన్నవారిని జైలుకెళ్లి పరామర్శించిన ఘనత జగన్‌కే దక్కుతోందని ఎద్దేవా చేశారు. ప్రపంచస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌ను తీసుకెళ్లే ప్రయత్నం తాము చేస్తున్నామని వివరించారు ఎంపీ శ్రీభరత్. ÷శాఖలో జరిగే సమ్మిట్‌లో 410కి పైగా ఎంఓయూలు, రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు జరుగబోతున్నాయని ఉద్ఘాటించారు. విశాఖ సమ్మిట్ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. పెట్టుబడులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని నొక్కిచెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే మంత్రివర్గం రూ. 9 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. వైజాగ్‌కు రానున్న పరిశ్రమలకు త్వరలోనే శంకుస్థాపనలు ఉంటాయని వివరించారు. పెట్టుబడులని ఆహ్వానించడం.. సాధ్యమైనంత త్వరగా ఆయా కంపెనీల గ్రౌండ్ వర్క్ చేసి.. వాటిని త్వరగా ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

# కార్తీక సోమవారంతో శైవక్షేత్రాల్లో రద్దీ

**పంచారామ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు**

**భక్తులతో కిటకిటలాడిన శైవాలయాలు**



**అమరావతి,నవంబర్10(నినాదం):** కార్తీక మాసం మూడో సోమవారంతో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో ఆ మహాదేవుడిని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. కార్తీక మాసం అంటే పవిత్రమైనది, విశిష్టమైనది అని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసంలో భక్తులు నదుల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. అరటి దొప్పల్లో దీపాలు వెలిగించి నదుల్లో వదులుతుంటారు. శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తుంటారు. హర హర మహాదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో ఆలయాలు మార్మోగుతుంటాయి. ఇక కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా ఏపీలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పంచారామ క్షేత్రం, ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, పాలగిరి (?) క్షేత్రం, శ్రీశైలం ఆలయాలకు భక్తులు పోటెత్తారు. వేకువజామునే పుణ్యస్నానాలు ఆచరించి ఈశ్వరుడిని దర్శించుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని క్షీరా రామలింగేశ్వర స్వామి వారి పంచారామ క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. పవిత్ర కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా వేకువజాము నుంచి స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. విశాఖపట్నంలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పంచారామక్షేత్రాలనుంచే ఆలయంలో మార్మోగింది. తెల్లవారుజామున నుంచే భక్తులు సప్త గోదావరిలో స్నానమాచరించి శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి, స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఉత్తరాంధ్రలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తులు గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించారు.. కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శైవ క్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకినాడ జిల్లాలోని పిఠాపురం పాదగయ పుణ్యక్షేత్రంలో పెద్ద ఎత్తున కార్తీకమాస పూజలు నిర్వహించారు. కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో అరటి దొప్పలపై కార్తీక దీపాలు వెలిగించి పుష్కరిణిలో వదులుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు చేస్తున్నారు. రాజరాజేశ్వరి సమేత ఉమాకుక్కుటేశ్వర స్వామి వారిని, పదవ శక్తిపీఠం పురుహూతిక దేవి అమ్మ వార్లను దర్శించుకునేందుకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీశైలంలో భక్తులు కార్తీకమాసం పూజలు నిర్వహించారు. కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో స్వామి వారి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. వేకువజామున నుంచే పాతాళగంగలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మ ఒడిలో కార్తీక దీపాలను వదులుతూ మొక్కులు తీర్చుకుంటున్నారు. క్యూ కంపార్ట్‌మెంట్‌లలో వేచి ఉన్న భక్తులకు శివసేవకులు పులిహోర, బిస్కెట్లు మంచినీటిని పంపిణీ చేస్తున్నారు. గంగాధర మండపం వద్ద మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

# రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం

**అర్హుల జాబితాను రూపొందించాలి**

**డిప్యూటీ సీఎం పవన్ చర్యలకు సీఎం అభినందన**



**అమరావతి,నవంబర్10(నినాదం):** రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం కల్పించే విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. నివాస స్థలం లేని వారందరి అర్హుల జాబితా రూపొందించి అందరికీ హౌస్ సైట్ల్ దక్కేలా చూడాలన్నారు. సంవత్సరంలోగా నివాస స్థలం లేని వారికి లబ్ధి చేకూరేలా చర్యలు ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకోవాలి ఇన్‌చార్జ్ మంత్రులు చొరవ చూపాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం విషయంలో జాప్యం తగదని అన్నారు. త్వరితగతిన సమస్యల పరిష్కారానికి సరైన విధానం రూపొందించాలని సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం మంత్రివర్గ సమావేశంలో పలు అంశాలపై మంత్రులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో చేపట్టిన (?) అభివృద్ధి పనులపై మంత్రులతో దిశానిర్దేశం చేశారు. వైజాగ్ పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా యువతకు మేలు చేస్తున్నామో తెలియజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. పాఠశాలలో (?) వాళ్లకు ఆసక్తి ఉంటే వాళ్లు ఈ పార్టనర్‌షిప్ సమ్మిట్ చూసే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకోసం మంత్రులు పనిచేయాలన్నారు. పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ఉపరాష్ట్రపతి వస్తున్నారని.. పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా చేయాలని సూచించారు. ఈ సమ్మిట్‌కు ప్రెసిడెంట్, ప్రధాని, వైస్ ప్రెసిడెంట్, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, చాలామంది వస్తున్నారని చెప్పారు. కూటమి ఎమ్మెల్యేలు ఎవరైనా తప్పు చేస్తే.. ఇన్‌ఛార్జి మంత్రులు జోక్యం చేసుకుని సరిచేయాలని దిశానిర్దేశం చేశారు. విషయాన్ని కూటమి ఎమ్మెల్యేలతో మంత్రులే వివరంగా చెప్పాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు ఎజెండాగా... ఇంచార్జ్ మంత్రులు పరిష్కారం చేయాలని ఆదేశించారు. అనంతపురంలో రెవెన్యూ సమస్యలను రెవెన్యూ అధికారులందరూ కూర్చోపెట్టి పరిష్కారం చేశారని గుర్తు చేశారు. అనేక వివాదాలకు సంబంధించి రెండు పార్టీల రాజీ పడేలా చేసినా (?) కొంతమంది ప్రజాప్రతినిధులు ఒప్పుకోవడం లేదన్నారు. మంత్రులు ఈ విషయంలో ఎమ్మెల్యేలకు అవగాహన కల్పించాలన్నారు. ఎర్ర చందనం విషయంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన ఆక్రమణలను తాను హెలికాఫ్టర్ నుంచి వీడియో తీశానని చెప్పారు. త్వరలోనే ఈ వీడియో రిలీజ్ చేస్తానని తెలిపారు. దీంతో పవన్ చొరవను సీఎం చంద్రబాబు అభినందించారు.

# తిరుమల పరకామణి చోరీ కేసు

**దర్యాప్తు ముమ్మరం చేసిన సిఐడి**




**తిరుమల,నవంబర్10(నినాదం):** తిరుమల పరకామణి చోరీ కేసులో అక్రమాలపై సీఐడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. హైకోర్టు ఆదేశాలతో సిఐడి దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికే సిసి టివి ఫుటేజీని పరిశీలించింది. తాజాగా తిరుపతి పద్మావతి అతిథి గృహంలో అధికారుల విచారణ కొనసాగుతోంది. గతంలో తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో పని చేసిన పోలీసులు ఎస్సై లక్ష్మీరెడ్డి, సీఐ జగన్‌మోహన్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తితిదే వీజీవోగా పనిచేసిన గిరిధర్ కూడా విచారణకు వచ్చారు. తిరుమల పరకామణిలో రవికు మార్ అనే వ్యక్తి ఓ మఠం తరఫున పనిచేసేవాడు. ఏళ్లతరబడి గుమస్తాగా ఉంటూ.. విదేశీ కరెన్సీని లెక్కించేవాడు. చాలా కాలంగా విదేశీ కరెన్సీని పక్కదోవ పట్టించారనే ఆరోపణలు అతనిపై ఉన్నాయి. వైకాపా హయాంలో 2023 ఏప్రిల్ 29న విదేశీ కరెన్సీని లెక్కిస్తూ.. అందులో కొన్ని నోట్లను పంచెలో ప్రత్యేకంగా కుట్టించుకున్న అరల్లో దాచుకున్నాడు. అతని కదలికలపై అనుమానం వచ్చి సిబ్బంది తనిఖీ చేయగా పట్టుబడ్డాడు. దీనిపై అప్పటి ఏవీఎస్వో సతీష్‌కుమార్ ఫిర్యాదు చేయడంతో రవికుమార్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఆరోజు అతడు 900 డాలర్లు అపహరించగా, అప్పట్లో వాటి విలువ రూ.72 వేలుగా తేల్చారు. అసలు దొరికింది 112 నోట్లని, రికార్డుల్లో తొమ్మిది నోట్లే చూపించారనే ఆరోపణలు వచ్చాయి. ఇలా చాలాకాలంగా పరకామణిలో చేతివాటం చూపించి కాజేసిన సొమ్ముతో రవికుమార్ రూ.కోట్లకు పడగలెత్తాడని ఆరోపణలున్నాయి. ఇది తెలుసుకున్న వైకాపాలోని కొందరు పెద్దలు లోక్‌అదాలత్‌లో కేసును రాజీ చేయించి, అతడి ఆస్తులను కొట్టేసినట్లు చెబుతున్నారు.

# దేవుడిని అడ్డంపెట్టుకుని నీచ రాజకీయాలు

**-తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో అసత్యాలు**

**-చంద్రబాబు, లోకేశ్ తీరు దారుణమన్న అంబటి**



**అమరావతి,నవంబర్10(నినాదం):** : వైఎస్సార్‌సీపీ నేతలను వేధించడమే ఏకైక అజెండాతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందని వైకాపా నేత, మాజీమతంరి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఏడాది న్నర కాలంలో అనేక నిదర్శనాలున్నాయి. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నీచరాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాలను , దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును ఆ దేవుడు కూడా క్షమించడని అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీపై నిందలు వేయడానికి తన ఎల్లో మీడియాను వాడుకుంటారు. వైఎస్సార్‌సీపీ నేతలపై కక్ష తీర్చుకునేందుకు ముందుగా కొన్ని కథనాలను రాయిస్తారు. ఏదో జరిగిపోతుందనే భావన ప్రజలకు కలిగేలా చేస్తారు. ఆ తర్వాత ఏదో పెద్ద నేరం చేసేశారని నమ్మించడానికి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేస్తారు. చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే ఐపీఎస్ అధికారులతో సిట్ వేసి విచారణ చేయిస్తారు. ఎవరో ఒకరిని తీసుకొచ్చి బలవంతంగా వారితో వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు. బెదిరించి వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు.లేదంటే భౌతికంగా దాడి చేసి చెప్పిస్తారు. బలవంతంగా పేర్లు చెప్పించడం .. వైఎస్సార్‌సీపీ నేతలపై కేసులు పెట్టడమే చంద్రబాబు ప్రభుత్వం పని. దేవుడిని సైతం తన స్వార్థ రాజకీయాలకు వాడుకునే నీచమైన స్థితికి చంద్రబాబు దిగజారిపోయారు. చంద్రబాబు రాజకీయ కక్షలకు తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని అడ్డుపెట్టుకుంటున్నారు.టిటిడిని అడ్డుపెట్టుకుని వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌పై బురదజల్లుతున్నారు. పరమ పవిత్రమైన తిరుపతి లడ్డూని కల్తీ అయ్యిందని చంద్రబాబు దుర్మార్గంగా ప్రచారం చేశారు. జగన్‌పై బురద చల్లడానికే చంద్రబాబు ఇలాంటి తప్పుడు ప్రచారం చేశారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అసత్య ప్రచారం చేశారు.సీబీఐ విచారణ జరిపించాలని మాజీ టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.కోర్టు సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ద్వారా విచారణ చేయించాలని చెప్పింది. దేవుడిని సైతం రాజకీయాలకు వాడుకోవద్దని చంద్రబాబుకు చురకలు అంటించింది. కోర్టుకు వెళ్లినందుకు వైవీ సుబ్బారెడ్డిపై కక్ష తీర్చుకునేందుకు వరుస కథనాలు రాయించారు. చిన్న అప్పన్న అనే వ్యక్తిని జూన్ 6వ తేదీన సిట్ విచారించింది. వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పాలని చిన్న అప్పన్నపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు. ఏపీలో ఏదైనా పెద్ద ఇష్యూ జరగగానే లడ్డూ వ్యవహారాన్ని తెరపైకి తెస్తారు. నెయ్యిలో కల్తీ ఉందని ఇంత వరకూ నిరూపించలేకపోయారు. లడ్డూ ప్రసాదాన్ని ఇప్పటి వరకూ ఎక్కడికీ టెస్టుకు పంపించనే లేదు. కానీ లడ్డూ కల్తీ అయిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చిన్న అప్పన్న 2018 వరకూ వైవి. సుబ్బారెడ్డి వద్ద పీఏగా పనిచేశారు. అంతకంటే ముందు వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వద్ద కూడా పనిచేశారు. చంద్రబాబు టా÷-గ్మ÷ట్ వైవీ సుబ్బారెడ్డి కాబట్టి వేరే నేతల పేర్లు బయటికి రావు. ఇప్పటి మంత్రి పార్థసారథి గతంలో టీటీడీ పర్చేజింగ్ కమిటీలో ఉన్నారు. వైవీ సుబ్బారెడ్డి వైఎస్సార్‌సీపీ నేత కాబట్టి ఆయన్ని టార్గెట్ చేశారు.2014-19 మధ్య చంద్రబాబు హయాంలో నెయ్యి ఖరీదు 276 రూపాయలు మాత్రమే. ఏదో ఒక విధంగా దైవాన్ని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, జగన్‌పై బురదజల్లడమే చంద్రబాబు పని. మా పార్టీ నుంచి ప్రజలను దూరం చేయాలన్నదే చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు, లోకేష్ చేస్తున్నది చాలా నీచమైన రాజకీయం అని విమర్శలు గుప్పించారు. దేవాలయాలను, దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును దేవుడు కూడా క్షమించడు. ఎవరిపై కక్ష తీర్చుకుందాం..ఎవరిని లోపల వేద్దామనేదే చంద్రబాబు ఆలోచన .చంద్రబాబు,లోకేష్ వైఎస్సార్‌సీపీపై కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు.

# మొంథా తుఫాన్ సమయంలో మంత్రుల పర్యవేక్షణ

**కేబినేట్‌లో అభినందించిన సిఎం**



**అమరావతి, నవంబర్ 10(నినాదం):** మొంథా తుఫాను సమయంలో క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసినందుకు మంత్రులను సీఎం చంద్రబాబు అభినందించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం సందర్భంగా వారిని అభినందించారు. ప్రతీ మంత్రి స్వయంగా ప్రాంతాల్లో ఉండి ప్రజలకు వేగంగా సహాయం అందేలా చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. మొంథా తుఫాను సమయంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్లే సహాయక చర్యలు అత్యంత వేగంగా జరిగాయని తెలిపారు సీఎం చంద్రబాబు. ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ, టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంత్రులు, అధికారులు టీం స్పిరిట్‌తో పనిచేయడం ఈ ఫలితాలకు ప్రధాన కారణమని చంద్రబాబు పేర్కొన్నారు. తుఫాను సమయంలో అందరూ ఎలా కష్టపడ్డారో తాను ప్రత్యక్షంగా గమనించినట్టు వెల్లడిరచారు.

# విశాఖ సిఐఐ సదస్సుపై కేబినేట్‌లో చర్చ

**అమరావతి,నవంబర్10(నినాదం):** విశాఖలో ఈనెల 14, 15 తేదీలలో జరిగే 30వ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. పార్టనర్ షిప్ సమ్మిట్‌పై సోమవారం ఏపీ కేబినెట్ సమావేశంలో చర్చించారు. ఈనెల 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం కానుంది. తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు, ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ భారత్ 65 శాతం వృద్ధి రేటును సాధించిన అంశంపై ఓపెనింగ్ ప్లీనరీలో చర్చ జరుగనుంది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో కేంద్రం ప్రభుత్వం నుంచి మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్, అన్నపూర్ణాదేవి, జితేంద్ర సింగ్‌లు హాజరుకానున్నారు.

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | స్వాధీనత తేదీ |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ కోతల అచ్యుతరావు ...రుణగ్రహీత 2. శ్రీమతి నడుకుర్తి దేవుడమ్మ ...సహ రుణగ్రహీత నివాసం: డి.నెం. 3-85, కె కొల్లం, మెయిన్ రోడ్, రూరల్, విజయనగరం, ఆం.ప్ర. -533006. రుణ ఖాతా నెం. AP/VKP/VJNR/A000000222 | 18-07-2025 Rs. 7,67,058/- | 05-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):- ఎస్.ఆర్.ఓ. నెల్లిమర్ల పరిధిలోని విజయనగరం జిల్లా, డెంకాడ మండలం, దేవునికొల్లం గ్రామ రెవెన్యూ మరియు కొత్తకొల్లం గ్రామంలోని సర్వే నెం. 11/22 ద్వారా కవర్ చేయబడి ఉండి డోర్ నెం. 3-85, అస్సెస్‌మెంట్ నెం. 203 గల ఆర్‌సిసి స్లాబ్ ఇంటితో పాటు మొదటి అంతస్తులో 644 చ.అ.లు ప్లింత్ ఏరియా కలిగి ఉండి మరియు 1వ ఐటం- 71.55 చ.గ.లు + 2వ ఐటం- 43 చ.గ.లు + 114.55 చ.గ.ల విస్తీర్ణము గల భూమి యావదాస్తి. ఈ క్రింది విధంగా సరిహద్దులు ఉన్నాయి (రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ దాక్యుమెంట్ నం. 1706/2023 ప్రకారం): మొత్తం స్థలం- 114.55 చ.గ.లు యొక్క సరిహద్దులు: తూర్పు: గొల్లపల్లి ఆదినారాయణ ఖాళీ స్థలం, దక్షిణం: గొల్లపల్లి ఆదినారాయణ మరియు గొల్లపల్లి చిన్న యొక్క ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: సి.సి. రోడ్డు | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్
తేది: 11.11.2025
(అధీకృత అధికారి),
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

అనుబంధము-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ ఇస్మాయిల్ బేగ్ అబ్దుల్ (రుణగ్రహీత), 2. శ్రీమతి అశ్విని కల్లంగి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం: 10-189, బడే సాహెబ్ చెరువు, 10వ వార్డు, ఉయ్యూరు, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521165. రుణ ఖాతా నెంలు. AP/VWD/VJDA/A000000516. | 02.11.2024 రూ. 14,49,810/- | 08-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): షెడ్యూల్ ఎ: కృష్ణా జిల్లా, ఉయ్యూరు ఉప జిల్లా, ఉయ్యూరు మం॥.ఉయ్యూరు నగర పంచాయతీ ఏరియా, ఉయ్యూరు గ్రా॥, ఆర్ఎస్ నెం. 165/4లో 419.3 చ॥గ॥ల విస్తీర్ణం, ఆర్ఎస్ నెం. 164/4,164/5 లలో 43.6 చ॥గ॥లు, మొత్తం 462.9 చ॥గ॥ల విస్తీర్ణముతో "లక్ష్మీ ఇంపీరియల్ అపార్ట్‌మెంట్" లోని డోర్ నెం. 8-63/205 తో కూడిన స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఐటం నెం. 1: ఆర్ఎస్ నెం. 165/4 లోని 419.3 చ॥గ॥ స్థలం సరిహద్దులు: తూర్పు: అవుతు రామి రెడ్డి, కొంతవరకు మొహమ్మద్ ఉస్మాన్‌లకు చెందిన స్థలం మరియు ఇల్లు, మరియు ఎంబిఎస్ చిట్‌ఫండ్ కంపెనీకి చెందిన స్థలం - 167 అడుగులు, దక్షిణం: పెలి సత్యనారాయణకు చెందిన స్థలం మరియు ఇల్లు - 33. 6 అడుగులు, పడమర: పెల్లియ మాణిక్యాల రావుకు చెందిన స్థలం మరియు ఇల్లు - 167 అడుగులు, ఉత్తరం: నూకల లింగ మూర్తికి చెందిన స్థలం - 11.6 అడుగులు. పైన పేర్కొన్న సరిహద్దులలో 419.3 చ॥గ॥లు లేదా 49.32 చ॥మీ॥ల ఖాళీ స్థలం. ఐటం నెం. 2: ఆర్ఎస్ నెం. 164/4, 164/5 లలో 43.6 చ॥గ॥ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి బజారు - 11 అడుగులు, దక్షిణం: బర్కతున్నీసా కు చెందిన ఆస్తి - 35.6 అడుగులు, పడమర: నూకల లింగ మూర్తి కి చెందిన ఆస్తి - 11 అడుగులు, ఉత్తరం: సుధీర్ బిల్డర్స్ & డెవలపర్స్ కు చెందిన ఆస్తి - 36 అడుగులు. "లక్ష్మీ ఇంపీరియల్ అపార్ట్‌మెంట్"లోని ఐటం నెం. 1 మరియు 2ల విస్తీర్ణము 462.9 చ॥గ॥ లు లేదా 386.98 చ॥మీ॥ల స్థలం. షెడ్యూల్ బి: 462.9 చ॥గ॥ల విస్తీర్ణంలో 30 చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఉన్న అవిభాజ్య మరియు పేర్కొనబడని వాటా కలిగిన స్థలం, దానితో పాటు "లక్ష్మీ ఇంపీరియల్" అపార్ట్‌మెంట్ యొక్క రెండవ అంతస్తులో 590 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 110 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 30 చ॥అ॥ల స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక టూ వీలర్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని అనుబంధాలతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కామన్‌ప్యాసేజ్, దక్షిణం: ఫ్లాట్ నెం. 202, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. | | |
| 2 | 1. శ్రీ సునీత గూడూరు (రుణగ్రహీత), 2. శ్రీ శ్రీనివాసు గూడూరు (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నెం. 1-18, గంగన్నగూడెం, దెందులూరు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534450. రుణ ఖాతా నెంలు. AP/VWD/IBPT/A000000116. | 27/02/2025 రూ. 32,54,365/- | 05-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): కృష్ణా జిల్లా, విజయవాడ తూర్పు ఉప జిల్లా, గుణదల ఉప జిల్లా, ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ ఏరియా, ప్రసాదంపాడు గ్రా॥, ఆర్ఎస్. నెం. 58/7 లో 484 చ॥గ॥లు లేదా 403.7 చ॥మీ॥ల స్థలంతో గ్రూప్ హౌస్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెంలు. 28.29 - 106.6 అడుగులు, దక్షిణం: సింగరాచార్యులకు చెందిన ఫ్లాట్ నెం. 33 స్థలం - 75 అడుగులు, పడమర: 30 అడుగులు వెడల్పు పంచాయతీ రోడ్డు - 106.6 అడుగులు, ఉత్తరం: విజయ సాయి ప్లాజాకు చెందిన ఫ్లాట్ నెం. 36 స్థలం - 75 అడుగులు. ఈ సరిహద్దులలో 484 చ॥గ॥లు లేదా 403.7 చ॥మీ॥ల గ్రూప్ హౌస్ స్థలం. షెడ్యూల్ -బి: 484 చ॥గ॥ల స్థలంలో 44 చ॥గ॥లు లేదా 36.78 చ॥మీ॥ల విస్తీర్ణంలో విభజించబడని మరియు పేర్కొనబడని స్థలం వాటా గల శ్రీ వెంకట సాయి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఒక ఫ్లాట్ నెం. 1 లో 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 50 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 150 చ॥అ॥ల బాల్కనీ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియా - 70 చ॥అ॥ల విస్తీర్ణం మరియు అన్ని ఉపకరణాలు డోర్ నెం. 5-114 తో కేటాయించబడిన అసిస్టెంట్ నెం. 1308 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: కామన్ కారిడార్ మరియు మెట్లు, ఉత్తరం: కామన్ కారిడార్ మరియు ఖాళీ ప్రదేశం. | | |
| 3 | 1. శ్రీ గుర్రం వెంకట కోటేశ్వరరావు (రుణగ్రహీత), 2. శ్రీమతి గుర్రం నాగ రత్నం (సహ రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 3-196, ముండ్రువారిపాలెం, ప్రభుత్వ పాఠశాల దగ్గర, రూరల్, వినుకొండ, ఆంధ్రప్రదేశ్ - 522646. రుణ ఖాతా నెంలు. AP/GNT/GNTR/A00000381. | 16/07/2025 రూ. 6,20,025/- | 08-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ ఉప జిల్లా, శావల్యాపురం మం॥, మండ్రువారిపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, సానంపూడి గ్రా॥, గ్రామకంఠంలో 115, 242 చ॥గ॥ల స్థలంతో డోర్ నెం. 3-196 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ముత్తినేని నారాయణ ఆస్తి, పడమర: బొల్లా చిరంజీవి ఆస్తి, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: అమృతపూడి దాసు మరియు ఇతరుల ఆస్తి. | | |
| 4 | 1. శ్రీ రమేష్ పడాల (రుణగ్రహీత), 2. శ్రీ మాధవరావు పడాల (సహ-రుణగ్రహీత), 3. శ్రీమతి రమాదేవి పడాల (సహ-రుణగ్రహీత), అందరి నివాసం: డోర్ నెం: 25-16-304, లక్ష్మి నగర్, పగడాల బాలా, చెన్నా రెడ్డి, వార్డు -39, గుంటూరు - 522004. రుణ ఖాతా నెంలు. AP/VWD/IBPT/A000000019. | 10/07/2025 రూ. 9,16,746/- | 08-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): క్రోసూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా, క్రోసూరు మం॥, దొడ్లేరు గ్రా॥, డోర్ నెం. 4-63 వద్ద ఉన్న 126.0 చ॥గ॥లు లేదా 105.84 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఆర్‌సిసి భవనము 600 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తులోని ఎసిసి 400 చ॥అ॥లతో డి.నెం. 223/జె, అసెస్‌మెంట్ నెం. 863, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పడాల శ్రీనివాస రావ్ ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజారు, పడమర: నిమ్మల వెంకట రావ్ ఆస్తి, ఉత్తరం: తోట వెంకటేశ్వర్లు ఆస్తి. | | |
| 5 | 1. శ్రీ మస్తాన్ రావు కొండపాటూరి (రుణగ్రహీత), 2. శ్రీమతి సుధా కొండపాటూరి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డి.నెం. 2-65, సెల్ టవర్ దగ్గర, కృష్ణ దేవాలయం, అమరావతి రోడ్, లేమల్లే గ్రా॥, అమరావతి మం॥, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522016. రుణ ఖాతా నెంలు. AP/GNT/GNTR/A000000055. | 10/07/2025 రూ. 5,65,019/- | 10-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ కాకుమాను, కాకుమాను మం॥, అప్పాపురం గ్రా॥, అప్పాపురం గ్రామ పంచాయతీ ఏరియా, డోర్ నెం. 2-65, బ్లాక్ నెం. 2, డి.నెం. 326/1 వద్ద 120 చ॥గ॥లు లేదా 100.34 చ॥మీ॥ల విస్తీర్ణముతో భూమి మరియు గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో కూడిన ఆర్.సి.సి. భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: ఆర్‌సిసి 650 చ॥అ॥లు: తూర్పు: పంచాయతీ బజారు - 24 అడుగులు, దక్షిణం: దొంతినేని వెంకటేశ్వర్లు కు చెందిన ఇల్లు - 45 అడుగులు, పడమర: పంచాయతీ బజారు - 24 అడుగులు, ఉత్తరం: పంచాయతీ బజారు - 45 అడుగులు. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 10.11.2025
సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?

సంపాదకీయం

బీహార్ ఎన్నికలు ఓ రకంగా బిజెపికన్నా రాహుల్‌కే ప్రతిష్ఠాత్మకంగా భావించాలి. ఓట్ చోరీ పేరుతో మన ఎన్నికల వ్యవస్థను అప్రతిష్టపాలు చేసిన వ్యక్తిగా రాహుల్ చరిత్రలో నిలిచపోయారు. ఆయన మోడీ పాలన పై చేస్తున్న విమర్శలను సహేతుకంగా తీసుకోవచ్చు. కానీ ఓట్ చోరీ పేరుతో వ్యవస్థను బద్నాం చేస్తూ వచ్చారు. ఆయన అమెరికా వెళ్లి వచ్చినప్పుడల్లా ఏదో అంశం మీద రెచ్చగొడుతూనే ఉన్నారు. పంజాబ్‌లో రైతులను రెచ్చగొడుతూనే వచ్చారు. అధికార లేమితో కాంగ్రెస్ నానాయాగీ చేస్తోందని చెప్పుకోవచ్చు. అలాగే తమ యూపిఏ పాలనలో అక్రమాలపై నోరు మెదపడం లేదు. బీహార్‌లో కాంగ్రెస్ ఎన్నటికీ విజయం సాధించే అవకాశం లేదు. బీహార్‌లో తొలిద ముగిసింది. రెండోదశ మంగళవారం ఎన్నికలు జరుగబోతు న్నాయి. ఈ క్రమంలో తమదే అధికారం అని చెబుతున్న రాహుల్, ఓడిపోతే ఓట్‌చోరీతో మరింత యాగీ చేయాలన్న బలమైన వ్యూహంతో ఉన్నారు. ఇకపోతే ఇప్పటికే 9సార్లు సిఎంగా గెలిచిన నితీశ్ కుమార్‌కు ఓ రకంగా ఇవి చివరి ఎన్నికలని భావించాలి. గెలిస్తే పదోసారి సిఎంగా ప్రమాణం చేస్తారా లేదా అన్నది చూడాలి. 2020 అసెంబ్లీ ఎన్నికలలో జనతాదళ్ ఓట్ల వాటా 15 శాతంగా ఉన్నది. నితీశ్ మళ్లీ అధికారానికి రావడానికి ఇది విశేషంగా తోడ్పడింది. 2005 నుంచి ప్రతి ఎన్నికల్లోను రెండు వర్గాలు నితీశ్‌కు పూర్తి మద్దతునిస్తున్నాయి. మహిళలు, బాగా వెనుకబడిన కులాలవారు నితీశ్‌కు మద్దతునిస్తున్నారు. మహిళా ఓటర్ల శక్తిని జాతీయ రాజకీయ పక్షాలు కనుగొనక ముందే నితీశ్‌కుమార్ మహిళా ఓటర్ల ఆదరాభిమానాలను బాగా చూరగొన్నారు. మృదుభాషిగా పేరున్న నితీశ్ తన ప్రత్యర్థిగా మారిన స్నేహితుడు, పల్లెటూరి మనిషిలా వ్యవహరించే లాలూప్రసాద్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఈ కారణంగానే మహిళా ఓటర్లను నితీశ్ ఆకట్టుకున్నారు. అచంచలమైన కుల సంబంధిత విధేయతలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు నితీశ్ విజయాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 2005లో నితీశ్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు చదువుకుంటున్న బాలికలు అందరికీ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఆనాడు లబ్ధి పొందిన బాలికలు ఇప్పుడు వయోజన ఓటర్లుగా ఉన్నారు. ఆ మహిళా ఓటర్లే నితీశ్ నాయకత్వానికి, అధికార ప్రాభవానికి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పకతప్పదు. ఈ కారణంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నితీశ్‌ను ఎన్డిఏ పక్షాన ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. తనను వ్యతిరేకించిన వారిని క్షమించే అలవాటు లేని మోదీ, ఒకప్పుడు నితీశ్ తనను తీవ్రంగా వ్యతిరేకించారన్న వాస్తవాన్ని పూర్తిగా విస్మరించడం వెనక బీహార్ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించారని చెప్పకతప్పదు. బీహార్‌లో బీజేపీ ఎదుగుదలకు నితీశ్‌తో పొత్తు తప్పనిసరని ప్రధానమంత్రి గ్రహించారు. మరోమారు బీహార్‌లో ఎన్డిఏ విజయం సాధిస్తే.. సమీప భవిష్యత్తులో బిహార్‌లో కూడా ఏక్‌నాథ్ షిండే లాంటి తిరుగుబాటు సంభవించే అవకాశం లేకపోలేదు. అయినా ప్రస్తుతానికి మాత్రం బీజేపీ ఎన్నికల విజయాలకు నితీశ్‌కుమార్ ఆవశ్యకత అమితంగా ఉన్నది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనత పార్టీతో నితీశ్ జతకట్టంలో ఆయన స్వార్థం కూడా ఉంది. నిరంతరాయంగా బీహార్ సిఎంగా నిలిచిపోవాలన్న ఆయన కాంక్షను కాదనలేం. రాజకీయ సౌలభ్యం కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు. అలాగని బీజేపీకి నితీశ్ కుమార్ పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేనేలేవని తొట్టతొలుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందునే బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వయసు మీదపడడంతో నితీశ్ కుమార్ కూడా తప్పని పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉంటూ వస్తున్నారు. అయితే మారుతున్న కలానుగుణంగా బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. తేజస్వి యాదవ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ఇకపోతే బీహార్ ఓటర్ల సవర్ణ రచ్చ కూడా చర్చకు దారితీస్తోంది. ఎంఐఎం కూడా ముస్లిం డామినేట్ ఉన్న ప్రాంతాల్లో బరిలోకి దిగింది. ఈ క్రమంలో బీహార్ ఎన్నికలు ఎవరికి మొగ్గు చూపుతాయి, ప్రజలు ఆలోచన ఏ విధంగా ఉందన్నది కూడా అంతుచిక్కడం లేదు. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు. ఇప్పటికి మొత్తం తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేం దుకు బీజేపీ ప్రయత్నించింది. నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజక వర్గాలలో జయపతాక నెగురవేసింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూపలేదు. నితీశ్ కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకున్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువు నా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. అందుకే బిజెపిని తన దగ్గరే పెట్టుకుని జాగ్రత్తగా ఉంటున్నారు. అయితే ఈసారి ఆయన పదోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తారా లేదా అన్నది చూడాలి. ఈక్రమంలో తేజస్వీ యాదవ్ సిఎం కావడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు కాంగ్రెస్ ఘట్‌బంధన్ కలిసివస్తుందా లేదా అన్నది చూడాలి. అలాగే రాహుల్ ఓట్‌చోరీ ఆరోపణలు ఏమేరకు ఫలితం ఇస్తుందో చూడాలి.

# బీహార్ నాడి ఎవరికి అనుకూలం?

**తేజస్వీ పాచిక పారేనా**
**ప్రశాంత్ కిశోర్ ప్రభావం చూపేనా**
**నేటి పోలింగ్‌తో తీర్పు ఇవ్వనున్న బీహార్ జనతా**






పాట్నా,నవంబర్10(నినాదం): మూడున్నర దశాబ్దాల క్రితం మండల్ ఉద్యమంతో ప్రభవించిన నాయకద్వయం లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్‌ల హవా దగ్గర పడుతోంది. బీహార్‌లోనూ రాజకీయాలు మారుతున్నాయి. లాలూ తనయుడు తేజ్వీ యాదవ్ సైతం రాజకీయాలను ప్రభావితం చేసే దశకు చేరుకున్నారు. ఒకప్పుడు లాలే, నితీశ్‌లు 'బ్రదర్స్ బిహారీ'గా సుప్రసిద్ధమయ్యారు. అయితే పరస్పరం పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్వం ,భిన్నమైన రాజకీయ ఆలోచనలు వారిలో ఉండేవి. తొలి జనప్రియ నాయకుడుగా అధికార అందలాలు ఎక్కిన లాలూప్రసాద్ యాదవ్ అన్నిర కాల గడ్డి కరిచారు. దీంతో భార్య రబ్రీదేవీని గద్దెపై కూచోబెట్టారు. అద్వానీని అరెస్ట్ చేసి ప్రచారంలోకి వచ్చారు. అయితే గడ్డిదాణా కేసుతో పాటు, అనేక కేసుల్లో జైలుజవీవితం గడిపి ప్రస్తుతం వయసుమీద పడడంతో ఇంటికే పరిమితం అయ్యారు. దీంతో ఇప్పుడు శారీరకంగా బలహీనుడుయ్యారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేకపోయారు. పార్టీ బాధ్యతలను పూర్తిగా కుమారుడు తేజస్వి యాదవ్‌కు అప్పగించారు. తేజస్వి నవతరం నాయకుడుగా యువతో మంచి ఫాలోయింగ్ దక్కించుకున్నారు. అయితే తండ్రిలో ఉన్న జన సమ్మోహన శక్తి ఈ యువనేతలో కానరాదు. అనేక ఉచిత పథకాలకు తోడు కాంగ్రెస్ కూటమిలో ఉంటూ అధికార పగ్గాలు అందుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు. 1970 దశకంలో జయప్రకాష్ నారాయణ్ నాయక త్వంలో జరిగిన విద్యార్థి యువజన ఉద్యమం నుంచి పుట్టుకు వచ్చిన నాయకుడు నితీశ్‌కుమార్.ఆయనా ఇప్పుడు వృద్ధాప్య సంబంధిత అనారో గ్యంతో బాధపడుతున్నారు. ఈ ఇద్దరూ ఒకప్పుడు కలిసి రాజకీయాలు చేశారు. తరవాత విడివడి ఎవరి దారి వారు చూసుకున్నారు. ఇకపోతే బిహార్ ప్రజలను ఆకట్టుకోగల సమర్థ నాయకత్వం బిహార్‌లో బీజేపీకి లేదు. దీంతో ఇక్కడ బిజెపి ఒంటరిగా అధికారం దక్కించుకునే పరిస్థితి లేదు. దీంతో నితీశ్ నీడ ఎదుగుతూ వస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ బీహార్‌లో పూర్తిగా తుడిచి పెట్టుకుపో యిందనే చెప్పాలి. ఇప్పుడు ఈ పార్టీ దాదాపు అచేతన స్థితిలో ఉన్నది. ఇక యువ నాయకుడు ప్రశాంత్ కిశోర్ బిహారీలను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. జన్ సురాజ్ పార్టీతో ఈ వ్యూహకర్త ఎలాంటి అలజడి సష్టి స్తారా అన్నది చూడాలి. అయితే కులమే నిర్ణయాత్మక అంశంగా ఉన్న బిహార్ రాజకీయాలలో ఈ యువనేత జయపతాక ఎగురవేయగలడా? సంప్రదాయ అధికార నిర్మాణాలు, సామాజిక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఈ కొత్త నేత బిహార్ సమాజంలో మౌలిక మార్పులు తీసుకువస్తానని వాగ్దానం చేస్తున్నారు.ప్రజా జీవితంలో నైతిక విలువలకు నిబద్ధమైన నేతగా పేరుపొందిన నితీశ్‌కుమార్ ఇప్పుడు తన రాజకీయ మనుగడను కాపాడుకోవడంపైనే దృష్టి పెట్టారు. సైద్ధాంతిక విశ్వాసాల స్థానంలో అవకాశవాద రాజకీయాలు ప్రబలిపోయాయి. బిహార్‌లో సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా ఉన్న నితీశ్ జోలికి ఏ విధంగానూ పోయేందుకు బీజేపీ సాహసించడంలేదు. బహిరంగంగాను, అంతర్గ తంగాను సీనియర్ నాయకుడుగా ఆయన్ని గౌరవి స్తోంది. బిహార్‌లోని బీజేపీ శ్రేణుల్లో పాతకాలం నాటి అగ్రకులాల ఆధిపత్యం ఇప్పటికీ బలీయంగా ఉన్నది. 2015లో బీజేపీ బిహార్ అసెంబ్లీ ఎన్నిక లలో సొంతంగా అన్ని స్థానాలకూ పోటీ చేసింది. మోదీ హవా ఉధృతంగా ఉన్న ఆ కాలంలో కూడా బీజేపీ చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించలేకపో యింది. 2024 సార్వత్రక ఎన్నికలలో సొంతంగా మెజారిటీ సాధించలేకపోవడంతో నితీశ్‌కుమార్‌ను బీజేపీ ఏమీ చేయలేకపోతోంది.సంకీర్ణ రాజకీయ ధర్మాన్ని అనుసరిస్తోంది. తనకు మద్దతు నిచ్చిన ప్రతి పార్టీ పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించడాన్ని బీజేపీ అలవరచుకున్నది. 2029 సార్వత్రిక ఎన్నికలకు ఇంకా వ్యవధి ఉన్నప్పటికీ ప్రస్తుత దశలో నితీశ్‌ను తొలగించడం శ్రేయస్కరం కాదని బీజేపీ భావిస్తోంది. మొత్తంగా ఇప్పుడు త్రిముఖ పోటీ జరుగుతోంది. మంగళవారం తుది దశఎన్నికలు జరుగున్నాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారో..ఎవరినితిరస్కరిస్తారో 14న తేలనుంది.

## అందెశ్రీ గళం మూగబోయినా...!

### 'జయజయహే తెలంగాణ' స్వరానికి మరణం లేదు!

**'జయజయహే తెలంగాణ' అంటూ కొత్త రాష్ట్ర ఆకాంక్షను ఆకాశానికి ఎత్తిన ఆ గొంతు నేడు మూగబోయినా, ఆయన అక్షరానికి, ఆ స్వరానికి మాత్రం మరణం లేదు. కవిత్వం ద్వారా, పాటల ద్వారా సమాజాన్ని ప్రశ్నించిన ఆయన ధిక్కారస్వరం, తరాలు మారినా, పాలకుల తీరు మారినా ఎప్పుడూ ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది.**



**ఉద్యమ గీతం..తెలుగు నేలపై చిరంజీవి కావ్యం**

అందెశ్రీ కవిత్వానికి, పాటలకు తెలంగాణ ఉద్యమంతో విడదీయరాని బంధం ఉంది. ప్రత్యేకించి 'జయజయహే తెలంగాణ' గీతం కేవలం ఒక పాట కాదుబీ అది తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షకు, పోరాట త్యాగాలకు ప్రతీకగా నిలిచిన ఉద్యమ గీతం. ఆయన పాట తెలంగాణ సంస్కృతిని, చరిత్రను, పోరాట పటిమను ప్రతిబింబించింది. ఆ పాటలోనే ఆయన చిరంజీవిగా నిలిచి ఉంటారు.

తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన పదేళ్ల తరువాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చొరవతో ఈ ఉద్యమ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించడం అనేది అందెశ్రీ సాహిత్యానికి దక్కిన అత్యున్నత గౌరవం. ఆ విధంగా, ఆయన గళం శాశ్వతత్వం పొంది, తెలంగాణ చరిత్ర ఉన్నంత కాలం మార్మోగుతూనే ఉంటుంది. ఈ నిర్ణయం ఆయన రచనల ప్రాముఖ్యతను నేటి తరానికి, భావితరాలకు బలంగా చాటి చెబుతుంది.

**స్వార్థంపై ధిక్కార స్వరం**

అందెశ్రీ కేవలం ఉద్యమ కవి మాత్రమే కాదు, సమాజంలోని స్వార్థాన్ని, మానవత్వం లేని మనుష్యుల గురించి నిశితంగా ప్రశ్నించిన కవి. "మాయమైపోతున్నడమ్మా" అంటూ తన పాట ద్వారా నేటి బీరకాయలాంటి మానవ సమాజంలో పెచ్చుపెరిగిన స్వార్థాన్ని, డబ్బు, పదవుల కోసం కళను తాకట్టు పెట్టి దొరలకు ఊడిగం చేసిన కవులు, రచయితలు, కళాకారుల ధోరణిని ఆయన నిస్సంకోచంగా ధిక్కరించారు. పదవుల కోసం కళను, సిద్ధాంతాన్ని పణంగా పెట్టేవారికి వ్యతిరేకంగా ఆయన గళం ఎప్పుడూ ధైర్యాన్ని, చైతన్యాన్ని అందించేది. ఆయన పాట ప్రజలకు గుణపాఠం నేర్పేది, అన్యాయాన్ని ప్రశ్నించే స్ఫూర్తిని నింపేది.

**అందెశ్రీ అక్షరం... నిత్య చైతన్యం**

అందెశ్రీ కవిత్వం కేవలం భావోద్వేగాలను మాత్రమే కాక, సామాజిక, రాజకీయ స్పృహను కూడా మేల్కొలిపింది. ఆయన రచనలలోని పద బంధాలు సాధారణ ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యే రీతిలో ఉండి, వారి హృదయాలను హత్తుకునేవి. దళితులు, బహుజనులు, అణగారిన వర్గాల బాధలు, ఆకాంక్షలు ఆయన సాహిత్యానికి ప్రధాన వస్తువులు. ఈ ప్రజా కవి తన పాటల ద్వారా కేవలం ప్రశ్నించడమే కాకుండా, పాలకులలో బాధ్యతను గుర్తుచేశారు. అందుకే ఆయన గీతాలు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక నిరంతర విమర్శనాస్త్రంగా పనిచేస్తున్నాయి. ఉద్యమ సమయంలో ఆయన పాటలు కార్యకర్తలకు ఆయుధాలుగా మారగా, నేడు అవి పాలకులకు నిరంతరం తమ బాధ్యతను గుర్తుచేసే హెచ్చరిక గంటలుగా మారుతున్నాయి.

**భావితరాలకు నిలిచే ఆదర్శం**

ఆయన కవితా అందెల స్వరానికి మరణం లేదు. ఎందుకంటే ఆయన పాటలు కేవలం వర్తమానం కోసం రాసినవి కావుబీ అవి నాటికి, నేటికి, రేపటికి కూడా సమాజంలో అన్యాయాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాయి. నేటి యువత, కళాకారులు పదవుల వ్యామోహంలో పడకుండా, నిజాయితీగా కళా సేవ చేయాలనే గొప్ప ఆదర్శాన్ని అందెశ్రీ తన జీవితం ద్వారా, సాహిత్య వారసత్వం ద్వారా చూపించారు. పాట రూపంలో ప్రశ్నించే ఆ గొంతుక మూగబోయినా, ఆ పాట మాత్రం సజీవంగా ఉండిపోయింది. ఇది తెలంగాణ కళాకారులకు, రచయితలకు ఎప్పటికీ ప్రేరణగా, చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ఆయన అందించిన సాహిత్య వారసత్వం అజరామరం, అది తెలంగాణ గడ్డపై ఎప్పటికీ మార్మోగుతూనే ఉంటుంది.



**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

## దక్షిణాఫ్రికాలు జి20 సదస్సు బహిష్కరణ

### అమెరికా ప్రకటనపై మండిపడ్డ సౌతాఫ్రికా ప్రభుత్వం



వాషింగ్టన్,నవంబర్10(నినాదం):దక్షిణాఫ్రికాలో నిర్వహించనున్న జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సంచలనంగా మారింది. అమెరికా తరపున ఒక్క అధికారి కూడా జీ20 సదస్సుకు హాజరు కాబోరని ట్రంప్ ప్రకటించడంపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం మండిపడింది. ట్రంప్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చేసిన విమర్శలపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం, పాలక పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'అమెరికా నాయకులు చేసిన ప్రకటనలు పూర్తిగా అవాస్తవాలు. వారిది సామ్రాజ్యవాద జోక్యం. దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష లేదు. వర్ణవివక్ష సృష్టించిన అసమతుల్యతలను పరిష్కరించడానికే దక్షిణాఫ్రికా చట్టాలు పని చేస్తాయి. సామ్రాజ్య వాద సరసాలను మేము సరదాగా తీసుకోము. అమెరికా పాల్గొనకపోయినా సమ్మిట్ కొనసాగుతుంది. ట్రంప్ వాదనలు, కట్టుకథలను మేము తిరస్కరిస్తున్నాము. మా సార్వభౌమాధికారం పట్ల ట్రంప్ యంత్రాంగానికి ఎలాంటి గౌరవమూ లేదు. వారు మమ్మల్ని అమెరికా ఉపదేశం అని భావిస్తున్నారు' అంటూ ఏఎన్‌సీ సెక్రటరీ జనరల్ ఫికిలే ముబాలులా విమర్శించారు. క్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేత జాతి రైతులతో క్రూరంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ట్రంప్ జీ20 శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు (÷ూనీబీబిఠ ం÷బిసతిఇజ ÷ుసబీపూ బబిజీబి।ప।నిబి). నవంబర్ 22-23 తేదీల్లో దక్షిణాఫ్రికా వేదికగా ఈ సదస్సు జరగబోతోంది. ఆఫ్రికానెర్ కమ్యూనిటీ (దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి రైతులు)పై హింస, దాడులు, భూములు, పొలాల స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ట్రంప్ ఆరోపించారు. అలాంటి దేశంలో జీ20 సదస్సు జరగడం అవమానకరమని, ఆ సదస్సుకు అమెరికా తరపు నుంచి ఎవరూ హాజరుకాబోరని ట్రంప్ స్పష్టం చేశారు.

## కేరళలో కూలిన వాటర్ ట్యాంకర్

### ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి చేరిన నీరు
### హఠాత్ పరిణామంతో భయాందోళనలో ప్రజలు



కొచ్చి,నవంబర్10(నినాదం): కేరళ వాటర్ అథారిటీ ఫీడర్ ట్యాంక్ సోమవారం తెల్లవారు జామున ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి నీరు చేరింది. నీటి తాకిడికి పలు ఇళ్లు కూలిపోయాయి. దీంతో అనేక ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీరు ఉధృతంగా రావడంతో పలు ఇళ్ల పైభాగాలు కూలిపోయాయని.. అనేక వాహ నాలు నీటిలో కొట్టుకు పోయాయని అధికారులు పేర్కొన్నారు. కేరళలోని తమ్మనం అనే ప్రాం తంలో ఉన్న కేడబ్ల్యూఏ నీటి ట్యాంక్ కూలడంతో 1.38 కోట్ల లీటర్ల నీరు ఒక్కసారిగా జనావా సాలపై గుమ్మరించి నట్లు పడిపోయింది. తెల్లవారుజామున 2 గంటలకు కేడబ్ల్యూఏ ఫీడర్ పంప్ హౌస్‌లోని వాటర్ ట్యాంక్‌లో కొంత భాగం కూలిపోవడం తో ఈ సంఘటన జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఇళ్లల్లోకి భారీగా నీరు చేరడంతో అనేక ఎలక్ట్రిక్ పరికరాలు, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సమీపంలోని ఆరోగ్య కేంద్రంలోకి నీరు చేరడంతో పెద్ద మొత్తంలో మందులు, వైద్య పరికరాలు పాడైనట్లు అధికారులు తెలిపారు. ఈ ట్యాంక్‌ను 50 ఏళ్ల క్రితం నిర్మించారని.. దీనినుంచి కొచ్చి, త్రిపునితుర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుందని ఎర్నాకుళం ఎమ్మెల్యే వినోద్ వెల్లడించారు. వరద వల్ల ప్రభావితమైన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని కేడబ్ల్యూఏను కోరారు. కొచ్చి, ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు కేడబ్ల్యూఏ అధికారులు తెలిపారు.

## 40 రోజుల పాటు నిలిచిన ప్రభుత్వ కార్యకలాపాలు

### షట్‌డౌన్ నుంచి బయటపడే దశలో అమెరికా




వాషింగ్టన్,నవంబర్10(నినాదం): అమెరికాలో నెలకొన్న ప్రభుత్వ షట్‌డౌన్ మేఘాలు వీడిపోనున్నాయి. దీనికి అనుకూలంగా ఆ దేశ సెనెట్ ఓటింగ్ జరిగింది. కొందరు డెమోక్రాట్లు కూడా అనుకూలంగా ఓటు వేయడంతో 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి.

అమెరికా ప్రభుత్వానికి నిధుల విడుదలకు సంబంధించిన బిల్లులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కాంగ్రెస్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మొదలైన షట్‌డౌన్ ఆదివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం కలగడంతో ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి సెనెటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షట్‌డౌన్ ముగించే దిశగా తొలిఅడుగు పడింది. ట్రంప్, రిపబ్లికన్లు ప్రతిపాదించిన ఓ డీల్‌కు కొందరు డెమోక్రాట్లు సానుకూలంగా స్పందించారు. చివరి నిమిషంలో టెక్సాస్ సెనెటర్ జాన్ కార్నిన్ ఓటుతో తీర్మానానికి అనుకూలంగా 60 ఓట్లు వచ్చాయి. సెనెట్‌లో రిపబ్లికన్ సభ్యుల సంఖ్య53 కాగా.. డెమోక్రాట్ల సంఖ్య 45, ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు. అక్కడ బిల్లు ఆమోదం పొందాలంటే 60 ఓట్లు రావాలి. ఇప్పుడు కనీసం ఎనిమిది మంది డెమోక్రాట్లు మద్దతు ఇచ్చారు. అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981 నుంచి అక్కడి ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు మూతపడగా.. అప్పటికి అదే సుదీర్ఘ షట్‌డౌన్. ట్రంప్ హయాంలో ప్రభుత్వ సేవలు నిలిచిపోవడం ఇది మూడోసారి. ఇప్పుడు తాజా షట్‌డౌన్‌కు తెరపడే దిశగా అడుగులు పడ్డాయి.

# భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే ప్రయోగశాలలే పాఠశాలలు

## నవంబరు 11 న జాతీయ విధ్యా దినోత్సవం సందర్భంగా ..



విద్యా దానం మహా దానం.విద్య లేని వాడు వింత పశువు.చీకటిని పారద్రోలి జ్యోతి వెలిగించేది విద్య మాత్రమే.మనిషి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి విద్య దోహదం చేస్తుంది. భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధులు ,విద్యావేత్త, తత్వవేత్త, మైనారిటీ నాయకుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన గుర్తింపుగా మౌలానా జన్మదినం సందర్భంగా నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం గా భారత ప్రభుత్వం 2008 లో ప్రక టన చేసింది. ఆయన 1947 నుండి 1958 వరకు విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. మౌలానా ఒక సంఘసంస్కర్త, విద్య ద్వారానే దేశాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉన్న నాయకుడు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, మౌలానా సయ్యద్ అబుల్ కలాం గులాం ముహి యుద్దీన్ అహ్మద్ బిన్ ఖైరుద్దేన్ అల్ హుస్సేన్.ఆజాద్ అనే పేర్లతో పిలుస్తారు. నవంబర్ 11,1808లో జన్మించాడు. 11 సంవత్సరాల వయస్సులో తల్లి మరణం తీరనిలోటు.తన 13వ ఏట యువ జులేఖా బేగంతో వివాహం అయింది. అబుల్ కలాం గొప్ప పండితుడు, జర్నలిస్టు, భారత దేశానికి ఆయన చేసిన అతిపెద్ద సహకారం విద్య బహుమతి. అందుకే 1920లో ఉత్తరప్రదేశ్ లోని అలీగడ్ జామియా మిలియా ఇస్లాంమిక్ ఫౌండేషన్ కమిటీకి సభ్యుడిగా ఎన్నికైనాడు. అతి చిన్న వయసు 30 సంవత్సరాల కే భారత జాతీయ కాంగ్రెస్‌కు 1940 నుండి 1945 మధ్య కాలంలో అధ్యక్షుడైనాడు. ప్రారంభంలో తన తండ్రి తన కు గురువు.ఉర్దూలో అనేక కవితలు రాశాడు. 1912లో మౌలానా ముస్లింలలో దేశభక్తిని పెంపొందించుటకు,బ్రిటిష్ ప్రభుత్వ విధానాలపై దాడి చేయుటకు మౌలానా "ఆల్- హిలాల్ "అనే ఉర్దూ వార పత్రికలు ప్రారంభించాడు.

ఆధునిక ఐఐటిలు మౌలానా అబ్దుల్ కలాం ఆలోచనలే,1951లో భారతదేశంలోని మొట్టమొదటి ఐఐటి (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) ఖరగ్‌పూర్‌లో స్థాపించాడు. ఢిల్లీలోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, 1934:లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటుకు ఆయనే బాధ్యత వహించాడు. బెంగళూరులో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సి) ఏర్పాటుకు కృషి చేసాడు. వీటి ఏర్పాటు భారత దేశం సాంకేతిక విద్య మరియు పరిశోధన పురోగతిలో మైలురాయిగా చెప్పవచ్చును 1948 జనవరి 16న ఒక సందర్భంలో ఆయన మాట్లాడుతూ, మనం ఒక్క క్షణం కూడా మర్చిపోకూడదు, కనీసం ప్రాథమిక విద్యను పొందడం ప్రతి వ్యక్తి జన్మహక్కు, అది లేకుండా పౌరుడిగా తమ విధులను నిర్వర్తించలేడు అన్నాడు. దేశాభివృద్ధిలో విద్య పోషించే ప్రాథమిక పాత్ర అని అన్నారు.

అంతేకాకుండా సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వయోజన విద్య, అక్షరాస్యతకు ఉత్సాహం ఇచ్చాడు.అలాగే విద్య మరియు సంస్కృతిని ప్రోత్సహించుటకు సంగీత నాటక అకాడమీ ని 1953లో స్థాపించాడు, 1954లో లలిత కళా అకాడమీ ని స్థాపించాడు.

స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ ను స్థాపించిన ఆయన 14 సంవత్సరాల వయసు వరకు పిల్లలందరికీ ఉచిత మరియు తప్పనిసరి విద్య బాలబాలికలకు అవసరమ ని చాటి చెప్పాడు. మైనారిటీ విద్య బలోపేతానికి విద్యార్థులకు సహాయం రూపంలో అందించుటకు ఫెలోషిప్ లను ప్రవేశపెట్టాడు.

భవిష్యత్తు పౌరులను ఉత్పత్తి చేసే ప్రయోగశాలలే" పాఠశాలులిలిఅన్న ఆయన దేశంలో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కు వన్నె తెచ్చాడు. ఆయన మరణానంతరం 1992 లో భారతదేశ అత్యున్నత పురస్కారమైన ' భారతరత్న బిరుదు ఇవ్వడం జరిగింది.

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా నవంబర్ 11న పాఠశాలలు, కళాశాలల్లో వ్యాస రచన,ర్యాలీలు ,ఉపన్యాస పోటీలు ,సెమినార్లు ,నిర్వహిస్తూ ,స్వతంత్ర భారతంలో విద్యావ్యాప్తికి చేసిన కృషిని స్మరించుకుందాం. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.విద్యాశాఖ మంత్రిగా మౌలానా అన్నట్లుగా విద్య పోషించే స్థాయిలో ఉండాలంటే విద్యారంగం మొత్తం ప్రభుత్వ ఆధీనంలో నే ఉండాలి.విద్య సామాన్యునికి బారం కాకుండా ఉన్నప్పుడే దేశాబి వృద్ధిలో విద్య ప్రముఖ పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చును.విద్యా రంగంలో సమూల మార్పులు రావాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో అధిక నిధులు కేటాయించాలని మనవి.అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రతీ పాఠశాలకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని మనవి.విద్యా రంగంలో, అక్షరాస్యత లోతెలంగాణ రాష్ట్రం ముందజలో నిలపడానికి అందరం కృషి చేద్దాం.

**- కామిడి సతీష్ రెడ్డి,**
**స్కూల్ అసిస్టెంట్ బయాలజీ**
**ములుగు పల్లి ఉన్నత పాఠశాల,**
**భూపాల్ పల్లి జిల్లా 9848445134.**

## కవితలో కాలం పలికిన స్వరం ...అందెశ్రీ

తెలుగు నేలపై తన గొంతుతో, తన గీతాలతో ప్రజల గుండెల్లో నినదించిన పేరు అందెశ్రీ. అసలు పేరు అందె ఎల్లయ్య. విద్యా ప్రక్రియలో అడుగుపెట్టక పోయినా, ప్రజల మనస్సుల్లో పరితుడైన కవి ఆయన. నిరక్షరాస్యుడైనప్పటికీ తన హృదయాన్ని కవిత్వంగా మార్చుకొని, తెలంగాణ భూమి, దాని భాష, దాని మనుషులు, దాని పోరాటాలకు స్వరం ఇచ్చిన అపూర్వ గేయకవి అందెశ్రీ.

1961 జూలై 18న అప్పటి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో ఆయన జన్మించారు. బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా పెరిగారు. చదువు లేకపోవడం ఆయన కవిత్వానికి అడ్డంకి కాలేదు. గొర్రెల కాపరిగా, తాపీ పనికూలీగా జీవనం సాగించిన ఈ కవి, తన అంతరంగంలోని వేదనను, ప్రకృతి పట్ల ప్రేమను, మానవతా విలువలను గీతాలుగా మలచాడు.

నిజామాబాద్ ప్రాంతంలో తాపీ పని చేస్తున్నప్పుడు ఆయన పాటలు విన్న శృంగేరి మఠానికి చెందిన శంకర్ మహారాజ్ ఆయనను చేరదీసి, ఆయన ప్రతిభను వెలికితీశారు. ఆపరిచయమే కవి జీవితాన్ని మలుపుతిప్పింది. అక్షరాలను నేర్చుకోకపోయినా, అక్షరాలకు అర్థం చెప్పిన కవి ఆయన. తన ఆశు కవిత్వం, స్వతంత్ర వాక్యని ర్మాణం, అంతర్భావం ఆయనను ప్రజాకవిగా నిలబెట్టాయి.

తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న రోజుల్లో, అందెశ్రీ గీతాలు ప్రజల్లో ఉత్సాహం నింపాయి. ఆయన గీతం "జయ జయ హే తెలంగాణ జననీ జయకేతనం" తెలంగాణ రాష్ట్ర గీతంగా గుర్తింపు పొందడం చారిత్రక ఘట్టం.ప్రతి విద్యాసంస్థలో, ప్రభుత్వ కార్యాల యంలో ప్రతి రోజు ఉదయాన్నే ఆ గీతం ప్రతిధ్వనించడం ఆయన కవిత్వం ప్రజల్లో పొందిన స్థిరమైన స్థానం యొక్క సాక్ష్యం.

అందెశ్రీ రచనల్లో మట్టి వాసన, మనిషి శ్వాస, భాష సౌందర్యం మిళితమై ఉంటాయి. ఆయన గీతాలు కేవలం వినోదం కోసం కాదు, అవి ప్రజల ఆత్మగీతాలు ౹ చైతన్యరాగాలు. "మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు" అనే గీతం (ఎర్ర సముద్రం సినిమా) సమాజంలో నశిస్తున్న మానవత్వంపై ఆయన ఆవేదనను ప్రతిబింబిస్తుంది. ఈ గీతాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు తెలుగు సిలబస్‌లో చేర్చడం ఆయన కవిత్వానికి లభించిన అంగీకారానికి చిహ్నం.

"పల్లె నీకు వందనములమ్మో", "గలగల గజ్జెల బండి", "కొమ్మ చెక్కితే బొమ్మరా" వంటి పాటలు ఆయన సృజనలోని గ్రామీణ రసాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని ప్రతిఫలిస్తాయి. "జనజాత రలో మన గీతం", "యెల్లిపోతున్నావా తల్లి" వంటి పద్యాలు ఆయన లోని మానవతా కవి స్వభావానికి ఉదాహరణలు.

2006లో వచ్చిన 'గంగ' సినిమాకు ఆయన రాసిన పాటకు నంది పురస్కారం లభించింది. అదే సంవత్సరం నుంచి ఆయన పేరు రాష్ట్ర సరిహద్దులను దాటి ప్రతిధ్వనించింది. ఆయన ప్రతిభను గుర్తించిన కాకతీయ విశ్వవిద్యాలయం 2008లో గౌరవ డాక్టరేట్ అందజేసింది. ఆ తర్వాత అమెరికాలోని అకాడమీ ఆఫ్ యూనివ ర్సల్ గ్లోబల్ పీస్, వాషింగ్టన్ డి.సి. వారిచే ఆయనకు గౌరవ డాక్టరేట్, లోకకవి బిరుదు లభించాయి.

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర విశిష్టమైనది. తెలంగాణ ధూంధాం కార్యక్రమ రూపశిల్పిగా ప్రజల్లో సాంస్కృతిక చైతన్యం రగిలించిన కవి ఆయన. ఆయనే ప్రజా గీతాల రూపంలో ఉద్యమానికి ఊపిరి పోశాడు. 2014లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరును పద్మశ్రీ పురస్కారం కోసం ప్రతిపాదించింది. 2025 జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయనకు రూ. కోటి నగదు పురస్కారం అందజేయడం ఆయన సాహిత్య కృషికి లభించిన గౌరవం.

అందెశ్రీ సాహిత్యం మట్టిలోనుంచి మొలిచినది. అది భాషలో, బతుకులో, బంధాలలో, బతుకు బాటలో దాగి ఉన్న మానవ వేదనను ప్రతిబింబిస్తుంది. కవిత్వం అనేది పుస్తకాలలో ఉండే అక్షరం కాదని, పల్లెలో వినిపించే గళమని ఆయన నిరూపించారు. తన గీతాలతో తెలంగాణ సాంస్కృతిక ఆత్మకు రూపం ఇచ్చిన ఆయనకు, కవి కాకుండా ప్రజా భావజాలానికి ప్రతినిధి అనే విశేషణం సముచితమవుతుంది.

సాహిత్య సృష్టులు ఆయన జీవితం ౹ ఆయన గీతాల్లో జలజీవన వేదన ఉంది, పల్లెల మనసు ఉంది, తెలంగాణ ఆత్మ ఉంది. నవంబర్ 10, 2025న ఆయన పరమపదించినా, ఆయన స్వరం తెలంగాణ మట్టి, గాలి, జలంలో ప్రతిధ్వనిస్తూ ఉంటుంది.

అందెశ్రీ కవిత్వం ౹ తెలంగాణ గళం,
ప్రజల హృదయం.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్... 9440595494

## సోంపు గింజలను అంత

# తేలిగ్గా తీసుకోకండి

### అందించే లాభాలు తెలిస్తే రోజూ తింటారు..!



భోజనం చేసిన అనంతరం కొందరికి సోంపు గింజలను తినే అలవాటు ఉంటుంది. హొటల్స్ లేదా రెస్టారెంట్లలో ఆహారం తిన్నప్పుడు కచ్చితంగా సోంపు గింజలను ఇస్తారు. వాటిని చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే భోజనం చేసిన తరువాత సోంపు గింజలను తినడం వల్ల నోటి దుర్వాసన రాకుండా అడ్డుకోవడమే కాక ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అందుకనే చాలా మంది భోజనం చేసిన తరువాత ఈ గింజలను తింటుంటారు. అయితే వాస్తవానికి సోంపు గింజలు కేవలం ఇవే కాదు, ఇంకా మనకు అనేక లాభాలను అందిస్తాయి. అయితే ఇందుకు గాను సోంపు గింజలను రోజూ తినాల్సి ఉంటుంది. ముఖ్యంగా మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసిన అనంతరం ఒక టీస్పూన్ మోతాదులో సోంపు గింజలను తింటుండాలి. దీని వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయం చేస్తాయి.

**జీర్ణ సమస్యలకు...**

సోంపు గింజలను తినడం వల్ల కేవలం ఆహారం సులభంగా జీర్ణమై అజీర్తి తగ్గడమే కాదు, ఇతర జీర్ణ సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ గింజల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. కనుక వీటిని తింటుంటే జీర్ణాశయంలోని కండరాలు ప్రశాంతంగా మారుతాయి. దీంతో పొట్టలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ ఎప్పటికప్పుడు బయటకు వెళ్తుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపు ఉబ్బరం తగ్గిపోతుంది. సోంపు గింజలను తినడం వల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. ఎంజైమ్‌ల పనితీరు మెరుగు పడుతుంది. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే ఆహారంలో ఉండే పోషకాలను సైతం శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఇక ఈ గింజలను రోజూ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ గింజల్లో సహజసిద్ధమైన యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. కనుక వీటిని రోజూ తింటుంటే జీర్ణాశయం, పేగుల్లో ఉండే కండరాలు బలపడతాయి. దీంతో కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఐబీఎస్) అనే సమస్య తగ్గిపోతుంది.

**గుండె ఆరోగ్యానికి..**

సోంపు గింజలను తినడం వల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. సోంపు గింజల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ గింజలను తింటుంటే శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమ స్థాయిలో ఉంటాయి. దీని వల్ల ద్రవాలు సమతుల్యం అవుతాయి. సోడియం స్థాయిలు తగ్గుతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ గింజల్లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. సోంపు గింజలను తినడం వల్ల పాలిఫినాల్స్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లను సమృద్ధిగా పొందవచ్చు. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

ఈ గింజల్లో విటమిన్ సి కూడా అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. విటమిన్ సి వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని సంరక్షించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. చర్మం పొడిబారకుండా మృదువుగా మారి తేమగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. సోంపు గింజల్లో ఐరన్ అధిక మొత్తంలో లభిస్తుంది. అలాగే కాపర్‌ను కూడా పొందవచ్చు. ఇవి రెండూ ఎర్ర రక్త కణాలు, హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. ఇలా సోంపు గింజలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే రోజూ కచ్చితంగా ఈ గింజలను తినాల్సి ఉంటుంది.

## యుక్త వయస్సులో...

# మోకాళ్ల నొప్పులు

వయస్సు మీద పడుతున్న కొద్దీ శరీరంలో మినరల్స్ శాతం తగ్గుతుంది. ముఖ్యంగా క్యాల్షియం, ఫాస్ఫరస్, మాంగనీస్ వంటి మినరల్స్‌తోపాటు విటమిన్ డి కూడా తగ్గుతుంది. దీంతో సహజంగానే ఎముకలు బలహీనంగా మారుతాయి. దీని ప్రభావం మోకాళ్లలో, కీళ్లలో ముందుగా కనిపిస్తుంది. దీని వల్ల ఆయా భాగాల్లో నొప్పులు వస్తుంటాయి. అయితే వయస్సు మీద పడకపోయినా కొందరికి యుక్త వయస్సులో అయినా సరే పలు ఇతర కారణాల వల్ల మోకాళ్ల నొప్పులు వస్తుంటాయి. అలాగే ఆ ప్రాంతంలో వాపులు కూడా ఉంటాయి. సాధారణంగా మోకాళ్లలో ఉండే పలు రకాల ఎముకలు లేదా నాడులు, కండరాలకు దెబ్బలు తగలడం వల్ల మోకాళ్ల నొప్పులు వస్తుంటాయి. ఈ నొప్పులు అప్పటికప్పుడు రాకపోయినా తరువాత నెమ్మదిగా వచ్చి ఇబ్బందులకు గురి చేస్తాయి. అలాగే ఆస్టియో ఆర్థరైటిస్ లేదా ఆర్థరైటిస్ సమస్య ప్రారంభంలో ఉన్నా, గౌట్ ప్రారంభంలో ఉన్నా, పలు రకాల మందులను దీర్ఘకాలికంగా ఉపయోగిస్తున్నా, శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువ సేపు చేసినా, గంటల తరబడి కూర్చుని ఉన్నా మోకాళ్ల నొప్పులు వస్తుంటాయి. ఈ నొప్పులను తగ్గించేందుకు పలు ఇంటి చిట్కాలు పనిచేస్తాయి. అలాగే పలు రకాల ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది.



**చిట్కాలు..** మోకాళ్ల నొప్పులకు శొంఠి, జీలకర్ర, పుదీనా ఆకుల మిశ్రమం అద్భుతంగా పనిచేస్తుంది. వీటిని 30 గ్రాముల చొప్పున తీసుకోవాలి. మిరియాలను 15 గ్రాముల మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది. అన్నింటినీ కలిపి మెత్తగా నూరి పొడి చేయాలి. దీన్ని పూటకు అర టీస్పూన్ చొప్పున రోజుకు రెండు పూటలా అర కప్పు నీటిలో కలిపి తీసుకోవాలి. ఇలా చేస్తుంటే కీళ్ల నొప్పులు తగ్గిపోతాయి. అలాగే ఈ నొప్పులకు వెల్లుల్లి కూడా బాగానే పనిచేస్తుంది. వెల్లుల్లి రెబ్బలను రెండు తీసుకుని కాస్త దంచి ఒక టీస్పూన్ తేనెతో కలిపి తీసుకోవాలి. వెల్లుల్లి రెబ్బలను దంచి పాలలో వేసి మరిగించి ఆ పాలను కూడా తాగవచ్చు. ఇలా చేస్తున్నా కూడా మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అదేవిధంగా ఆముదం పప్పును తింటుండం వల్ల కూడా మోకాళ్ల నొప్పులు తగ్గిపోతాయి. ఆముదం పప్పును ఒక గింజతో మొదలు పెట్టి రోజుకు ఒక గింజ చొప్పున పెంచుతూ ఏడు రోజుల పాటు తినాలి. తరువాత ఎనిమిదో రోజు నుంచి ఒక్కో గింజను తగ్గించుకుంటూ తినాలి. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

**ఇవి కూడా అవసరమే..**

గసగసాలను నీటిలో నానబెట్టి ఆ నీళ్లను తాగుతున్నా కూడా మోకాళ్ల నొప్పులు తగ్గిపోతాయి. అర టీస్పూన్ శొంఠి పొడి, ఒక టీస్పూన్ నువ్వుల పొడి, అర టీస్పూన్ బెల్లంలను కలిపి ముద్దగా నూరి దాన్ని రోజుకు రెండు సార్లు తీసుకోవాలి.

అర కప్పు శొంఠి కషాయంలో రెండు టీస్పూన్ల ఆముదం కలిపి రెండు పూటలా తీసుకోవాలి. అలాగే లేత మునగ ఆకులను నెయ్యిలో వేయించి తింటున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది. ఈత వేర్లకు చెందిన బెరడును కషాయంగా చేసి తాగుతుండాలి. దీని వల్ల కూడా సమస్య తగ్గుతుంది. మోకాళ్ల నొప్పులు ఉన్నవారు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఇవి మనకు ఎక్కువగా చేపలు, అవిసె గింజలు, చియా విత్తనాలు, వాల్ నట్స్‌లో ఉంటాయి. కనుక ఈ ఆహారాలను తరచూ తినాలి. అలాగే వంటల్లో ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా ఉపయోగించాలి.

**తీసుకోవాల్సిన ఆహారాలు..**

మోకాళ్ల నొప్పులు తగ్గేందుకు గాను యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉండే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గి మోకాళ్లపై భారాన్ని తగ్గించవచ్చు. దీంతో మోకాళ్ల నొప్పులు తగ్గిపోతాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, చెర్రీలు, నారింజ, నిమ్మ, పాలకూర, బ్రోకలీ, క్యాప్సికం, చిలగడదుంపలు వంటి ఆహారాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే పసుపును రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. పసుపు కలిపిన గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. లేదా పసుపును పాలలో కలిపి తాగాలి. పసుపులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. అల్లం కూడా యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక రోజూ అల్లం రసం సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తింటుంటే మోకాళ్ల నొప్పులను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు.

### వెజ్జీస్ ఇన్ చీజ్ గ్రేవీ

**కావలసిన పదార్థాలు:** క్యాలీ ఫ్లవర్:అరకిలో, క్యారట్ : పావు కిలో, బీన్స్: 200 గ్రాములు, బఠాణీలు: అరకప్పు వెన్న/ నువ్వుల నూనె: పెద్ద స్పూను, వెల్లుల్లి రెబ్బలు: అయిదారు, మైదా/ గోధుమ పిండి: టేబుల్ స్పూను, పాలు: మోస్తరు గ్లాసు, పచ్చిమిరపకాయలు: నాలుగు, చీజ్: చిన్న ముక్క, ఉప్పు: తగినంత

**తయారీ విధానం...**

ముందుగా క్యాలీ ఫ్లవర్, క్యారట్, బీన్స్‌లను శుభ్రంగా కడిగి ముక్కలుగా తరుక్కోవాలి. వీటితోపాటు బఠాణీలను కుక్కర్‌లో వేసి కొద్దిగా నీళ్లు పోసి ఉడికించి పక్కకు పెట్టుకోవాలి. పచ్చిమిర్చి, వెల్లుల్లి పాయల్ని కూడా సన్న ముక్కలుగా తరగాలి. కడాయి పొయ్యి మీద ఉంచి ఇష్టాన్ని బట్టి వెన్న లేదా నువ్వుల నూనె వేసి పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్ని రెబ్బల్ని వేయించాలి. అందులోనే కాస్త గోధుమ లేదా మైదా పిండిని వేసి వేయించి, అందులో కొద్ది కొద్దిగా పాలు పోస్తూ కలుపుతూ సాస్‌లాగా తయారు చేయాలి. తర్వాత ఇందాక ఉడికించి పెట్టుకున్న కూరగాయ ముక్కల్ని, బఠాణీల్ని ఇందులో వేసుకొని తగినంత ఉప్పు చల్లుకోవాలి. చీజ్‌ను తురిమి ఈ ముక్కలపైన వేసి బాగా కలుపుకొంటే ఫ్యూజన్ మోడల్ వెజ్జీస్ ఇన్ చీజ్ గ్రేవీ సిద్ధమైనట్లే! దీన్ని చపాతీల్లో లేదా బ్రెడ్‌తో తింటే వారెవ్వా అనేలా ఉంటుంది.

## మార్కెట్




### త్వరలో మరిన్ని గమ్యస్థానాలకు

#### విమానాలను నడుపనున్న ఆకాశ ఎయిర్‌లైన్స్..!

ఆకాశ ఎయిర్ త్వరలో మరికొన్ని దేశీయ, అంతర్జాతీయ రూట్‌లో విమానాలను ప్రారంభించనున్నది. ఈ మేరకు బోయింగ్ నుంచి విమానాలను త్వరగా తీసుకురావాలని ఆశియస్తున్నట్లుగా సీనియర్ ఎయిర్‌లైన్ అధికారి సోమవారం తెలిపారు. ఆకాసా ఎయిర్‌లైన్స్ 2022 ఆగస్టులో తొలిసారిగా కార్యకలాపాలు ప్రారంభించింది. ప్రస్తుతం ఆ కంపెనీకి 30 విమానాలు ఉన్నాయి. 24 దేశీయ, మరో ఆరు అంతర్జాతీయ గమ్యస్థానాలకు విమానాలను నడుపుతుంది. త్వరలోనే ఢిల్లీ నుంచి మరికొన్ని అంతర్జాతీయ విమానాలను ప్రారంభించనున్నట్లు ఆకాశ ఎయిర్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ ప్రవీణ్ అయ్యర్ పేర్కొన్నారు. ఎయిర్‌లైన్ ప్రస్తుతం ఢిల్లీ నుంచి ప్రతిరోజూ 24 విమానాలను నడుపుతోంది. సింగపూర్, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా, వియత్నాం, తాష్కెంట్‌తో సహా వివిధ విదేశీ గమ్యస్థానాలకు విమానాలను నడపాలని ఎయిర్‌లైన్ యోచిస్తుందని అయ్యర్ ఓ బ్రీఫింగ్‌లో చెప్పారు. ఆకాశ ఎయిర్ ప్రస్తుతం ఆరు అంతర్జాతీయ నగరాలకు విమానాలను నడుపుతోంది. ఇందులో దోహా (ఖతార్), జెడ్డా, రియాద్ (సౌదీ అరేబియా), అబుదాబి (యూఏఈ), కువైట్ సిటీ, ఫుకెట్ (థాయిలాండ్) ఉన్నాయి. ఎయిర్‌లైన్ మొత్తం 226 బోయింగ్ 737 మాక్స్ విమానాలను ఆర్డర్ చేసింది. అయితే, డెలివరీలో జాప్యం జరుగుతున్నది. బోయింగ్ ఉత్పత్తిని పెంచుతున్నందున కంపెనీకి వేగంగా విమానాలు వస్తాయని ఆశిస్తున్నట్లుగా అయ్యర్ తెలిపారు. అనుబంధ ఆదాయ వృద్ధిపై సంతోషంగా ఉన్నామని.. లోడ్ ఫ్యాక్టర్, విమాన ఛార్జీల పరంగా ప్రస్తుతం సమతుల్యత ఉందని ఆయన వివరించారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### 319 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో తొలిరోజు లాభాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల మధ్య మార్కెట్లు ఫ్లాట్‌గా మొదలయ్యాయి. అత్యధికంగా హెచ్‌సీఎల్, బజాజ్ ఫైనాన్స్ భారీ లాభాలను నమోదు చేశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,198.20 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఆ తర్వాత మార్కెట్లు కోలుకొని లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 83,197.67 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్టంగా 83,754.49 పాయింట్లు పెరిగింది. చివరకు 319.07 పాయింట్లు పెరిగి 83,535.35 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 82.05 పాయింట్ల లాభంతో 25,574.35 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 6 పైసలు తగ్గి 88.71 వద్ద ముగిసింది. దాదాపు 1,787 షేర్లు పుంజుకోగా.. 2,183 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరగ్గా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం తగ్గింది. మీడియా మినహా, మిగతా అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఐటీ ఇండెక్స్ 1.6 శాతం, ఫార్మా ఇండెక్స్ దాదాపు 1 శాతం, మెటల్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగాయి. నిఫ్టీలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, విప్రో లాభాలను ఆర్జించగా.. ట్రెంట్, అపోలో హాస్పిటల్స్, మ్యాక్స్ హెల్త్‌కేర్, పవర్ గ్రిడ్, టాటా కన్స్యూమర్ నష్టపోయాయి. యూఎస్ సెనేట్ షట్‌డౌన్‌ను ముగించాలని నిర్ణయించిన తర్వాత సోమవారం యూరప్, ఆసియా మార్కెట్లు లాభపడ్డాయి. ఆదివారం ఆలస్యంగా జరిగిన ఓటింగ్‌లో ఫెడరల్ ప్రభుత్వానికి నిధులు సమకూర్చడానికి రాజీ బిల్లును ఆమోదించే ప్రక్రియను సెనేట్ ప్రారంభించింది. అయితే, డెమొక్రాట్లు అభ్యంతరం వ్యక్తం చేసి ప్రక్రియను ఆలస్యం చేస్తే తుది ఆమోదం చాలా రోజులు పట్టే అవకాశం ఉంది. డిసెంబర్ మధ్య నాటికి గడువు ముగిసే ఆరోగ్య సంరక్షణ పన్ను క్రెడిట్‌ను పొడిగించడంపై సెనేట్ ఓటు వేసే అవకాశం ఉంది. సుదీర్ఘంగా కొనసాగుతున్న షట్‌డౌన్ ముగిసిపోతుందన్న అంచనాల మధ్య ఎస్అండ్‌పీ500 అంచనాను 0.7 శాతం పెంచాయి. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ అంచనా 0.1 శాతం పెరిగింది. జర్మనీ డాక్స్ 1.4 శాతం పెరిగి 23,891.71 చేరగా.. పారిస్ సీఏసీ 40 0.9 శాతం పెరిగి 8,024.23.. బ్రిటన్ ఎఫ్‌టీఎస్ఈ-100 0.5 శాతం పెరిగి 9,729.77కి చేరుకుంది.

### డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడులు పెట్టొద్దు

#### ప్రజలను హెచ్చరించిన సెబీ

రికార్డు స్థాయికి చేరుకున్న ధరల కారణంగా బంగారంపై పెట్టుబడుల కోసం చాలా మంది ఇటీవల కాలంలో డిజిటల్ గోల్డ్ వైపు మళ్లుతున్నారు. ఇంటినుంచే కొనుగోలుకు అవకాశాలు ఉండటంతో ఈ తరహా కొనుగోళ్లకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన మార్కెట్ నియంత్రణ మండలి సెబీ.. డిజిటల్ గోల్డ్ లేదా ఈ-గోల్డ్‌లో పెట్టుబడులు పెట్టేవారిని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో లభించే గోల్డ్ ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వీటి పెట్టుబడులకు దూరంగా ఉండాలని మదుపరులకు సూచించింది. దీనివల్ల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందటూ ఒక హెచ్చరికను జారీ చేసింది. కొన్ని డిజిటల్, ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్ పెట్టుబడిదారులు డిజిటల్ గోల్డ్ ప్రొడక్ట్‌లను అందిస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. భౌతిక బంగారంలో పెట్టుబడికి ప్రత్యామ్నాయంగా డిజిటల్ గోల్డ్ ఇటీవలకాలంలో భారీగా ప్రాచుర్యం పొందింది. అటువంటి డిజిటల్ గోల్డ్ ఉత్పత్తులు సెబీ నియంత్రణ పరిధిలోకి రావు. ప్రస్తుత చట్టాల ప్రకారం అవి సెక్యూరిటీలు గానీ, కమోడిటీ డెరివేటివ్‌లు కావు కాబట్టి వాటికి సెబీ నియంత్రణ వర్తించదు. అవి పూర్తిగా సెబీ వెలుపల పనిచేస్తాయి. అలాంటి ఉత్పత్తులకు సెక్యూరిటీల మార్కెట్ పరిధిలోని పెట్టుబడిదారుల రక్షణ విధానాలు ఏవి వర్తించవని పేర్కొంది. డిజిటల్ గోల్డ్‌లో కౌంటర్‌పార్టీ, ఆపరేషనల్ రిస్కుల నుంచి ప్రమాదం పొంచివుంటాయని హెచ్చరించారు. సదరు ప్లాట్‌ఫాం తిరిగి డబ్బు చెల్లించలేకపోవడం, నిర్వహణ పరమైన ఇబ్బందులకు ఆస్కారం ఉంటుందని హెచ్చరించింది.

### మునుపెన్నడు లేనంతగా.. రికార్డుస్థాయిలో వాహన విక్రయాలు


**పండుగ సీజన్‌లో 52 లక్షల యూనిట్ల అమ్మకాలు**

వాహన అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోయాయి. ఈ పండుగ సీజన్‌లో మునుపెన్నడు లేనంతగా 52 లక్షల యూనిట్ల వాహనాలు అమ్ముడయ్యాయి. 42 రోజుల పాటు సాగిన పండుగ సీజన్‌లో దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో వాహనాలు అమ్ముడయ్యాయయని దేశీయ ఆటోమొబైల్ తయారీదారుల సంఘం ఫాడా తాజాగా వెల్లడించింది. వీటిలో ప్యాసింజర్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు అత్యధికంగా ఉన్నాయని తెలిపింది. జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతోపాటు ఆదాయ పన్నులో సంస్కరణలు తీసుకురావడంతో వాహన అమ్మకాలు భారీగా పుంజుకోవడానికి దోహదం చేశాయని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. ఈసారి పండుగ సీజన్‌లో 52,38,401 యూనిట్ల వాహనాలు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో అమ్ముడైన 43,25,632 యూనిట్లతో పోలిస్తే 21 శాతం వృద్ధిని సాధించింది. వీటిలో 7,66,918 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలు అమ్ముడవగా,

అలాగే 40,52,503 యూనిట్ల ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండటం, నిధుల లభ్యత అధికంగా ఉండటం, జీఎస్టీతో వాహన ధరలు దిగిరానుండటం అమ్మకాలు పెరగడానికి ప్రధాన కారణమని విఘ్నేశ్వర్ అన్నారు.

### ఇక బహ్రెయిన్‌లోనూ యూపీఐ సేవలు

భారత్-బహ్రెయిన్ మధ్య రియల్ టైమ్ క్రాస్ బోర్డర్ లావాదేవీలను సులభతరం చేయడానికి ఆ దేశానికి చెందిన ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ వెనెఫిట్‌తో భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నట్లుగా నేషనల్ పేమెంట్ లిమిటెడ్ సోమవారం ప్రకటించింది. దాంతో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవలు బహ్రెయిన్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్‌తో ముఖ్యంగా ఫారిప్లస్ సేవతో అనుసంధానించనున్నట్లు తెలిపింది. ఇది రెండు దేశాల్లోని వినియోగదారులు తక్షణం డబ్బు పంపించడంతో పాటు స్వీకరించడం వీలవుతుంది. ఫారీప్లస్ అనేది బహ్రెయిన్‌లో దాదాపు రియల్ టైమ్ బ్యాంక్ టు బ్యాంక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ సేవలు అందిస్తుంది. ఇది దేశంలోని ఎలక్ట్రానిక్




ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్‌లో భాగం. ఈ భాగస్వామ్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ బహ్రెయిన్ మార్గదర్శకత్వంలో జరిగింది. రెండు దేశాల మధ్య క్రాస్-బోర్డర్ చెల్లింపు కనెక్టివిటీని బలోపేతం చేయడంలో ఈ సహకారం ఓ కీలకమైన అడుగుగా పరిగణిస్తున్నారు. రెండు దేశాల నివాసితులకు వేగవంతమైన, సమర్థవంతమైన, సరసమైన చెల్లింపులను సులభతరం చేస్తుందని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. డిజిటల్ ఆర్థిక సేవలు ప్రోత్సహించేందుకు, అంతర్జాతీయ లావాదేవీ వ్యవస్థలను ఆధునీకరించడానికి ఈ చర్య ఒక ఉమ్మడి దృష్టిని ప్రతిబింబిస్తుంది. యూపీఐ, ఫారిం సర్వీస్ ఏకీకరణ భారతదేశం, బహ్రెయిన్ మధ్య వ్యూహాత్మక చెల్లింపుల కారిడార్‌ను ఏర్పాటు చేస్తుందని.. ఇది దేశ మొత్తం జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న బహ్రెయిన్‌లో నివసిస్తున్న భారతీయులకు డబ్బు పంపడం, స్వీకరించడాన్ని సులభతరం, సురక్షితంగా చేస్తుందని పేర్కొన్నాయి.

# మొబైల్ రీచార్జీలకు రెక్కలు!

మొబైల్ వినియోగదారులకు మళ్లీ షాకివ్వబోతున్నాయి టెలికాం సంస్థలు. ఇప్పడికే మొబైల్ చార్జీలను పెంచి కస్టమర్ల జేబులకు చిల్లులు పెట్టిన సంస్థలు తాజాగా మరోసారి రీచార్జీలను పెంచడానికి సిద్ధమవుతున్నాయి. ఏడాది క్రితం 23 శాతం వరకు చార్జీలను వడ్డించిన సంస్థలు మళ్లీ ఈ స్థాయిలో పెంచడానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తున్నది.

వచ్చే నెల 1 నుంచి తమ మొబైల్ రీచార్జి ప్లాన్ల ధరలను 10-12 శాతం వరకు పెంచేయోచనలో ఉన్నట్టు తెలుస్తున్నది. దేశీయ టెలికాం దిగ్గజాలైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాయి. దీంతో ప్రీ-పెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్లు మరింత భారం కాబోతున్నాయి. నిర్వహణ ఖర్చులు సాకుగా చూపెడుతూ టెలికాం టారిఫ్‌లను భారీగా పెంచిన సంస్థలు.. ఈసారి కూడా ఇదే సాకుగా చూపెడుతు, అలాగే 5జీ సేవలు అందించడానికి భారీగా నిధులు ఖర్చు చేయాల్సి వస్తున్నదని, దీంతో సంస్థలపై పడుతున్న భారాన్ని తగ్గించుకోవడానికి టారిఫ్‌లను పెంచకతప్పడం లేదని టెలికాం ఇండస్ట్రీ వర్గాలు సూచనప్రాయంగా చెబుతున్నారు. అన్ని సంస్థలు ఇప్పటికే 4జీ సేవలను అందిస్తుం దగా, వీటిలో కొన్ని సంస్థలు 5జీ సేవలను కూడా స్టార్ట్ చేశాయి. 5జీ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి నూతన టవర్లు, అలాగే స్పెక్ట్రం కొనుగోలు చేయడానికి వేలాది కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తున్నదని కంపెనీల వాదన.

ఇదే సమయంలో రోజురోజుకు నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయని, దీంతో చార్జీలు పెంచాల్సి రావచ్చునని విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఈసారి మాత్రం అన్ని ప్లాన్లను ధరలు పెంచకపోవచ్చని, కేవలం ప్రారంభ, మధ్య, గరిష్ఠ స్థాయి ప్లాన్లను వడ్డించే అవకాశాలు మెండుగావున్నాయి. జూలై 2024లో టెలికాం సంస్థలు తమ టారిఫ్‌లను 11 శాతం నుంచి 23 శాతం వరకు పెంచిన విషయం తెలిసిందే.

**డాటా వినియోగంలో టాప్**

దేశవ్యాప్తంగా మొబైల్ డాటా వినియోగం భారీగా పుంజుకుంటున్నది. సరాసరిగా భారత్‌లో ఒక్కో వినియోగదారుడు నెలకు 27 జీబీల నుంచి 35 జీబీల వరకు డాటాను వినియోగిస్తున్నారు. డాటా వినియోగం విస్తృతమవుతుండటంతో టెలికాం సంస్థలు వీరికి నాణ్యమైన సర్వీసులు అందించడానికి భారీగా టవర్లను నెలకొల్పుతున్నాయి.

# ప్రజల అర్జీలు పట్ల అధికారులే జవాబుదారులు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్**

**ప్రజావాణిలో 109 దరకాస్తులు, స్వీకరించిన కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి ,నవంబర్10, (నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ లతో కలిసి, 109 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎంతో నమ్మకంతో మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులు కావలెను..



**వికారాబాద్, నవంబర్ 10(నినాదం):** సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల బూరుగుపల్లి, వికారాబాద్ యందు పనిచేయుటకు అధ్యాపకులు కావాలని ప్రిన్సిపాల్ సి హెచ్ ఉషాకిరణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు జంతుశాస్త్రం, రసాయన శాస్త్రం, పి ఈ టి, సబ్జెక్ట్ లలో జూనియర్ అధ్యాపకుల ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ఆంగ్ల భోధించుటకు దరఖాస్తులు కోరుతు న్నట్లు చెప్పారు. జంతు శాస్త్రం, రసాయన శాస్త్రం భోదించుటకు ఎమ్మెసి బీ ఈ డి,బి పేడ్ అర్హత కలిగి ఉండాలన్నారు. ఈ నెల 13 న ఇంటర్వ్యూ, డెమోన్ నిర్వహించనున్నట్లు చెప్పా రు. మరింత సమాచారం కోసం 6301013028,7981718918 నెంబర్లలో సంప్రధించాలని ఆమె సూచించారు.

# తడి..పొడి చెత్తను వేరు చేయాలి

**కమిషనర్ ప్రదీప్ కుమార్**



**రాజేంద్రనగర్, నవంబర్ 10 (నినాదం) :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ బండ్లలో వేయాలని మణికొండ కమిషనర్ ప్రదీప్ కుమార్ సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. తడి,పొడి చెత్తను, భాగాలుగా విడదీసి చెత్త ఆటలో వెయ్యాలని కమిషనర్ మున్సిపాలిటీ ప్రజలకు సూచించారు. తడి చెత్త తో సేంద్రీయ ఎరువుగా మనమే మార్చుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ జవహర్ నగర్ లో ఎక్కువ చెత్త సేకరణలో భాగంగా అధిక మొత్తంలో తడి పొడి కలిపి వస్తుండడంతో జిహెచ్ఎంసి అధికారులు చెత్త సేకరణలను పూర్తిగా నిలిపివేశారన్నారు. దీంతో మున్సిపాలిటీ ప్రజలకు, అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులకు, కమ్యూనిటీ అసోసియేషన్ వారికి తడి,పొడి చెత్తను వేరుచేసి తరలించే ఆటోలోకి వేయాలని అన్నారు. తడి చెత్త వంటగది వ్యర్థాలు, కూరగాయల తొక్కలు ,మిగిలిపోయిన ఆహారము, పూలవ్యర్థాలు. పొడి చెత్త కాగితము ప్లాస్టిక్స్ సీసాలు కార్డుబోర్డు పాత పుస్తకాలు ప్యాకేజింగ్ మెటీరియల్స్ బ్యాటరీలు మొబైల్స్ చార్జర్లు లను వేరు చేసి ఆటోలోవేయాలని కమిషనర్ తెలిపారు.

## 17న మల్లుపల్లిలో అమరుల

# స్మారక స్థూప నిర్మాణ కార్యక్రమం



**సిద్దిపేట(నినాదం):** ఉమ్మడి మెదక్ జిల్లా అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 17న మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న అమరుల స్మారక స్థూపం నిర్మాణ కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాస్వామి కవాదులు, విద్యార్థి సంఘాలు, ఉద్యమకారులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జిల్లా స్మారక కమిటీ పిలుపునిచ్చింది. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా కన్వీనర్ శివరాజు, కో కన్వీనర్ మేకల రాములు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై పోరాడి ప్రాణాలు అర్పించిన కామ్రేడ్ సంజీవ్, జాన్సన్, అప్సర్, కనకయ్య లాంటి అమరుల త్యాగాలను నేటి తరం ఎలిగెత్తి చాటాలి. బీడీ కార్మికులు, రైతులు, విద్యార్థులు, మహిళలు, సారా వ్యతిరేక ఉద్యమాలు, సబ్బండ వర్గాల హక్కుల కోసం వీరు చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. ఈ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మనం దరి సామాజిక బాధ్యత" అని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రజల కష్టాలు, పేదరికం, దోపిడీ, అణచివేత పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజా ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిన వీరి త్యాగాలను స్మరించుకుంటూ స్మారక స్థూప నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొని నివాళులు అర్పించాలని కమి టీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ తిరుపతి రెడ్డి, షాదుల్లా, శారద, పృథ్వీరాజ్, అజయ్ కుమార్, ఎల్లం, సాయికుమార్, యాదగిరి తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కృషి, పట్టుదల ఉంటే మనిషి కలలు సహకారం చేసుకోవచ్చు

**అసాధ్యాలను సుసాధ్యం చేయవచ్చని నిరూపించిన బౌరంపేట యువకుడు.**

**ఐరన్ మ్యాన్ 70.3 మైళ్ళ పోటీలో ప్రతిభ చూపిన తులసి రెడ్డి**




**కుత్బుల్లాపూర్, నవంబర్ 10 (నినాదం) :** భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచంలోని దశదిశలా చాటే సాహసోపేతమైన కార్యాలు సాధించే యువత దేశానికి వెన్నెముక లాంటి వారని నిరూపించుకున్నారు. అలాంటి యువత తలచుకుంటే సాధించలేనిది ఏది లేదని నిరూపిస్తూ, అంచెలంచెలుగా ప్రపంచంలో ఉన్న, అన్ని శిఖరాలను ఒక్కొక్కటిగా అధిరోహిస్తూ దేశానికే గర్వకారణం గా నిలిచాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ కి చెందిన మన భౌరంపేట్ గ్రామ యువకుడు తులసి రెడ్డి. ఆయన యువతకు ఆదర్శంగా నిలిచి, ఒక్కో మెట్టు ఎదుగుతూ అనేక పర్వత శిఖరాలను అధిరోహిస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ, భౌరంపేట్ గ్రామ యువకుడు పల్పునూరి తులసిరెడ్డి ఈ నెల గోవా లో జరిగిన ఐరన్ మాన్ 70.3 మైళ్ళ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 113 కిలోమీటర్ల దూరం ఉండే ఈ పోటీ మూడు విభాగాలుగా నిర్వహించబడుతుంది. అందులో 1.9 కి.మీ. సముద్రంలో ఈత ద్వారా, 90 కి.మీ. సైక్లింగ్ చేస్తూ తరువాత 21.1 కి.మీ. హాఫ్ మారథాన్ పరుగు ద్వారా ఒకేరోజు వరుసగా విరామం లేకుండా చేరుకోవాలి.ఇంత కఠినమైన పోటీని కేవలం 7గంటల 30 నిమిషాల్లో చేరుకొని మన నియోజకవర్గానికే కాదు మన భౌరంపేట్ గ్రామానికి గొప్ప పేరు తీసుకురావడం గర్వకారణం. ఇంత గొప్ప పోటీలో పాల్గొని ప్రతిభ చూపాలి అంటే ప్రతిరోజు అధునాతన నైపుణ్యంతో కూడిన శిక్షణ, సమయపాలన, పట్టుదల, క్రమశిక్షణ, ఆహార నియమాలు పాటిస్తూ ఇంతటి మైలురాయి చేరుకున్న తులసిరెడ్డి కి కుటుంబసభ్యులు, గ్రామస్థులు, మిత్రులు అభినందనలు తెలిపుతున్నారు.

# తులం బంగారం ఇస్తామన్న హామీ నెరవేర్చాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, నవంబర్ 10 (నినాదం)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన తులం బంగారం హామీని నెరవేర్చాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్‌గిరి ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిర్వహించిన కళ్యాణ లక్ష్మీ.షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్ పథకాలు లక్షలాది పేద కుటుంబాలకు ఆశీర్వాదంగా నిలిచాయని గుర్తు చేశారు. ఈ పథకాలు సామాజిక న్యాయం, ఆర్థిక సహాయం, స్త్రీ సాధికారతకు ప్రతీకలని తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను కొనసాగిస్తున్న నేపథ్యంలో, "లబ్ధిదారులకు చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తానన్న హామీ నీ నెరవేర్చాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనంతలక్ష్మి, మల్కాజ్‌గిరి మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, గౌతమ్‌నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, అమీనుద్దీన్, శివ గౌడ్, చిందం శ్రీనివాస్, శంకర్ రావు, శ్రీనివాస్, హేమంత్ పటేల్, శోభ, ఉస్మాన్, మారుతి ప్రసాద్, రాజు, జనార్ధన్ , వెంకటేష్, శ్రీనివాస్, ఉమాపతి, స్థానిక ప్రజలు టిఆర్ఎస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## మరకత గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు



**అల్వాల్, నవంబర్ 10 (నినాదం) :** కానాజీ గూడా డైరీ ఫామ్ రోడ్డులో వెలిసినమరకత లక్ష్మీ గణపతి దేవాలయం లో ఆది శంకరాచార్య అర్చిత స్ఫటిక లింగానికి రుద్రాభిషేకం గావించిన ఆలయ నిర్వహకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. తదనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కార్తీక మాసం ప్రత్యేక పూజలు



**అల్వాల్, నవంబర్10 (నినాదం):** కార్తీక మాసం మూడో సోమవారం పలు శివాలయంలో శివునికి రుద్రాభిషేకాలు అభిషేకాలు కార్తీక దీపారాధన చేసిన భక్తులు. వెంకటాపురం లోని శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించిన భక్తులు

## భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట



**కీసర, నవంబర్ 10, (నినాదం):** మేడ్చల్ జిల్లా, కీసర చర్లపల్లి లక్ష్మీ నగర్ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ దేవాలయానికి విచ్చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. నాగారం మున్సిపాలిటీ బిజెపి నాయకులు, కార్యకర్తలు దేవాలయం వద్దకు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి సురేష్, జంగారెడ్డి, కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# వికలాంగుల కాలనీకి బస్సు సౌకర్యం కల్పించండి

**జేఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పణ**

**జేఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్**




**జవహర్ నగర్, నవంబర్ 10 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయిబాబా కమాన్ నుండి వికలాంగుల కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ తదితరులు సోమవారం కమీషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొండల్ మీడియాతో మాట్లాడుతూ సాయిబాబా కమాన్ రోడ్ సమీపంలోని వికలాంగుల కాలనీ నివాసితులు చాలాకాలంగా రవాణా సౌకర్యాల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా వికలాంగులు వృద్ధులు విద్యార్థులు రోజువారి ఉద్యోగాలు చేసేవారు ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ అందుబాటులో లేకపోవడంతో ఎక్కువ దూరం నడవవలసి వస్తుందని గతి లేని పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాల మీద ఆధారపడుతున్నారని ఇకనైనా వికలాంగుల కోసం బస్సు సౌకర్యం కల్పించి వారికి రవాణా బాధల నుండి విముక్తిని కల్పించాలని కమిషనర్ వేడుకున్నామని తెలిపారు. సాయిబాబా కమాన్ రోడ్ మీదుగా వికలాంగుల కాలనీ వరకు ఆర్టిసి బస్సు మార్గాన్ని అనుమతించి తగిన సౌకర్యాలు కల్పించవలసిందిగా కోరామని తెలిపారు. ముఖ్యంగా వికలాంగులు వృద్ధులు, విద్యార్థులు స్థానిక ప్రజలకు ఈ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆర్టీసీ వారితో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను వేడుకున్నారు. వినతి పత్రాన్ని పరిశీలించిన కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, సతీష్, అశోక్, మహేందర్ యాదవ్, రంగయ్య తదితరులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



**నేర ప్రవృత్తిని వీడాలని డీసీపీ హెచ్చరిక**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 10 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇటీవల జగద్గిరిగుట్టలో రౌడీషీటర్ దారుణ హత్య సంఘటన దృశ్య సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీస్, ఆదేశాలమేరకు నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బాలానగర్ ఇంచార్జ్ డీసీపీ కోటి రెడ్డి, ఐపీస్, బాలానగర్ డివిజన్ పరధిలోని సుమారు 20 మంది యాక్టీవ్ రౌడీ షీటర్లకు బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసినా సమావేశంలో బాలానగర్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లకు డీసీపీ కోటి రెడ్డి, రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని అలా కాని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే సిపి అవినాష్ మొహంతి సూచనల మేరకు చట్టపరమైన చర్యలు నగర బహిష్కరణ, పీడీ యాక్ట్ నమోదు చేయటంతోపాటు, బైండోవర్ చేయనున్నట్టు పేర్కొన్నారు. పాత నేరాలలో పొందిన బెయిల్ ను రద్దుచేయనున్నట్లు తెలిపారు. మంచి ప్రవర్తనతో ఉంటే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని, దానితో పాటు సమాజంలో గుర్తింపు పెరుగుతుందని సూచించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు, నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా 20 మంది రౌడీ షీటర్లను డీసీపీ కోటి రెడ్డి ఎదుట పోలీసులు బైండోవర్ చేశారు. బాండ్ పేపర్‌పై రౌడీ షీటర్ల చట్ట వ్యతిరేక పనులు చర్యలు చేపట్టబోమని లిఖిత పూర్వకంగా హామీ తీసుకొని, రు. 2 లక్షల సొంతపూచి కత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, జీడిమెట్ల డిఎస్ఐ శ్యామ్ బాబు పాల్గొన్నారు.

## కమ్మెట మాజీ సర్పంచ్ పట్లోళ్ల హన్మంత్ రెడ్డి సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపిక




**చేవెళ్ళ నవంబర్ 10(నినాదం):**-చేవెళ్ళ మండల పరిధిలోని గ్రామానికి సర్పంచ్ గా గ్రామ వ్యక్తిగా అనేక సేవా అభివృద్ధి కార్యక్రమాలు, చేసినందుకు అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా క్రిష్ణ తెలిపారు.సోమవారం హైదరాబాద్ నగరంలోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయం లో అవార్డు ఎంపిక పత్రాన్ని అందుకున్నారు.డిసెంబర్ లో తిరుపతి లో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 18 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో సేవా రత్న జాతీయ అవార్డు అందుకుంటారు. ప్రస్తుత తాజా మాజీ కమ్మెట సర్పంచ్ తలారి తులసీ రాజు ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపికయ్యారు.గ్రామ అభివృద్ధికి చేసిన సేవకు ఉత్తమ సర్పంచ్ అవార్డు దక్కింది. ఈ మేరకు నల్లా రాధా కృష్ణ ఎంపిక పత్రాన్ని అందజేశారు. తనకు దక్కిన అవార్డును గ్రామానికి అంకితం చేస్తున్నట్లు అవార్డు గ్రహీత పట్లోళ్ల హన్మంత్ రెడ్డి తెలిపారు. ఎంపిక పత్రాన్ని అందుకున్న కార్యక్రమంలో కమ్మెట మాజీ సర్పంచ్ అందిపురం పెంటయ్య, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోనె. కరుణాకర్ రెడ్డి, ఏ.సురేందర్ గౌడ్ ఏ. బాలకృష్ణ, వెంకటపురం ఆంజనేయులు గౌడ్ అచ్చిని రాంచెంద్రయ్య, రావులపల్లి వెంకటేష్, సి. హెచ్. సంపత్ కుమార్ బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అవార్డుల కమిటీ సభ్యులు కడమంచి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలో బిల్డర్ కోసం ప్రభుత్వ భూమికి కన్నం

**ఆక్రమించుకున్న భూమిని ప్రభుత్వ కార్యాలయానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు : ఆకుల సతీష్**





**కుత్బుల్లాపూర్, నవంబర్ 10 (నినాదం)** :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట బషీరాబాద్ లో సర్వేనెంబర్ 23 ప్రభుత్వ భూమి రెండెకరాలను ట్రాఫిక్ డిసిపి కార్యాలయం కోసం 2007 కేటా యించారు. 2023 సంవత్సరంలో కోటి రూపాయల వ్యయంతో ట్రాఫిక్ డిసిపి కార్యాలయం నిర్మించి నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన రెండు రోజులలోనే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తన పార్టీకి చెందిన బిల్డర్ కు అప్రోచ్ రోడ్డు కోసం హెచ్ఎండిఏ/ జి హెచ్ ఎం సి మాస్టర్ ప్లాన్ రోడ్ అని కూల్చి వేయించారు. ప్రభుత్వ భూమిని మళ్లీ రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుంటారనే అనుమానంతో కాలనీ వాళ్లతో కలిసి హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ వేయించిన దానిపై తక్షణమే సర్వే చేసి హైకోర్టులో కౌంటర్ నమోదు చేసి ఆక్రమణకు గురైన స్థలమును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం, పెట్ బషీర్ బాద్ గ్రామంలో సర్వేనెంబర్ 23 నందు ప్రభుత్వ భూమి 5.25 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. ఈ ప్రభుత్వ భూమి నందు కొంత భూమి ప్రవేట్ స్కూల్ కు కేటాయించగా ఎన్ సి ఎల్ కాలనీ పార్కు నిర్మాణానికి కేటాయించారు. ఈ స్థలంలో కొందరు నివాస గృహాలు నిర్మించుకోగా హర్ష హాస్పటల్ వారు కొంత ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని గతంలో నిర్మాణాలు చేసుకున్నారు. కానీ మైసా కాడల్ కన్స్ట్రక్షన్ వారు సర్వే నెంబర్ 24 నందు ప్రైవేటు భూమిలో చూపిస్తూ, ప్రభుత్వభూమి సర్వే నెంబర్ 23లో కొంత ఆక్షమించుకొని (1200 గజాలు), సర్వే నెంబర్ 24 లో చూపిస్తూ జిహెచ్ఎంసి నుండి 10 అంతస్తుల నిర్మాణానికి అనుమతులు (1/సి 2 5/03336/2020) పొందారు. మైస కన్స్ట్రక్షన్ కు కావలసిన అప్రోచ్ రోడ్ లేకపోవడం వల్ల, సర్వే నెంబర్23లో ప్రభుత్వ భూమిలో నుంచి అప్రాచ్ రోడ్డుగా చూపించుకొని అనుమతులు పొందడమే కాకుండా, బీటి రోడ్డుగా కూడా దర్జాగా వేసుకున్నారు. అంతేకాకుండా 23 జనవరి 2023 అప్పటి ట్రాఫిక్ డిసిపి కార్యాలయం కోసం ప్రభుత్వం కేటాయించిన సర్వేనెంబర్ 23 ప్రభుత్వ భూమిలో డి సి పి కార్యాలయం నిర్మాణం కోసం స్థలం కేటాయించగా, టిఆర్ఎస్ ప్రభుత్వం ఓ మంత్రి నిర్మాణ సంస్ధది కాబట్టి అప్రోచ్ రోడ్డుకి అడ్డంగా ఉన్నందువలన డిసిపి కార్యాలయం నిర్మించిన వారంలోనే కూల్చి వేయించారు. ఇప్పటికి కూడా మైసా కన్స్ట్రక్షన్ అప్రోచ్ రోడ్డుగా చూపించుకున్న స్థలంలో ట్రాఫిక్ పోలీసుల వాహనాలు కనిపిస్తున్నాయి. ఈ విధంగా ప్రభుత్వ భూముల్లో నుంచి మైస కన్స్ట్రక్షన్ అప్రోచ్ రోడ్డుగా చూపించు కోవడమే కాకుండా సుమారు 1200 గజాలు ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని, నిర్మాణా అనుమతులు పొంది నిర్మాణం జరుపుతు న్నారు. తక్షణమే సర్వే నెంబర్ 23లో మైసా కన్స్ట్రక్షన్ ఆక్రమించుకున్న స్థలం గుర్తించడం కోసం ఏడి/డి ఐ సర్వే చేయించాలని వినతిపత్రంలో కోరారు. సర్వేనెంబర్ 23 నందు ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వ భూమి అప్రోచ్ రోడ్డుగా చూపించుకున్న మైసా కన్స్ట్రక్షన్ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని, అంతే కాకుండా మొత్తం సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి, గతంలో ట్రాఫిక్ కార్యాలయం నిర్మించి మిగిలిన స్థలంలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలం వారికే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు అంటూ ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని ప్రైవేటు వ్యక్తులు రోడ్డు వేయడంపై హైకోర్టు నందు డబ్ల్యూ పి 12134/2025 సరైన కౌంటర్ నమోదు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలి. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని, ఆక్రమా అనుమతులు పొందిన మైసా కన్స్ట్రక్షన్ కంపెనీపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని, దీనిపై గత ఫిబ్రవరి నెల 2025 ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పాండు, చందు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులకు అస్వస్థత

## ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**జమ్మికుంట బాలికల ప్రైమరీ పాఠశాలలో ఘటన**

**ఆసుపత్రిని సందర్శించిన మండల విద్యాధికారి...**

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి విద్యార్థి సంఘాల నిరసన..**

**పిల్లలు క్షేమంగా ఉన్నారు బాధ్యులపై చర్యలు తీసుకుంటాం..**

**ఎంఈఓ మంతెన హేమలత**



**జమ్మికుంట, నవంబర్ 10 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. సోమవారం మధ్యాహ్నం ఎప్పటిలాగే మధ్యాహ్న భోజన నిర్వాహకులు పిల్లలకు భోజనం వడ్డించారు. భోజనంతోపాటు ఉడికించిన కోడిగుడ్డును పిల్లలకు అందించడంతో పిల్లలు ఆ గుడ్డును తిన్న వెంటనే వాంతులు విరోచనాలు చేసుకోవడంతో హుటాహుటిన ఉపాధ్యాయులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. స్పందించిన ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు విద్యార్థులకు ప్రాథమిక చికిత్స అందించి అస్వస్థతకు గురైన వారిని ఆసుపత్రిలో చేర్చుకొని వారికి చికిత్స అందించారు. విద్యార్థులకు పూర్తిగా నయం అయిన తర్వాత వారిని డిశ్చార్జి చేశారు. విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులను పరామర్శించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థుల అస్వస్థతకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘ నాయకుల తో మండల విద్యాధికారి





మాట్లాడుతూ శాఖ పరమైన విచారణ జరిపి బాధ్యులపై నివేదిక ఉన్నత అధికారులకు అందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**మధ్యాహ్న భోజన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి: విద్యార్థి సంఘ నాయకులు**

జమ్మికుంట ప్రభుత్వ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులను ఏబీవీపీ బీఆర్ఎస్ వి విద్యార్థి విభాగం నాయకులు సందర్శించారు. అనంతరం వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాణ్యమైన భోజనానికి అందించాల్సిన మధ్యాహ్నం భోజన నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించి ఉడకని కోడిగుడ్లను వారికి అందించడంతో కడుపునొప్పి భరించలేక సుమారు 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరినారని నాసిరకం భోజనం విద్యార్థులకు అందిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని వారు మండల విద్యాధికారికి తెలిపారు. 24 గంటల్లో చర్యలు తీసుకోకపోతే ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు కొమ్ము నరేష్ అవుల తిరుపతి అప్పని హరీష్ వర్మ తోపాటు ఏబీవీపీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**నాసిరకం భోజనం తోనే పిల్లలకు అస్వస్థత: విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణ..**

ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించడం లేదని నాసిరకమైన కోడిగుడ్లు నాణ్యత లేని కూరలు విద్యార్థులకు అందిస్తున్నారని ఇదేమిటని ప్రశ్నిస్తే సిబ్బందితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులపై కూడా నిర్వాహకులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు.

# విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించండి

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్యంపై మంత్రి ఆరా**



**జమ్మికుంట, నవంబర్ 10 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఉన్నతాధికారులతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందు విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యమని వారికి మంచి వైద్య చికిత్స అందించాలని, వారి ఆరోగ్యం పట్ల అధికారులు ఎప్పటికి అప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాసిరకంగా ఉందని నిర్ధారణ అయితే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదన్నారు.

## ఫుడ్ పాయిజన్ విషయంలో బాధ్యులను శిక్షించాలి

**యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు**



**జమ్మికుంట, నవంబర్ 10 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ప్రైమరీ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన విద్యార్థులను పరామర్శించిన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యత తొ కూడిన భోజనాన్ని అందిస్తుందని జమ్మికుంటలో జరిగిన ఈ ఘటన దూరదృష్టకరమని ఆయన అన్నారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఎలా జరిగిందో దానికి బాధ్యులు ఎవరో అధికారులు విచారణ జరిపి తప్పు ఎవరు చేసిన కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.



## అందెశ్రీ మరణం తెలంగాణ జాతికి తీరని లోటు

**అందెశ్రీ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలి.**

**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి..**

**జగిత్యాల ఇందిరా భవన్‌లో అందెశ్రీ మృతికి ఘన నివాళులు**

**జగిత్యాల ప్రతినిధి నవంబర్ 10 నినాదం:** ప్రజాకవి, జానపద వాగ్గేయకారుడు అందెశ్రీ మృతి పై సంతాపం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెసు పార్టీ ఆద్వర్యంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అందెశ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అందెశ్రీ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. అందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ..జననీ జయ కేతనంతోపాటు ఆయన రాసిన పాటలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించాయన్నారు తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు సాహితీ వేత్తగా, సమాజానికి మాయమై పోతున్నాడు మనిషన్నవాడు అని పాటలో అంతరించి పోతున్న మానవ విలువలకు అద్దం పట్టేలా రాసి సమాజాన్ని నెలకొల్పారన్నారు. అందెశ్రీ రాసిన జయ జయహే గీతాన్ని సి ఎం రేవంత్ రెడ్డి రాస్తే గీతంగా ప్రకటించారు. అందెశ్రీ కి 2014లో రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డ్ కోసం ప్రతిపాదించినప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలి పోయిందన్నారు అందెశ్రీ సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, పద్మశ్రీ అవార్డ్ ప్రకటింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.



## చిన్ననీటి పారుదల సర్వే పకడ్బందీగా చేయాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేములవాడ, నవంబర్ 10(నినాదం):** చిన్న నీటి పారుదల వనరుల సర్వే పకడ్బందీగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చిన్న నీటి పారుదల వనరుల సర్వే పై డీఆర్డీఓ, వ్యవసాయ, ఈఈ పీఆర్, నీటి పారుదల శాఖ, సెస్, సీపీఓ తదితర శాఖల డిస్ట్రిక్ట్ లెవెల్ స్టీరింగ్ కమిటీ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు వేల హెక్టార్ల లోపు విస్తీర్ణం ఉన్న జల వనరుల సర్వే మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. ఛార్జ్ ఆఫీసర్ గా తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్వైజర్ గా ఉంటారని, జీపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతారని తెలిపారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు ఆయా తహసీల్ కార్యాలయాల్లో తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు, ఎంపీడీఓలు ఈ సర్వేపై శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను సర్వే చేస్తున్న అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఆర్డీఓ శేషాద్రి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**

**అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన బిజెపి నాయకులు**



**జమ్మికుంట, నవంబర్ 10 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని బాలికల ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురై జమ్మికుంటలోని ప్రభుత్వ దావఖానాలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు మల్లేష్ బిజెపి నాయకులతో కలిసి ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి విద్యార్థులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, జీడి మల్లేష్ లు మీడియాతో మాట్లాడుతూ సోమవారం విద్యార్థులు అస్వస్థత గురి కావడానికి ప్రధాన కారణం నాణ్యమైన ఆహారం అందించక పోవడమేనని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని బిజెపి నాయకులు మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత ఇలాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో మధ్యాహ్న భోజనం వండే వారికి మెస్ చార్జీలు ఇవ్వని కారణంగా వారు నాసిరకం భోజనాలు పిల్లలకు పెడుతున్నారని, విద్యార్థులు తల్లిదండ్రులు భోజనం మంచిగా లేదని నిలదీస్తే మాకు ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులు సమయానికి రావడం లేదని ఇంతకుమించి మేము ఏం చేయలేమని మధ్యాహ్న భోజన వండిపెట్టే వాళ్ళు బహిరంగంగా చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరమని,విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజనం వండి పెట్టే వారికి మెస్ బిల్లులు చెల్లించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సుచించారు. ఈరోజు జరిగిన సంఘటనకు బాధాకరమని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడిమల్లేష్, ఇల్లందకుంట మండల మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బిజెపి నాయకులు కోరే రవీందర్, పల్లపు రవి, అప్ప%శీ% మధు యాదవ్, తుడి రవిచంద్ర రెడ్డి, మోతె స్వామి, ఇటికాల సరూప, రావుల శ్రీనివాస్, మోడె%శీ% రాజు, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, దేవులపల్లి నవీన్, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, పుల్లూరి ప్రశాంత్, లాకిడి, రాజు బొంతల అమరేందర్, పసునూటి శివ, గట్టు రాకేష్, లోకిని శివ, మిల్కూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, నవంబర్ 10(నినాదం):** ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ రెవెన్యూ, అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 339 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**జిల్లా విద్యార్థులకు తన వేతన డబ్బులు నుండి రూ.5,45,375ల మొత్తం చెల్లించిన మంత్రి**

**పరీక్ష ఫీజు మొత్తానికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేసిన**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్, నవంబర్ 10(నినాదం):** మోదీ గిఫ్ట్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎగ్జామ్ ఫీజును చెల్లిస్తానని ప్రకటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ సోమవారం రోజున కరీంనగర్ జిల్లా టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.5,45, 375 మొత్తాన్ని చెల్లించారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, నాయకులు గుజ్జ శ్రీనివాస్ లు జిల్లా కలెక్టర్ ను కలిసి పరీక్షా ఫీజు మొత్తానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికి ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు ఇటీవల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయం తీసుకొని, ఆమేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాశారని తెలిపారు. అధికార వర్గాలు తెలియజేసిన ప్రకారం కరీంనగర్ జిల్లాలో 4,847, మంది 10వ తరగతి విద్యార్థులున్నారనీ, వీరందరికీ పరీక్ష ఫీజు కోసం కరీంనగర్ ఎంపీ, కేంద్రమంత్రి బండి సంజయ్ తన వేతన డబ్బులు నుండి రూ.5,45, 375 ల మొత్తాన్ని చెల్లించడం జరిగిందన్నారు. బండి సంజయ్ కుమార్ అందజేసిన మొత్తాన్ని చెక్ రూపంలో జిల్లా కలెక్టర్ కు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారేనని, . వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల పరీక్ష ఫీజుల విషయంలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. కరీంనగర్ జిల్లా ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు మొత్తాన్ని భరించి , వారికి చేయూతనిచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి బిజెపి కరీంనగర్ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# శివ.. శివా... మాపై దయలేదా...!?







## రాజన్న దర్శనానికి భక్తుల తంటాలు

**అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ**

**ప్రధాన ద్వారం మూసివేత... మండిపడ్డ భక్తులు..**

**వేములవాడ, నవంబర్ 10(నినాదం):** తెలంగాణలోనే అతిపెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానం సోమవారం సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామి వారి దర్శనార్థం ఆయా ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలి రావడంతో ఇసుక వేస్తే రాలనంత పరిస్థితి కనిపించింది. కానీ అందుకు తగ్గట్లు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతుండడంతో దర్శనానికి వెళ్లేందుకు ఒకే క్యూలైన్ ఉపయోగించడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై అధికారులు భక్తులకు సరియైన సమాచారం తెలియకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు భక్తులు విమర్శించారు. దర్శనానికి ప్రధాన ద్వారం వద్ద మెట్ల మార్గం నుండి వెళ్లేందుకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసినప్పటికి ఫలితం లేకపోవడంతో అదనపు బందోబస్తును ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పరిస్థితి సద్దుమణగకపోవడంతో ప్రధాన ద్వారాన్ని కొద్దిసేపు మూసివేశారు. దీంతో అధికారుల తీరుపై భక్తులు మండిపడ్డారు. కాగా రాజన్న దర్శనం కోసం భక్తులు పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఆలయంలోకి వెళ్లేందుకు భక్తులు క్యూలైన్ కింది నుండి వంగి మరీ ఆలయంలోకి భక్తులు ప్రవేశించారు. దర్శనానికి గంటలకొద్దీ నిరీక్షించాల్సి రావడంతో పాటు ఒకే మార్గం ఉండడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా రాజన్న ఆలయంలో నిత్యా కళ్యాణం టిక్కెట్లు సైతం భక్తులు నిరాశకు లోనవుతున్నారు. గతంలో కళాభవన్ లో భక్తులు నిత్యా కళ్యాణం జరిపించేవారు. ఆలయ విస్తరణ పనుల నేపథ్యంలో భీమేశ్వరాలయం దగ్గర నిత్యాన్నదాన సత్రం పై అంతస్తులో ఈ కళ్యాణం ఏర్పాట్లు అధికారులు తాత్కాలికంగా చేశారు. గతంలో ప్రతి రోజు 150 జంటలకు టిక్కెట్లు ఇచ్చిన అధికారులు ప్రస్తుతం దానిని 90 వరకు తగ్గించడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న ఆలయంలో భక్తులకు అందించాల్సిన సేవల విషయంలో ఆలయ అధికారులు నిర్లక్ష్య ధోరణి వహించడం పట్ల బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ భక్తులు రాజన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకే వస్తారని అందుకు సరిపడా టిక్కెట్లు జారీ చేయడంతో పాటు స్థలాలు కూడా ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**మునుగోడు నవంబర్ 10 (నినాదం) :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని, వివిధ వార్డుల 7 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.3,90,500 చెక్కులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం లక్కారంలో అందజేశారు. ఈ పథకం ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, సీతారామ చంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,



బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, పాక చిరంజీవి, ఎస్.కె జానీ బాబు, వర్కల కుమార్, మాదాన్ని గోపాల్, తూర్పునూరి రవి గౌడ్, పస్తం గంగారాములు పెద్దగొని రమేష్ గౌడ్, మలిగ మల్లేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.,

# రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 10 (నినాదం) :** రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యత గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి, దీనివల్ల మనుషుల ప్రాణాలు పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయి ,రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మానవ తప్పిదాల వల్ల రొడ్డు ప్రామాదాలు జరగకుండా చూడాలి, ఇందుకు వివిధ శాఖలు సమన్వయంతో వ్యక్తిగత శ్రద్ధ వహించి పని చేయాలి. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి ,నేషనల్ హైవే ,అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలి, స్కూల్ బస్సుల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రతి స్కూలు వాహనానికి సైడ్ మిర్రర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, బస్సులో సహాయకున్ని తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి ,వారి నుండి ఇండెమినెట్ బాండును తప్పనిసరిగా తీసుకోవాలి,




ఆర్టీసీ బస్సుల ద్వారా యాక్సిడెంట్లు జరగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలి , ప్రమాదాలను నివారించేందుకు అన్ని వాహనాలకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇటీవల వర్షాల వల్ల చిట్యాల అండర్ పాస్ వద్ద నీరు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్కావడం జరిగింది, ఈ విషయంపై ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖలు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమస్య ఇనుపాముల వద్ద కూడా గుర్తించడం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దానిపై కూడా తక్షణం స్పందించాలని ఆదేశించారు .మర్రిగూడా బైపాస్ వద్ద రోడ్డుపై గుంతలు పడినందున మొరం వేయించారని అన్నారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన వివిధ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీసు శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు అధికారికంగా తెలియజేయడం జరుగుతున్నదని, వీటన్నిటినిపై తక్షణమే స్పందించి ప్రమాదాలు నివారించాలన్నారు.

# రెటినోస్కోపి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం):** జిల్లాలో వైద్య శాఖ ద్వారా గుర్తించిన మధు మేహం వ్యాధిగ్రస్తులకు ప్రతి ఒక్కరికి రెటినో స్కోపి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళి కలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మధుమేహం వ్యాధిగ్ర స్తులకు రెటినో స్కోపి అత్యాధునిక సాంకేతిక పరికరం (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సహాయంతో ముందుగానే రెటినోపతి వ్యాధిని గుర్తించి నివారణ చర్యలకు వంద రోజులు ప్రణాళికలు



సిద్ధం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్లతో రెటినోపతి వైద్య పరీక్షల కార్యాచరణపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్య పరీక్షలు నవంబర్ 14 నుండి ప్రారంభించి వంద రోజుల్లో జిల్లాలోని ప్రతి మధుమేహం వ్యక్తికి రెటినో పతి వైద్య పరీక్ష నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెటినోపతి వ్యాధి మధుమేహం వ్యాధిగ్రస్తులకు సోకి క్రమంగా అందత్వం వచ్చే ప్రమాదం ఉంటుందని, అందువల్ల ఈ వ్యాధిని ముందు గానే గుర్తించి తగిన వైద్యం చేయించేచడమే వైద్య పరీక్షల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు ఉప యోగించే రెటినో స్కోపీ అనే అత్యాధునిక సాంకేతిక పరికరాన్ని సమకూర్చుకోవడం జరిగిం దని, అవసరమైన మేరకు ఆప్తాల మాలజీలను నియమించుకుని తగిన శిక్షణ ఇచ్చిన గ్రామస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సమాయత్తం చేయాలని సూచించారు.గత సంవత్సరంలో జిల్లాలోని ఇంటింటికి వెళ్లి 30 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి దాదాపు 20,000 మంది మధుమేహం వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని చెప్పారు. వారందరికీ ఒక షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహం చాలని, ఇందులో పాజిటివ్ వచ్చిన వారికి గుర్తించి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించాలని, అవసరమైన వారికి సరోజినీ హాస్పిటల్ లేదా ఎల్వీ ప్రసాద్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ కు సిఫారసు చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, ఉప వైద్య ఆరోగ్య అధికారి డా.శ్రీనివాసులు, ఆప్తాలమాలజీ హెచ్.ఓ.డి డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**చింతపల్లి , నవంబర్ 10(నినాదం)** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి , పి ఎ సి ఎస్. చైర్మన్ లింగంపల్లి వెంకటయ్యలు కోరారు.మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పిఎసిఎస్ గడియ గౌరారం ఆధ్వర్యంలోదేవరకొండ శాసనసభ సభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశానుసారం సోమవారం వారు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి చెత్తాచెదారం లేకుండా 17 శాతం తేమ ఉండే విధంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. 17 శాతం తేమ ఉన్న ధాన్యానికి క్వింటాల్ కు ?2389



రూపాయలు చెల్లించడం జరుగుతుందని వారు తెలిపారు. సంఘాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వబడుతుందని వారు చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి , మార్కెట్ డైరెక్టర్ లు యండి. ముషావర్,హనుమా నాయక్ , తాసిల్దార్ పందల విజయలక్ష్మి, ఎంపీడీవో సుజాత, ఏవో శ్రావణ కుమారి, సీఈవో రాజశేఖర్ రెడ్డి, ఆర్ ఐ. జి.సునీత , మార్కెట్ కమిటీ సెక్రటరీ వేణు కుమార్, ఎ ఈ ఓ. మౌనిక, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, ముచ్చర్ల యాదగిరి , కాసారపు శ్రీను, రియాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చేవెళ్ళ నవంబర్ 10(నినాదం):-** చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో సోమవారం సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం క్వింటాల్ కు రూ.2400 కనీస మద్దతు ధర కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్, మార్కెట్ కమిటీ చైర్మన్, సొసైటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ ఉప సర్పంచులు, నాయకులు, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రజావాణి ఫిర్యాదులు

# వేగంగా పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం) :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి, ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నల్లబెల్లి, నవంబర్ 10(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో నాగరాజ్పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకెపి సెంటర్) ను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు.ఈ సందర్భంగా పాలయి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల సమస్యలను గుర్తించి ప్రభుత్వంసమయానుసారంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు నిర్బంధం లేకుండా ధాన్యం తెచ్చి అమ్ముకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఏపీఎం, ఏడీఏ, నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభ నివాస్, వ్యవసాయ అధికారి, బన్న రజిత నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలోత్ రమేష్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి కిరణ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల కార్యదర్శి జిల్లా మునీందర్, నాయకులు చిట్యాల ఉపేందర్ రెడ్డి, వంగర వెంకన్న, అజ్మీర తిరుపతి, వడ్లూరి రమేష్, పోగుల కుమారస్వామి, ఒళ్ళే పైడి, గుటుకుల రాజకుమార్, కాసం మధు, నల్లగొండ సుధాకర్, సిద్ధ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ

### కాంగ్రెస్ పార్టీలో బారీగా చేరికలు



**నల్లబెల్లి నవంబర్ 10 (నినాదం):** వరంగల్ జిల్లానల్లబెల్లి మండలం లోబొల్లోనిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోయినీ రాము తో పాటు 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సిద్ధ సంతోష్, సీనియర్ నాయకులు పోలుదాసరి రంగన్న, మాజీ సర్పంచ్ తిప్పని లింగమూర్తి ఆధ్వర్యంలో జరిగింది.ఎస్సీ కుల పెద్దమనిషి రుద్రారపు రవి, మాజీ నీటి సంఘం చైర్మన్ బొల్ల బిక్షపతి, బొల్లోనిపల్లి పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### -కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం) :** జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి ఇంకా ప్రారంభించని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్నింటిని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం రాష్ట్ర నీటిపా రుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సిఎస్ రామకృషా ణ్ణారావులతో




కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వరి ధా న్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్‌తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని జిల్లాల్లో నిర్దేశించిన వరి కొనుగోలు కేంద్రాలు అన్నింటిని వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. వరి ధాన్యానికి సంబంధిం చిన కొనుగోలు కేంద్రాలతో పాటు, పత్తి, మొక్కజొన్న పంటలకు సంబంధించిన కొనుగోలు కేంద్రాలను సైతం తెరిచి కొనుగోళ్ళను ప్రారంభించాలన్నారు. పత్తి, మొక్కజొన్నకు సంబంధించి మన రాష్ట్రంలో కనీస మద్ద తు ధర ప్రభుత్వం అందిస్తు న్న నేపథ్యంలో ఇతర రా ష్ట్రాల నుంచి అమ్మకం కో సం వచ్చేవారికి సరిహద్దు జిల్లాల అధికారులు అడ్డు కట్ట వేయాలని సూచించారు. విసి అనంతరం అధికా రులతో కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే ట్రక్ షీట్స్ తెప్పించుకుని రైతులకు వేగంగా పేమెంట్స్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రైస్ మిల్లర్ల నుం చి తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలను తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని ఆదేశించారు. మొక్కజొన్న, పత్తికి సంబంధించి కూడా కొనుగోలు కేంద్రాలను ప్రా రం భిం చా ల ని సంబంధిత అధికా రులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్, ఎల్ డి ఎం శివకుమార్, డిఎవో ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు

### -టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్

**నర్సంపేట నవంబర్ 10 ( నినాదం ) :** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత , ప్రజా వాగ్గేయుడు అందెశ్రీ మరణం తెలంగాణకు , కళారంగానికి తీరని లోటు అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ )జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్ అన్నారు. అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు ఆయన ఆకస్మిక మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని ఈసందర్భంగా తెలిపారు.తెలంగాణ సాహితీ లోకంలో ఒక మహానుభావుడిని, ప్రజల మనసుల్లో చిరస్థా యిగా నిలిచిపోయే కవిని కోల్పోయామని అన్నారు. " జయ జయహే తెలం గాణ " పాట ద్వారా తెలంగాణ చరిత్ర , ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని బలోపేతం చేసిన అందెశ్రీ సేవలు మరువలేనివి అని అన్నారు. రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర అత్యంత కీలకమైందని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



## ప్రజా కవి అందెశ్రీ మరణం తెలంగాణ సాహితి సమాజానికి తీరనిలోటు : ఎమ్మెల్యే

**మునుగోడు నవంబర్ 10 (నినాదం):** తన కలంతో తెలంగాణ ప్రజానీకాన్ని జాగృ తం చేస్తూ ఉద్యమాన్ని ఉద్రూతలూపించి, తెలంగాణ గొప్పతనాన్ని తన జయ జయహే తెలంగాణ గేయం ద్వారా భవిష్యత్ తరాలకు అందించి,మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అంటూ ప్రస్తుత సమాజంలో మనిషి వైఖరిని తన పాట రూపంలో చెప్పిన, ప్రజా కవి అందె శ్రీ మరణం తెలంగాణ సాహితీ సమాజానికి తీరని లోటని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో మేము ఒకవైపు పార్లమెంట్ లో కొట్లాడుతుంటే మరో వైపు క్షేత్ర స్థాయి లో తన పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని నింపి తెలంగాణ ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకురావడంలో ఆయన కలం కీలక పాత్ర పోషించిందన్నారు.. తెలంగాణ యాసను తెలంగాణ భాషను వక్రీకరించి హేళన చేస్తున్న సందర్భంలో తెలంగాణ ప్రాంత గొప్ప తనాన్ని తెలంగాణ మట్టి పరిమళాలను తన రచనలతో సమాజానికి చాటి చెప్పిన గొప్ప కవి అందెశ్రీ అని అన్నారు..అందెశ్రీ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, అయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు.



## అధ్వానంగా శాంతినగర్ రోడ్డు

### -పట్టించుకోని అధికారులు

**మిర్యాలగూడ నవంబర్ 10 (నినాదం):** అధ్వానంగా శాంతినగర్ రోడ్డు తయారైందని అధికారు ఎవరు పట్టించుకోవట్లేదని సోమవారం స్థానిక వార్డు సభ్యులు మాట్లాడుతూ శాంతినగర్ 27వ వా ర్డు ప్రజలు రాజా రైస్ మిల్ అపార్ట్మెంట్ నుండి నందిపాడు బైపాస్ వరకు మిషన్ భగీరథ కాంట్రాక్టర్ మంచిగా ఉన్న సిసి రోడ్డుని తవ్వి మరలా దానిని వేయకుండా అస్తవ్యస్తంగా గుంతల మయంగా చేసిన దానిపై తమ యొక్క నిరసనను వ్యక్తం చేయడం జరిగింది ఈ విషయంపై వార్డు ప్రజలు కాంట్రాక్టర్ తన పని ముగించుకొని దస్తుతో రోడ్డుని నింపడం వలన మేము దుమ్ముతో ఇళ్లల్లో ఉండలేక పోతున్నామని ఈ రోడ్డుపై వెళ్తున్న వాహనం దారులు కాలుష్యంతో రాకపోకలకు ఇబ్బంది కలగడమే కాకుండా ఈ గుంతల వలన యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ఆవేదనను వ్యక్తపరిచారు

# దళితుల హక్కుల రక్షణకు చలో ఢిల్లీకి పిలుపు



**నల్లబెల్లి, నవంబర్ 10(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి సుప్రీంకోర్టుప్రధానన్యాయమూర్తి సీజేఐ బీ.ఆర్. గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ, రాజ్యాంగ రక్షణ కోసం, దళితులపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడం కోసం, ఎక్కడైతే దాడిజరిగిందో అక్కడే తేల్చుకుందాం అంటూ దళితులు, పీడిత వర్గాల ప్రజలందరూ నవంబర్ 17న చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.ఈ పిలుపు మేరకు, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్న ఉద్దేశ్యంతో నల్లబెల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికి రత్నం మాదిగ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పరికి రత్నం మాట్లాడుతూ, దళితుల గౌరవం, హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఢిల్లీ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అకాల మరణం చెందిన దళిత మేధావి, తెలంగాణ రచయిత, ప్రజా చైతన్య గాత్రం అందె శ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలు చిరస్మరణీయమని, జయజయహే ద్వారా తెలంగాణ గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిన గొంతు మూగబోయిందని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పరికి కోర్నెల్, మనుగొండ ప్రసాద్, జన్ను జయరావు, నాగెల్లి ప్రకాష్, నాగెల్లి అనిల్, మనుగొండ సూర్య పవన్, కోడూరి ప్రదీప్, పొడేటి సాగర్, పరికి కుమార్, గుడెపు పాపయ్య, పులి రమేష్, కోడూరి సిద్ధు, కనుకం శ్రీకాంత్, దండు ప్రవీణ్, నాగెల్లి సుభాష్, కోగిల సుభాష్, నాగెల్లి సురేష్, ఈధునూరి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూత

### అందెశ్రీ మరణం సాహితీ రంగానికి తీరని లోటు

**మల్హర్ నవంబర్ 10 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర సాయితీ రంగానికి అందెశ్రీ మరణం తీరని లోటని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం (టియూఎఫ్) భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. సోమవారం అందెశ్రీ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి నివాళులర్పించారు. ?తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రూపశిల్పి, ప్రముఖ కవి, సినీ గేయ రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి పూడ్చలేనిదని జన జాతరలో మన గీతం జయకేతనమై ఎగరాలి అంటు అందెశ్రీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని తన పాటలతో ఉధృతం చేసి రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.



## హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నాంపల్లి తహసీల్దార్



### దేవ సింగ్, హాకా సెంటర్ ఇంచార్జ్ డా. ఇందిర

**మునుగోడు నవంబర్ 10 (నినాదం)** మునుగోడు నియోజకవర్గం.నాంపల్లి మండల కేంద్రంలోని, పెద్దాపురం (ఉప్పరిగూడెం)గ్రామంలో హాకా వరి సన్నాలు ధాన్యం, వరి దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాంపల్లి తాహసిల్దార్ దేవ సింగ్, హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జీ డాక్టర్ గాలెంక ఇందిర కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రైతులు కల్లాలలోనే వరి ధాన్యం ఆరబెట్టుకుని పేల్లలు తాలు లేకుండా ధాన్యాన్ని సెంటర్ కు తీసుకురావాలన్నారు. నాంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బండారు శివ, కోటేష్ మానిటరింగ్ ఆఫీసర్ వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధర రూపాయలు 2389,సాధారణ రకం 2369, రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాలుకు రూపాయలు 500 బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో , లారీ యూనియన్ అసోసియేషన్ రాజలింగం,ఏ ఈ ఓ జగన్, డాక్టర్ జి విజయ్ కుమార్ భవాని, జి వసుంధర, బుచపమ్మ,వెంకటమ్మ, వసంత, వసుమతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు బానిసలు కావద్దు

**మిర్యాలగూడ, నవంబర్ 10(నినాదం):** మహిళలు విద్యార్థులు యువతులు చిన్నవారి నుండి వృద్ధుల వరకు వారు సమాజంలో ఎదుర్కొంటున్న అనగా ఇంటా బయట బడిలో గుడిలో వీధిలో మొదలగు చోట్ల వాళ్ళ వ్యక్తిగత స్వతంత్రానికి హాని కలిగించే ఆకతాయిలు పోకిరిగాళ్లు ఆవారా గాళ్లు చెడు స్వభావం కలిగిన పురుషుల నుండి వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి షీ టీం సభ్యులకు తెలపాలని పరిష్కారం చేస్తామని ఎఎస్ఐ ఎన్. ప్రభాకర్ తెలిపారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని శస్త్ర స్కూల్ లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఉంది పనిచేసే విధానం ఎలా సహాయం పొందుకోవాలిఎలా పనిచేస్తుందివారు పని చేస్తున్న విధానం గురించి ప్రమాద సమయంలో ఎమర్జెన్సీలో హండ్రెడ్ కాలు ఏ రీతిగా చేయాలి, హ్యాబిట్యువల్ గా వెంటపడుతున్న వారిని ఎలా చట్టానికి అప్పగించాలన్నారు. మారుతున్న సమాజంలో మారుతున్న పద్ధతుల గురించి అనగా సోషల్ మీడియా, సైబర్ క్రైమ్, సైబర్ ఫ్రాడ్స్, వాట్సాప్ రీల్స్ ఫొటోస్ అనవసరమైన యాప్ల గురించి యువత చెడు మార్గంలో



పడి జీవితాలను చిన్నభిన్నం చేసుకుంటున్నారు పురుషులైతే డ్రగ్స్ ఆన్లైన్ బెట్టి డ్రింక్స్ మొదలగు అనేక చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులకు ఎంతో బాధ కలిగిస్తూ వారు బాధపడుతూ వారి జీవితాన్ని చిన్నాభిన్నం చేసుకుని చట్టానికి కూడా తలనొప్పిగా మారుతున్న స్థితిని వివరించారు. సమాజంలో సుఖంగా సౌకర్యంగా అందరినీ సంతోషపెట్టేలాగా మనం సంతోషించేలాగా ఏ రీతిగా జీవించాలో ఇంకా అనేక విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ జి రవీందర్, స్కూల్ హెచ్ఎం శ్రీధర్ రెడ్డి, జగన్లు పాల్గొన్నారు.

## అనంతగిరి అయ్యప్ప సన్నిధిలో నిత్య అన్నదానం

### -350 మంది అయ్యప్ప మాలదారులకు బిక్ష



**కోదాడ/అనంతగిరి(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 35వ రోజు సోమవారం 350 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా అనంతగిరి గ్రామానికి చెందిన యరసాని ఉపేందర్ (హొటల్) కుమారుడు యరసాని నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా వ్యవహరించారు.. ఈ కార్యక్రమం లో పందిరి వీరయ్య గురుస్వామి,, పి. నరసింహారావు, కొమెర వెంకన్న, సింగర్ కోదాటి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు..


# వ్యవసాయ సహకార సంఘాలు ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**
**వరి కంటే అధిక లాభం**
**పామ్ ఆయిల్ పంటతో సాధ్యం**
**8 నెలల లోపు పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం**
**ఆయిల్ పామ్ మొక్క ఒకసారి**
**నాటితే 30 ఏళ్ల ఆదాయం**
**అంతర్ పంటల సాగుతో మొదటి మూడు**
**సంవత్సరాలు రైతుకు ఆదాయం**
**పామ్ పంటపై అవగాహన**
**కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్10 (నినాదం):** ఆయిల్ పామ్ సాగును వ్యవసాయ సహకార సంఘాలు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ,జిల్లాలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తృత పరిచే దిశగా,రైతులను వ్యవసాయ శాఖ, అధికారులు,సహకార సంఘాల, మండల చైర్మన్ లు ప్రోత్సహించాలని, అధిక సంఖ్యలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణం అవుతున్న తిరుమల ఆయిల్ కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని,6 నుంచి 8 నెలల లోపు నిర్మాణం పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు లో మొక్కలు నాటేందుకు,డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి ప్రోత్సాహకం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి 3 సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొందవచ్చని, నాల్గవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని ఆయిల్ పామ్ మొక్క ఒక్కసారి నాటితే 30 ఏళ్లు వరకు రాబడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటినప్పటి నుంచి మూడేళ్ల వరకు మొక్కజొన్న, మిర్చి, కూరగాయలు, వేరుశనగ అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చని , వరి, పత్తి వంటి పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్ సాగుతో చేకూరే ప్రయోజనాలు రైతులకు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,జిల్లా సహకార అధికారి శ్రీ మాల,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆందే శ్రీ ఆత్మకు శాంతి చేకూరాలి



**ధర్మారం నవంబర్ 10 (నినాదం):** మన అందరికీ ఎంతో స్నేహపూర్వకంగా, మనస్ఫూర్తిగా ప్రవర్తించిన ఆందే శ్రీ ఇక మన మధ్య లేరన్న వార్త చాలా బాధాకరం, కాంగ్రెస్ జిల్లా సేవదల్ అధ్యక్షుడు బొల్లి స్వామి అన్నారు .ఆయన వ్యక్తిత్వం, మంచితనం, అందరికీ అందించిన ప్రేమ ఎప్పటికీ మరవలేనిది. ఇలాంటి మంచి మనసున్న వ్యక్తిని కోల్పోవడం మన అందరికీ ఒక పెద్ద లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిఇవ్వాలని ఆయన అన్నారు.

# జోడేఘాట్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 10(నినాదం)**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్లో ఈనెల 16న నిర్వహించనున్న ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహా సభను విజయవంతం చేయాలని, ఆదివాసి ఉపాధ్యాయులందరూ హాజరు కావాలని కోరుతూ కౌటాల విద్యావనరుల కేంద్రంలో సోమవారం మండల విద్యాధికారి గావుడె హన్మంతు చేతుల మీదుగా ఏటిఏ కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎడ్ల తిరుపతి మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాలైన ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో బలమైన ఆదివాసి ఉపాధ్యాయ సంఘంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏటిఏ) ఎదిగిందన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ప్రతి ఆదివాసి ఉపాధ్యాయుని సమస్యను తన సమస్యగా భావించి అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో జరుగుతున్న అన్యాయాలపై అనేక పోరాటాలు నిర్వహించిందని, భవిష్యత్తులో ఈ అడక్నసి అనే పదాన్ని తొలగిస్తూ కొత్త జీవోను తీసుకురావాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకి ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించుటకు ప్రత్యేక చట్టం ను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసి ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో బయలుదేరి మన ఆరాధ్య దైవం కొమరం భీం నడయాడిన నేలైన జోడేఘాట్ లో జరుగు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉపాధ్యాయులు గోడం నానాజీ, తొడసం చొక్కారావు, సోయం ఇందూరావు ఏటిఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎడ్ల తిరుపతి, మండల కార్యదర్శి పెందూర్ అశోక్, కొమురం అంతయ్య, పెందూర్ ఉద్ధవ్, నైతం సాయినాథ్ మడే రాములు, సోయం సంతోష్, మడావి సంజయ్ కుమార్ . ఏన్క రామయ్య ఆదివాసి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు
## కేంద్రాలకు తీసుకొని రావాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**దాన్యం కొనుగోలు పై పత్రిక ప్రకటన విడుదల చేసిన కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం):** నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం 2025 పంట కొనుగోలు సజావుగా జరిగేందుకు రైతులు తమ ధాన్యాన్ని 17 తేమ శాతం వచ్చేవరకు ఆరబెట్టుకుని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని అన్నారు. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన నాణ్యమైన ధాన్యానికి వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా రైతులకు డబ్బులు జమ చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా టిఆర్(డి) పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**గోదావరిఖని నవంబర్ 10 (నినాదం:)** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలోలి ఈరోజు రామగుండం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో.. కేక్ కటింగ్ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ లికార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ.. టి ఆర్ డి పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం ఏర్పడినదని, తెలంగాణ సబ్బండ వర్గాల అభివృద్ధి ముఖ్య ఉద్దేశంగా అనేక కష్టనష్టాల మధ్య, ఎన్నో ఒడిదుడుకుల మధ్య ఏర్పడిన పార్టీ టిఆర్ఎస్ ( డి) పార్టీ అన్నారు. సామాజిక తెలంగాణ కోసం బహుజన వాదాన్ని బలపరచడానికి ఏర్పడిన పార్టీ. రైతులు, మహిళల సంక్షేమం కోసం ఏర్పడిన పార్టీ. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం. కార్మికుల కర్షకుల శ్రేయస్సు కోసం, ఉచిత విద్య కోసం, ఉచిత ఆరోగ్య రక్షణ కోసం, ఉపాధి కల్పన కోసం, గృహ కల్పన కోసం, అమ్మ దీవెన, జయశంకర్ క్యాంటీన్, పోడు భూములకు శాశ్వత పరిష్కారం, నీటిపారుదల ప్రాజెక్టులకు శాశ్వత పరిష్కారం, మహిళా సంక్షేమం, మహిళా సంఘాలు, పెళ్లి కానుక, ఉచిత రేషన్ కార్డ్ స్కీమ్స్, ప్రమాద బీమా, వృద్ధులకు, వికలాంగులకు వితంతువులకు 6000 తో కూడిన పెన్షన్స్ సౌకర్యం, నిరుద్యోగులకు 4వేలతో కూడిన నిరుద్యోగ భృతి, మహిళలకు ప్రతినెల 3500 పంపిణీ, ఉచిత కరెంట్, ఆటో డ్రైవర్లకు ప్రతి నెల 15 వేల రూపాయలు, ఫ్రీ బస్ ఎక్స్ప్రెస్ లకే కాకుండా అన్ని బస్సులకు వర్తింపజేయడం, రైతులకు 3 లక్షల వరకు రుణమాఫీ చేయడం, రైతుబంధు ఎకరాకు 20000 ఇవ్వడం వంటి అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందివ్వడానికి ఏర్పడిన పార్టీ టిఆర్ఎస్ ( డి) పార్టీ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, పార్టీ మహిళా విభాగంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప, కార్పొరేషన్ అధ్యక్షులు నీలం బిక్షపతి ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరపు శివకృష్ణ, బాలసాని కొమురయ్య గౌడ్, తాళ్ల పెల్లి శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నేరాల అన్వేషణలో, భద్రతా వ్యవస్థలో జాగిలాల సేవలు అమూల్యం

**జాగిలాల కోసం ప్రత్యేక**
**డాగ్ కెన్నెల్ నిర్మాణం**
**ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్**
**చొరవతో డాగ్ కెన్నెల్ ఏర్పాటుకు**
**భూమిపూజ**





**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 10.(నినాదం) :** నిర్మల్ జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు శాశ్వత డాగ్ కెన్నెల్ (%ణశీస్త్ర ఖవఅఅవశ్రీ%) లేకపోవడంతో, పోలీస్ విభాగంలో శ్వానదళం (జాగిలాల దళం) ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలు లేవు. అయితే జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ప్రత్యేక శ్రద్ధతో ఉన్నతాదికారుతో మాట్లాడి నిర్మల్ జిల్లాకు శాశ్వత డాగ్ కెన్నెల్ ఏర్పాటుచేయించే దిశగా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో, నేడు నిర్మల్ జిల్లా కొత్తగా నిర్మిస్తున్న పోలీసు ప్రధాన కార్యాలయం సమీపంలో డాగ్ కెన్నెల్ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం జరిగింది. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ స్వయంగా భూమి పూజలో పాల్గొన్నారు జిల్లా ఏర్పడిన నాటి నుండి నిర్మల్‌లో శాశ్వత డాగ్ కెన్నెల్ లేదు. నేరాల అన్వేషణలో, పేలుడు పదార్థాల గుర్తిం పులో, పోలీసు శిక్షణా కార్యక్రమాలలో జాగిలాలు కీలక పాత్ర పోషిస్తాయి. శాశ్వత డాగ్ కెన్నెల్ ఏర్పాటుతో నిర్మల్ పోలీస్ శాఖకు సాంకేతికంగా, ఆపరేషనల్‌గా బలాన్ని చేకూర్చుతుంది," అని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ఇది నిర్మల్ పోలీస్ శాఖ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది, అని పేర్కొన్నారు. వీలయినంత తొందరగా కెన్నెల్ పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ఏ.ఈ అనిల్ కి సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన కార్యాలం నివాస గృహాల పనుల మీద సమీక్ష నిర్వహించారు. ఈ నెల లో నివాస గృహాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఇన్స్పెక్టర్ లు గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామ కృష్ణ , ఎస్ఐ లు ఆర్.ఎస్ఐ లు ఏఈ అనిల్, కాంట్రాక్టర్, జిల్లా డాగ్ స్క్వాడ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తాం

**కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమే**
**మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశరావు**



**సుల్తానాబాద్,నవంబర్ 10 (నినాదం):** రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తామని,ఇది రైతు ప్రభుత్వం అని సుల్తానాబా ద్ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు స్పష్టం చేశారు. సోమవారం పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుం ట విజయ రమణారావు ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘంఆధ్వర్యంలో దేవునిపల్లి, కొదురుపాక, నారాయణపూర్ గ్రామాల్లో వరి దా న్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ మోహన్ రావు తో కలిసి ప్రారంభించారు. అలాగే ఐకె పి ఆధ్వర్యంలో నారాయణపూర్ లో కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ, కష్టపడి పండించిన వరి దాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ప్రభు త్వం మద్దతు ధరతో రైతులకు మేలు చేసే విధం గా గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తి స్థాయిలో సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రైతుకు సౌకర్యకరంగా గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సన్న వరి ధాన్యానికి 500 రూపాయల బోనసిచ్చి న ఘనత భారతదేశంలో తెలంగాణ రాష్ట్రా నికి దక్కిందని పేర్కొన్నారు. గత సర్కార్ పాలు తప్ప ఐదు కిలోల వరకు కోత విధించేవారని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో సీఈవో వల్ల కొండ రమేష్ తోపాటు పాలకమండలి సభ్యులు, ఏపీఓ కనక య్య, మహిళలు, రైతులు, హమాలీలు తదితరు లు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు
# సత్వరమే పరిష్కరించాలి



**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 10.(నినాదం) :** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్వయంగా హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై అధికారులు వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగాలని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు ఫీల్డ్ విజిట్లు నిరంతరం నిర్వహిస్తూ, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల ఫేషియల్ రికగ్నిషన్ హాజరు వ్యవస్థ పై పర్యవేక్షణ కఠినంగా ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు ను నిరంతరం పర్యవేక్షించాలని పర్యేక్షించాలని ఆదేశించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి జిల్లాలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమాల గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారికి ఇరువైపులా
# అక్రమణలను తొలగించాలి

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**





**సుల్తానాబాద్, నవంబర్8 (నినాదం):** రాజీవ్ రహదారి కి ఇరువై పులా రోడ్డు ఆక్రమణల ను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ హెచ్చరించారు. రోడ్డుకు ఇరువై పులా ఆక్రమించి, షాపుల ముందు, రోడ్డును ఆను కొని ఇకముందు దుకాణాలు ఏర్పాటు చేస్తే ము న్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు రోడ్ సేఫ్టీ లో భాగంగా సీఐ సుబ్బా రెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ బహు సింగ్, ఏ ఈ గుణ శేఖర్, కరెంటు ఏఈ కిషోర్, హెచ్ కె ఆర్ ప్రతినిధి రామ కృష్ణ తో కలిసి రాజీవ్ రహదారి రోడ్డు ఆనుకొని ఉన్న దుకాణాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, సు ల్తానాబాద్ పట్టణానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాల తోపాటు ప్రధాన రహదారిపై తీ వ్రమైన రద్దీ ఉందని, దుకాణదారుల ఆక్రమణ వ ల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడి ప్రమాదాలు జరిగే అవ కాశం ఉందని అన్నారు. రహదారి మధ్య నుండి ఇరువైపులా 50 ఫీట్ల వరకు ఆక్రమణ గురైతే వెం టనే తొలగించబడునని ఆయన తెలిపారు.

# ఆలయాలతో మానసిక ఉల్లాసం.. ప్రశాంతత

**మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్**





**సుల్తానాబాద్, నవంబర్ 10 (నినాదం):** దేవాలయాలతో మానసిక ఉల్లాసం ప్రజల ప్రశాం తత దోహదపడుతుందని గర్రెపల్లి మాజీ సర్పంచ్, మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండ లం చిన్న బొంకుర్ గ్రామంలో పెద్దమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి గర్రెపల్లి మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పడా ల అజయ్ హాజరై, మాట్లా డారు., గ్రామ ప్రజల ఆ ధ్యాత్మిక,సామాజిక ఐక్యతకు దేవాలయాలు ము ఖ్యమైన కేంద్రాలుగా ఉంటాయని, ఇటువంటి కా ర్యక్రమాలు గ్రామ అభివృద్ధికి ప్రేరణనిస్తాయని పే ర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సంజీవ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజు, కాంగ్రెస్ నాయ కులు శ్యామ్ సుందర్ రెడ్డి, ఆర్నకొండ సాగర్, దా సరి సతీష్, మూల సత్యం, మల్యాల కరుణాకర్, ముదిరాజు కుల బంధువులు, గ్రామ ప్రముఖులు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

**బార్ కౌన్సిల్ అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్**




**సుల్తానాబాద్ , నవంబర్ 10(నినాదం):** న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చే స్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అ ధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సం క్షేమ ట్రస్ట్ సలహామండలి సభ్యుడు పోలు వెంకట రాజకుమార్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావే శమైన రాజ్ కుమార్ రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో గెలిపించాలని న్యాయవాదు లను కోరారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మా ట్లాడుతూ న్యాయవాదుల స్టాండింగ్ నిబంధన లేకుండా,వయస్సుతో సంబంధం లేకుండా అంద రికీ న్యాయవాదుల సంక్షేమ నిధి ద్వారా న్యాయ వాదుల డెత్ బెనిఫిట్ ను రూ.లు 15 లక్షలు చె ల్లించేందుకు, న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచేందు కు, 5 సంవత్సరాల లోపు స్టాండింగ్ కలిగిన జూని యర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించేందుకు, న్యాయవాదుల శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి హైకోర్టు ఆవరణలోశాశ్వత భవననిర్మాణం ఏర్పా టు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. బార్ కౌ న్సిల్ సభ్యులుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలనిన్యాయవాదులను అభ్య ర్థించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యద ర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆలూరి శ్రీనివాసరావు, జి. మోహన్ రెడ్డి, మడూరి ఆంజ నేయులు, నల్లవెల్లి రాజయ్య, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, పడాల అంజ య్య, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివకృష్ణ, రవికిరణ్, గుడ్ల వెంకటేష్, బొబ్బిలి శ్యాం పాల్గొన్నారు.

## ఆకెనపల్లిలో భూలక్ష్మి,మహాలక్ష్మి,బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన



**గోదావరిఖని నవంబర్ 10 (నినాదం):** బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాలు అందరూ కలసి పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దాత గాదె సుధాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. మన గ్రామం అభివృద్ధి దిశగా సాగేందుకు నేను ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తాను అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సుధాకర్ సేవా మనసును ప్రశంసిస్తూ - ఆయన గ్రామానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆయన చూపుతున్న శ్రద్ధ, సమర్పణతను అందరూ కొనియాడారు. ఈ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,యువకులు, మహిళలు పాల్గొని దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెలిసిన దుర్గాదేవి విగ్రహం



**గోదావరిఖని నవంబర్ 10 (నినాదం):** ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, ఎన్టిపిసి హిందు వాహిని శ్రేణులు రామగుండం ఎన్టిపిసి ఏరియా సోలార్ ప్లాంట్ పక్కనే ఉన్న ఏరియాలో అష్టభుజాలతో సింహ వాహిని దుర్గాదేవి విగ్రహం బయటపడింది. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు తెలిసిన వివరాల ప్రకారం సోలార్ ప్లాంట్ పక్కన స్థలంలో దుర్గ అమ్మవారి విగ్రహం బయటపడింది. స్థానికులు గుర్తించి హిందూ వాహిని శ్రేణులకు తెలపడంతో హిందూ వాహిని శ్రేణులు అర్చకులు సతీష్ శాస్త్రి ప్రత్యేక పూజలు చేశారు అమ్మవారి విగ్రహాన్ని పాలతో సంప్రోక్షణ చేసి, పసుపు కుంకుమలను సమర్పించి ప్రత్యేక హారతులను ఇచ్చి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అష్టభుజాలతో సింహ వాహినిపై దుర్గ దేవి అమ్మవారు వెలిసిన తీరు చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని శ్రేణులు కాంతాల సంతోష్ రెడ్డి, గోలివాడ శ్రీకాంత్, మిట్టపల్లి సతీష్ కుమార్, రవీందర్, సదానందం, బాబు, సాయి, మిన్ను, సంపత్, శివ, విక్కి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రత్యేక అధికారులకు
# వరద రక్షణ కిట్లు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 10(నినాదం):** నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులకు, భారీ వర్షాలు, వరదలు సంభవించినప్పుడు ఉపయోగపడే రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే రోజుల్లో వర్షాలు, వరదల నుంచి రక్షణ పొందేందుకు ఈ కిట్లు ఉపయోగపడతాయని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుకునేందుకు అవసరమయ్యే పరికరాలు ఈ కిట్ లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు





### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 10 (నినాదం):** నల్లగొండ జి ల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులో నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొని విద్యార్థులకు అవ గాహన నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యా గింగ్ అనే విష సంస్కృతికి దూరం గా ఉండాలని, తమ తోటి విద్యార్థు లతో సోదరభావంతో మెల్కొనా లని, సీనియర్లు, జూనియర్లు అని బేదం వీడనాడుతూ నేటి సీని య ర్లు ఒకప్పుడు జూనియర్లు అనే విష యం మరచిపోవద్దన్నారు. తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పా ల్పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రొహిబిషన్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం, ర్యాగింగ్‌కు పాల్పడితే ఒకసారి కేసు నమోదైతే, 6 నెలల నుండి 3 సంవ త్సరాల వరకు జైలు శిక్ష ఉంటుం దని చెప్పారు. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, మాన సికంగా లేదా శారీరకంగా అవమాన పరచడం, భయపెట్టడం, భయం క లిగేటట్లు చేయడం, వారి పట్ల అమ ర్యాదగా ప్రవర్తించడం, కొట్టడం త దితర అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయని పీపీటీ ద్వారా అవగాహ న కల్పించారు. సరదా కోసం చేసే ర్యాగింగ్ వల్ల అనర్థాలు జరుగుతా యని, చట్టాలు కూడా చాలా పటి ష్టంగా ఉన్నాయని, ర్యాగింగ్ చేస్తే కేసులు నమోదు చేయబడతాయ ని చెప్తూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చే యిస్తూ ర్యాగింగ్ అనే భూతాన్ని క ళాశాల నుండి తరిమేయాలని సూ చించారు.ఎంతో కష్టపడి చదివి మెడికల్ కా లేజీలో సీటు సంపాదించుకొని ర్యా గింగ్ అనే క్షణిక పాశవిక ఆనందా నికి చేస్తే, కేసులు నమోదై, జైలు కి వెళ్తే వారి తల్లిదండ్రులు ఎంత బాధ పడతారో కూడా గుర్తు పెట్టుకోవాల ని సూచించారు. ఎవరైనా ర్యాగిం గ్‌కు పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 ద్వారా స మాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్గొండ కె శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాము, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎ స్పై సైదులు కళాశాల ప్రిన్సిపాల్ స త్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ రా ధాకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదులపై పోలీసు అధికారులు
# తక్షణమే స్పందించాలి

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 10(నినాదం) ప్రజావాణి ఫిర్యాదులపై పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశించారు. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల నుండి 8 మంది పిర్యాదు దారులు వివిధ సమస్యలపై జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌కు ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీంతో ఫిర్యాదు దారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మొత్తం 8 ఫిర్యాదుల్లో 4 భూతగాదాల ఫిర్యాదులు, 4 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయని ఎస్పీ వివరించారు

# ఆయిల్ పామ్ లాభసాటి పంట

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.. సహకార సంఘాల డైరెక్టర్లకు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం):** ఆయిల్ పామ్ పంట రైతులకు లాభసాటి పంటగా మారుతోందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం జిల్లా ఉద్యాన వన, సహకార శాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతను ఉ పయోగించి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని సూచించారు. రైతులు వరి, పత్తి, మిర్చి, కూరగా యల సాగు చేస్తూ ప్రకృతి వైపరిత్యాలు, ఆకాలవర్షాలు, కోతులు, చీడపీడలతో నష్టాలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. వైవిధ్య పంటల వైపు రైతులు మళ్లడం అవసరమని, ఆ దిశగా ఆయిల్ పామ్ సాగు ఉత్తమ ఎంపిక అని అన్నారు.నష్టం సంభవించే అవకాశం తక్కువగా ఉ ఒడే పంటగా ఆయిల్ పామ్ ను అభివర్ణించిన ఆయన, ఈ పంట అధిక లాభాలు, ఎక్కువ దిగుబడి, తక్కువ లేబర్ ఖర్చుతో రైతులకు ఆదాయ వనరుగా మారుతుందని వివరించారు. ఒకసారి నాటితే 30 సంవత్సరాల పాటుకల్పతరువులా దిగుబడి ఇస్తుందని తెలిపారుదేశానికి సంవత్సరానికి 90 లక్షల మెట్రిక్ టన్నుల ఆయిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం కేవలం 2-3 లక్షల టన్నులు మాత్రమే దేశీయం గా ఉత్పత్తి అవుతున్నా యని తెలిపారు. దీని వల్ల ఏటా 70 వేల కోట్లకు పైగా విదేశీ మారకద్రవ్యాన్ని ఆయిల్ దిగుమతులకు వెచ్చిస్తు న్నామని తెలిపారు. దేశీయంగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తే ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారురాను రాను ఆయిల్ వినియోగం పెరుగుతున్న దృష్ట్యా, ఆయిల్ పామ్ సాగు రైతులకు మంచి ఆదాయాన్ని అందిస్తుందని కలెక్టర్ అన్నారు. వైరా నియోజక వర్గంలో రైతులు ఈ పంట సాగులో ముందంజలో ఉండగా, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు 50 వేల సబ్సిడీతో పాటు డ్రిప్ సదుపా యాలు, ఏడాదిపాటు నిర్వహణ ఖర్చులను భరిస్తుందని తెలిపారు. నాలుగో సంవత్సరం నుండి దిగుబడి లభిస్తుందని, అంతవరకు అంతరపంటల ద్వారా ఆదాయం పొందవచ్చని అన్నారుజిల్లాకు ఈ సంవత్సరం 14,500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటికే 7,000 ఎకరాలకు పైగా సాధించామని తెలిపారు. ప్రతి సహకార సంఘ డైరెక్టర్ కనీసం 100 ఎకరాల లక్ష్యంతో రైతులను చైతన్య పరచాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, ఉద్యానవన, సహకార శాఖల అధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి

### ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ దివ్య భారతి






**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 10 (నినాదం):** బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సోషల్ మొబిలైజర్ కే.దివ్య భారతి పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వందరోజుల కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ కే.దివ్య భారతి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని చెప్పారు.చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే వారికి అనారోగ్యంతో పాటు కుటుంబ భారం మీద పడి ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, ఇవి ప్రతినిత్యం చూస్తున్నామని చెప్పారు. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు బాల్య వివాహాలకు మొగ్గుచూపుతారని, అటువంటి వారిని చైతన్యం చేయవలసిన అవసరం ఎంతైనా ఉ ఒదన్నారు. దీంతో పాటు చిన్నపిల్లలకు చదువులు మాన్పించి పనిలో పెడుతుంటారని, చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం, పెట్టడం నేరమని, వీరిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆమె వివరించారు. బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై విద్యార్థులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆయేషా అంజుం, గోపాల్ పేట పంచాయతీ కార్యదర్శి బాలరాజు, చాకల్ పల్లి పంచాయతీ కార్యదర్శి పార్వతి, సుపరింటెం డెంట్ లోకేష్, వెంకటయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామస్వామి, ఉపాధ్యాయులు పద్మప్రియ, సంధ్య, ధర్మరాజు, సంధ్యారాణి, గణపతి, రాందేవ్ రెడ్డి, శేషయ్య, అర్జున్, యాదగిరి, సుభాష్, తాజుద్దీన్, లావణ్య, కురుమన్న, స్వర్ణలత, సుంకన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# తండ్రీకొడుకుల పోటాపోటీ పాటల డ్యాన్సులు

NINADAM CINEMA



### దుమ్మురేపుతున్న చిరు, చరణ్‌లు

ఒకప్పుడు హీరోల మధ్య పోటీ ఉండేది. ఒక హీరో చేసిన కథ, పాట హిట్టయితే అలాంటిదే తమ హీరో కూడా చేయాలని అభిమానులు కోరుకునేవారు. అందుకు తగ్గట్టే హీరోలు, దర్శకులు ఆయా సన్నివేశాలను డిజైన్ చేసుకునేవారు. ఇప్పుడు సొంతవారి నుంచే పోటీ ఎదురవుతోంది. అటు చిరంజీవి, ఇటు రామ్‌చరణ్ తమ కొత్త చిత్రాల్లోని పాటలతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. పోటీ మాట ఎలా ఉన్నా, మెగా అభిమానులు మాత్రం ఆనందంలో తేలియాడుతున్నారు.అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రచారంలో భాగంగా విడుదల చేసిన 'మీసాల పిల్ల సాంగ్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, ఉదిత్ నారాయణ్ గాత్రానికి చిరంజీవి గ్రేస్ తోడవడంతో ఈ పాట ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది. సాంగ్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేయడంలో చిరంజీవి ఆయనకు ఆయనే సాటి. తెరపై ఆ గ్రేస్ చిరులో మాత్రమే చూడగలం. తండ్రి బాటలోనే పయనిస్తూ అదరగొడుతున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడి గా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. జాన్వీకపూర్ కథానాయిక. ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి 'చికిరి.. చికిరి' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇందులో చరణ్ వేసిన స్టెప్ సోషల్‌మీడియాను ఊపేస్తోంది. చిన్నా, పెద్దా వయసుతో సంబంధం లేకుండా దీన్ని రీక్రియేట్ చేసి, పంచుకుంటున్నారు. అతి తక్కువ సమయంలోనే ఈ పాట 50 మిలియన్ వ్యూస్‌ను సొంతం చేసుకోవడం గమనార్హం. వచ్చే ఏడాది మార్చి 27న 'పెద్ది ప్రేక్షకుల ముందుకురానుంది.

# మీ ఆతిథ్యం అదుర్స్

### ప్రభాస్‌కు ఇమాన్వీ కితాబు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే. ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.



## ప్రేమంటే మూవీ నుంచి పెళ్లి షురూ పాట విడుదల



ప్రియదర్శి, ఆనంది జంటగా తెరకెక్కిన చిత్రం 'ప్రేమంటే' శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బేనర్‌పై పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. రానా దగ్గుబాటి సమర్పిస్తున్నారు. ఈనెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి పెళ్లి పాట 'పెళ్లి షురూ'ను హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా విడుదల చేశారు.వివాహ వేడుకల ఉత్సాహాన్ని, సంబరాన్ని తెలిపేలా ఉన్న ఈ పాటను శ్రీమణి రాశారు. దీపక్ బ్లూ, శ్రేయా ఘోషల్ ఆలపించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. ఈ పాట నూతన జంట భావోద్వేగాలను అందంగా ఆవిష్కరిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి ఎడిటర్: రాఘవేంద్ర తిరుణ్, సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి.




## రవితేజ కొత్త సినిమా
# పోస్టర్ ఔట్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్76 తెరకెక్కుతున్నసంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి భారీగా ఈ సినిమాను ప్లాన్ చేసారు. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి 'భర్త మహాశయులారా' టైటిల్ అనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే సోమవారం ఈ సినిమా టైటిల్ విడుదల చేయడానికి టైం ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ లోపే టైటిల్ సగం చెప్పి చెప్పకుండా పోస్టర్స్ లీక్ చేసారు. టైటిల్ చూస్తే.. మొత్తానికి 'భర్త మహాశయులారా' టైటిల్నే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఓ పాట కోసం ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న అదిరిపోయే డ్యాన్స్ నంబర్ చిత్రీకరిస్తున్నారు. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787